
జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం
30.75 లక్షల ఇళ్ల పట్టాలు ఉచితంగా అందజేత..
21.76 లక్షల ఇళ్ల నిర్మాణం..
7.43 లక్షల ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసి..
..పేద అక్కచెల్లెమ్మలకు అందజేత
వివిధ దశల్లో శరవేగంగా జరుగుతున్న మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం
నేడు కాకినాడ జిల్లా సామర్లకోటలో పేద అక్కచెల్లెమ్మలకు లాంఛనంగా ఇళ్లను అందించనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253, పేజీలు : 12 వెల : 6.50



రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలెవరూ ఉండకూడదన్న లక్ష్యంతో.. అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నిజం చేస్తూ..

దేశంలో ఎక్కడా లేని విధంగా పేద అక్కచెల్లెమ్మలకు ఇప్పటికే ఏకంగా 30.75 లక్షల ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీ..

"నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు" క్రింద శరవేగంగా 21.76 లక్షల ఇళ్ల నిర్మాణం..



## జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం

**30.75 లక్షల** ఇళ్ల పట్టాలు ఉచితంగా అందజేత..

**21.76 లక్షల** ఇళ్ల నిర్మాణం..

**7.43 లక్షల** ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసి..

..పేద అక్కచెల్లెమ్మలకు అందజేత

వివిధ దశల్లో శరవేగంగా జరుగుతున్న మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు

నేడు కాకినాడ జిల్లా సామర్లకోటలో పేద అక్కచెల్లెమ్మలకు లాంఛనంగా ఇళ్లను అందించనున్న

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..







వైఎస్సార్ జగనన్న కాలనీ : ఐటీఐ కాలనీ, బొబ్బిలి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సామర్లకోట, కాకినాడ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సజ్జలదిన్నె, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సామర్లకోట, కాకినాడ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : చింతలమడుగుపల్లె, వేంపల్లె మండలం, వైఎస్సార్ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : పరవాడ-1, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : నందికొట్కూరు, నందికొట్కూరు మండలం, నంద్యాల జిల్లా

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు

**జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కావు.. అవి ఊళ్లు**

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 5 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మల గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని 12 అక్టోబర్ 2023న ఉదయం 9.30 గం॥లకు కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..



మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి



జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం

**1**

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నెరవేరుస్తూ రాష్ట్రవ్యాప్తంగా **17,005 వైఎస్సార్-జగనన్న కాలనీ లేఅవుట్ల**ను అభివృద్ధి చేసి, **71,811 ఎకరాల** విస్తీర్ణంలో **30.75 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ..** ఒక్కో ప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి **రూ. 2.5 లక్షల** నుంచి **రూ.15 లక్షల** దాకా పలుకుతున్న నేపథ్యంలో ఆ కనీస విలువ **రూ. 2.5 లక్షల** చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ **రూ. 76,000 కోట్ల పైమాటే..** "నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు"లో భాగంగా **21.76 లక్షల** మందికి ఇళ్లు కట్టడానికి **ఒక్కో ఇంటికి రూ. 2.70 లక్షల చొప్పున** చేస్తున్న ఖర్చు **రూ. 56,700 కోట్లు..**

**2**

ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి **రూ. 2.50 లక్షల** నుండి **రూ.15లక్షల** వరకు ఉంటున్న నేపథ్యంలో ఆ ఇంటి స్థలాన్ని ఉచితంగా ఇవ్వడమే కాకుండా యూనిట్ కు **రూ.1.80 లక్షల** చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూ.. మరోవైపు పావలా వడ్డీకి **రూ. 35 వేలు** చొప్పున బ్యాంకు రుణం.. దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా **రూ.15 వేలు,** సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో **రూ. 40 వేల** మేర లబ్ధి.. మొత్తం **రూ. 2.70 లక్షల**తో ఒక్కో ఇంటి నిర్మాణం..



**3**

వైఎస్సార్-జగనన్న కాలనీ లేఅవుట్లలో **రూ. 32,909 కోట్ల వ్యయంతో** నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్, సీసీ రోడ్లు తదితర **మౌలిక వసతులు** కల్పించడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్లు వంటి **సామాజిక మౌలిక వసతులను** కూడా ఏర్పాటు చేసి మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తున్న జగనన్న ప్రభుత్వం..


**4**

అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు కనీసం **రూ. 5 లక్షల** నుండి **రూ. 20 లక్షల వరకు లబ్ధి..** రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో **రూ. 2 లక్షల కోట్ల** నుండి **రూ. 3 లక్షల కోట్ల సంపద..**

**5**

**కేవలం1 రూపాయికే సర్వ హక్కులతో లబ్ధిదారులకు 300 చ॥ అ॥ల టిడ్కో ఇళ్లు అందజేత..**

రాష్ట్రవ్యాప్తంగా **2.62 లక్షల** టిడ్కో లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో **రూ. 11,672 కోట్లు,** ఉచిత రిజిస్ట్రేషన్ల రూపంలో **రూ.1,200 కోట్లు,** మౌలిక వసతులకు మరో **రూ.3,247 కోట్లు,** 365 చ॥ అ॥ల, 430 చ॥ అ॥ల ఇళ్లకు ముందస్తు వాటా చెల్లింపులో 50 శాతం రాయితీగా **రూ. 482 కోట్లు** కలిపి మొత్తంగా **రూ.16,601 కోట్ల** మేర లబ్ధి అందిస్తున్న జగనన్నప్రభుత్వం..




ఇళ్లు, ఇళ్ల పట్టాలకు సంబంధించి సహాయం, ఫిర్యాదుల కొరకు

**జగనన్నకు చెబుదాం**

**1902**

**టోల్ ఫ్రీ నంబర్**

## గత ప్రభుత్వంలో అలా..

- ఇళ్లు లేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ పట్టాలు ఇవ్వాలన్న ధ్యాసే లేదు.. ఒక్క సెంటు పట్టా కూడా ఇచ్చిన దాఖలాలు లేవు..
- గతంలో టిడ్కో ఇళ్లపేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసినా ఇళ్లు కట్టించని వైనం.. టిడ్కో ఇళ్లు ప్రతిపాదించిన ప్రాంతాల్లో మంచి నీటి సదుపాయం, రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజి లాంటి మౌలిక వసతులకు కనీసం పైసా కూడా కేటాయించని దుస్థితి..
- ఎన్నికలకు 6 నెలల ముందు కంటి తుడుపుగా నామమాత్రంగా ఇళ్ల మంజూరు..
- ఇచ్చిన ఇళ్లు అరకొర.. గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు.. ఇళ్ల కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుని జన్మభూమి కమిటీల ముందు లంచాలు ఇచ్చి మోకరిల్లాల్సిన దీనస్థితి..

## జగనన్న ప్రభుత్వంలో ఇలా..

- అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 17,005 లేఅవుట్లలో వైఎస్సార్- జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి అర్హులైన పేద అక్కచెల్లెమ్మలకు ఏకంగా 30.75 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ..
- రాష్ట్ర వ్యాప్తంగా 2.62 లక్షల మందికి టిడ్కో ఇళ్లను కట్టించి, మౌలిక వసతులు కల్పించి, రిజిస్ట్రేషన్లు సైతం ఉచితంగా చేసి లబ్ధిదారులకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- కోవిడ్-19, వ్యతిరేకులు కోర్టుల్లో వేసిన కేసులు వంటి అడ్డంకులను సైతం అధిగమించి 2020 డిసెంబర్ నుండి ఇప్పటివరకు 30.75 లక్షల మందికి ఇళ్ల పట్టాలు, 21.76 లక్షల ఇళ్లు మంజూరు చేసిన జగనన్న ప్రభుత్వం..
- అవినీతికి, వివక్షకు తావులేకుండా గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాలు ప్రదర్శించి మరీ, అత్యంత పారదర్శకంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపు.. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా కల్పించి ఇంటి స్థలాలు అందజేత..

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు

**జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కావు.. అవి ఊళ్లు**

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 5 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మల గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని 12 అక్టోబర్ 2023న ఉదయం 9.30 గం॥లకు కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253, పేజీలు : 12 వెల : 6.50



రాజస్థాన్ ఎన్నికల తేదీని మార్చిన ఇసి
వ్యవసాయ పరిశోధన సంస్థకు స్వామినాథన్ పేరు 9లో


# 15కు 'ఇ-క్రాపింగ్' పూర్తి

- అవినీతి రహితంగా ధాన్యం కొనుగోళ్లు
- 422 మందికి కిసాన్ డ్రోన్‌లపై శిక్షణ
- 40% రాయితీపై శనగ విత్తనాలు
- రైతుకు అండగా ఉంటాం: సిఎం జగన్



**విజయవాడ.అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం రంగం ద్వారా రైతు అత్యాధిక లాభాలను సాధించే దిశలో ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు.వరిని ప్రోత్సహిస్తునే ప్రత్యామ్నయం పంటల విస్తృతిని పెంచుతుందన్నారు.పంటలన్నింటికి గిట్టుబాటు ధరలను కలిగించే రీతిలోచర్యలు తీసుకుంటుందన్నారు. అత్యధిక ఉత్పత్తులు సాధన లక్ష్యంగా నూతన యాజమాన్య పద్ధతులు అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ధాన్యంకు మద్దతు ధరతో పాటు.జీఎల్టీ రూపంలో రూ.250పైన అదనంగా లభించేలా చర్యలు తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాధారణ వర్షపాతం నమోదైంది.వ్యవసాయ అవసరాలకు తగినవర్షపాతం లేనందున ముందస్తు రబీకి సిద్ధమవుతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.పౌరసరఫరాల వ్యవస్థలోను విప్లవాత్మక మార్పులు అందిస్తున్నామన్నారు. రేషన్ సరఫరా విషయంలో రాజీలేని చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసారు. వ్యవసాయ, పౌరసంబంధాల శాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో బుధవారం సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ధాన్యానికి సంబంధించి ఎలాంటి అవినీతికి లేకుండా ధాన్యానికి మద్దతు లభించే విధంగా చర్యలుతీసుకుంటున్నామన్నారు. అధికారుల నివేదికలను అనుసరించి ఈ నెల 15 నాటికి ఇ-క్రాపింగ్ పూర్తవుతుందని తెలిపారు.ఇప్పటికే 85శాతం పూర్తయిందని వివరించారు.ఈ ఏడాది రైతు భరోసా రెండవ విడుత నిధుల పంపిణీ సిద్ధం కావాలని అధికారులను ఆదేశం చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రేషన్‌గా ఫోర్టి ఫైడ్ బియ్యంను అందిస్తామన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్,పోలిక్‌యాసిడ్,బి12 ఉంటాయని తెలిపారు. వీటివలన ఐరన్ రక్తహీనతను నిరోధిస్తుందని వివరించారు. ఫోలిక్‌యాసిడ్ రక్తం ఏర్పడటానికి సహాయపడుతుందన్నారు.బి12 విటమిన్‌తో నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని వివ రించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ సాధారణ బియ్యంలో 1:100 నిష్పత్తిలో కలపటం వలన పోషిక బియ్యం తయారవుతుందన్నారు. ఈ బియ్యం గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ఎక్కు వగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం చేకూర్చటానికి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పంపిణీ చేస్తుండగా ఇకపై రాష్ట్రవ్యాప్తంగా పీడీఎస్, ఎండీఎం, ఐసీడీఎస్ ద్వారా అందించనున్నట్లు చెప్పారు. దేశంలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఐసీడీఎస్ ద్వారా ≫11



## హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు

### సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం

**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టుకు కొత్తగా నలుగురు నూతన న్యాయమూర్తులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం సిఫార్సు చేసింది.ఈ నలుగురు సీనియర్ న్యాయవాదులు కోలిజిమ్ సిఫార్సులకు కేంద్రన్యాయశాఖ, రాష్ట్రపతి ఆమోదం లభిస్తే, నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరిస్తారు.

హరినాథ్ నూనేపల్లి, కిరణ్మయి మండవ,సుమతి జగదం,న్యాయపతి విజయన్‌లు హైకోర్టు నూతన న్యాయమూర్తులు కానున్నారు. ఎపి హైకోర్టులో 37 మంది న్యాయమూర్తుల నియామక అవకాశం ఉండగా, ఇప్పటికి 27మంది జడ్జీలు ఉన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 2023న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన ఇద్దరు సహచర సీనియర్ న్యాయమూర్తుల కలిసి నలుగురు న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రతిపాదన చేసారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్,ముఖ్యమంత్రులుసైతం ఈ ప్రతిపాదనను అంగీకరించారు.దాంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నలుగురు ప్రతిపాదిత సీనియర్ న్యాయవాదుల పేర్లను న్యాయమూర్తులు నియామకం చేసేందు సుప్రీం కోర్టుకు పంపించారు.

ఈ న్యాయవాదుల గురించి క్షుణంగా పరిశీలించిన తరువాతనే సుప్రీంకోర్టు కొలిజియం వారిని న్యాయమూర్తులుగా నియామకానికి సిఫార్సు చేసింది.

వీరితో పాటుగా మరో ఇద్దరు జ్యూడిషియల్ అధికారులు శైలేందర్ కౌర్,రవీంద్ర దూదేజాలను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు పదోన్నతి పొందనున్నారు.



సిఐడి విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న నారాలోకేష్

# లోకేష్‌కు 50 ప్రశ్నలు

### ఐఆర్ఆర్ కేసులో రెండోరోజు నిశిత విచారణ జరిపిన సిఐడి

### ఎ-14గా ఉన్న లోకేష్

### లింగమనేనితో గల సంబంధాలపై ఆరా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ బుధవారం రెండవ రోజున సిఐడి విచారణకు నిర్వహించింది.రెండవ రోజు విచారణలోను సిఐడి నారాలోకేష్‌ను దాదాపు 50 వరకు కీలక ప్రశ్నలు వేసింది.వీటిలో దాదాపు అన్ని నిన్నటి విచారణలోని అంశాలే!,లోకేష్‌నేడు కుడా సిఐడితో తమ కుటుంబానికి ఇన్నర్ రింగ్‌రోడ్డు వ్యవహారంలో ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేసారు.లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో నిన్నటితో పోల్చుకుంటే కొంచెం తడబడుతూ మాట్లాడారంటున్నారు, సిఐడి ఆయన ఎదుట ఉంచిన డాక్యుమెంట్లుకు సంబంధించి ఎటువంటి సమాధానం చెప్పకుండా దాట వేసారంటున్నారు.నేటి ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం ఆరుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో లోకేష్‌ను అధికారులు విచారించారు. ఐఆర్ఆర్ కేసులో లోకేష్ ≫11

# 2 పిటిషన్లపై మధ్యంతర ఆదేశం

### రెండు కేసుల్లో బెయిలు మంజూరు చేయకపోయినా వెంటనే అరెస్టు చేయొద్దన్న హైకోర్టు

### అంగళ్లు కేసులో నేటివరకు, ఐఆర్ఆర్‌లో 16 దాకా చంద్రబాబుకు ఊరట



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబుకు ఎపి హైకోర్టులో బుధవారం తాత్కాలికంగా ఊరట లభించింది.ఇన్నర్‌రింగ్ రోడ్డు,అంగుళ్ల కేసులో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయకున్నా ఈ కేసుల్లో అరెస్ట్ చేయవద్దని తాత్కాలికంగా ఆదేశించింది.అంగుళ్ల కేసులో 12వ తేది గురువారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులోను 16వ తేది వరకు అంటే వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ రెండు కేసుల్లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు,అంగుళ్ల కేసుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, అంగుళ్ల కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది.ఈ రెండు కేసుల్లోను చంద్రబాబును అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును ఆయన తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు.ఈ కేసుల్లో విచారణకు సహకరిస్తామని న్యాయస్థానానికి శ్రీనివాస్ తెలిపారు.ఈ కేసులో అరెస్ట్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే చంద్రబాబును రాజకీయ దురుద్దేశంతో సిఐడి అదుపులోకి తీసుకుని ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని వాదించారు.తాము అన్ని విధాలు విచారణకు సహకరిస్తామని తెలిపారు.

ఈ విషయంపై సిఐడి, హోంశాఖతో మాట్లాడి తమకు చెప్పాలని హైకోర్టు అడ్వోకేట్ జనరల్‌ను కోరింది. విచారణను లంచ్‌బ్రేక్ తరువాతకు వాయిదా వేసింది.అనంతరం సిఐడి తరపున ఏజీ శ్రీరామ్ మాట్లాడుతూ ఎసిబి కోర్టులో పిటి వారెంట్ పెండింగ్‌లో ఉందని హైకోర్టుకు తెలిపారు.ఈ దశలో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోరారు.ఉభయ పక్షాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత అంగుళ్లల కేసులో గురువారం వరకు, ఇన్నరింగ్ రోడ్డు కేసులో ఈ నెల 16వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.ఇదే సందర్భంలో విజయవాడలోని ఎసిబి కోర్టులో చంద్రబాబుపై ఇన్నర్‌రింగ్‌రోడ్డు,సైబర్‌స్కామ్ అంశాలపై పిటి వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి,హైకోర్టు ఆదేశాల మేరకు ఈ వారెంట్లుపై బుధవారం ఎటువంటి విచారణ చేపట్టలేదు.

ఎసిబి కోర్టులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా 11లో



## యువతకు వెలుగులిచ్చే 'మేరా యువ భారత్'

### కేంద్ర కేబినెట్ ఆమోదం: మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా కొత్త కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మేరా యువ భారత్ పేరిట ఒక స్వయంప్రతిపత్తి కలిగిన వేదిక ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మై భారత్ ప్రాథమిక లక్ష్యమని అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. యువత తమకు కావాల్సిన అవకాశాలను పొంద డంతో పాటు సుసంపన్న భారత్ ఏర్పాటుకు ప్రభు త్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహ రిస్తారని తెలిపారు. ఈ వేదిక ద్వారా 15,29 మధ్య వయసు ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. సర్దార్ ≫11




## స్కిల్ స్కామ్‌లో బాబే సూత్రధారి

### - సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ, అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో సూత్రధారి చంద్రబాబేనని అన్ని సాక్ష్యాధారాలున్నాయని వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఈ కేసులో తాను నిర్ధోషినని చంద్రబాబు ధైర్యంగా చెప్పగలరా? అని ప్రశ్నించారు.ఆయన బుధవారం వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్‌లో నేరం జరుగలేదని చంద్రబాబు నిరూపించగలరా?, రూ.300కోట్లుకు పైగా ప్రజా ధనాన్ని చంద్రబాబు దుర్వినియోగం చేసారు. ఊరు,పేరు లేకుండా అగ్రిమెంట్ తయారు చేసుకున్నారన్నారు. సిమెన్స్ సైతం మాకు సంబంధం లేదని చెప్పిందన్నారు. ఫేక్ ఇన్వాయిస్‌లతో నిధులు పక్కదారి పట్టించారు. నిందితుల్లో ఇద్దరు విదేశాలకు పారిపోయారన్నారు.ఈ స్కామ్‌లో చంద్రబాబు ఇప్పుడు తన పాత్ర లేదంటే ఏలా అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి నెల దాటింది.రెండు పక్షాల వాదనలు విన్న తరువాత స్కాం ఆధారాలు ఉన్నాయని కోర్టు నమ్మి రిమాండ్ చేసింది. చంద్రబాబును ప్రోటోకాల్ ప్రకారం అరెస్ట్ చేయలేదనే ఆయన లాయర్లు,ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అంతే తప్ప నేరం జరుగలేదని ≫11

## ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఆరని యుద్ధజ్వాలలు



**జెరూసలేం, అక్టోబరు 11:** ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల మధ్య యుద్ధం ఐదో రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్ గాజాపై వైమానిక దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లో తన సభ్యులను సమీకరిస్తోంది. భారీ సైనిక సామగ్రితో పాటు రిజర్వ్ దళాలకు చెందిన మరింత మంది సభ్యులను కూడా పిలిపించారు. ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల యుద్ధంతో మరణించిన వారి సంఖ్య మూడు వేలు దాటినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. గాజా సరిహద్దుల్లో ఉన్న దక్షిణ ఇజ్రాయెల్‌ను తిరిగిస్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ రాత్రిపూట వైమానిక దాడులు గాజాలోని కిజాన్-అన్-నజ్జర్ పరిసరాల్లోని హమాస్ మిలిటరీ కమాండర్ మొహమ్మద్ దీఫ్ తండ్రి ఇంటిని లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం ఈ ప్రాంతం లోని అనేక ప్రాంతాలు, రహదారులపై నియంత్రణను చేపట్టింది. ఇజ్రాయెల్‌కు యునైటెడ్ స్టేట్స్ నుంచి 'ఆధునాతన' మందుగుండు సామగ్రితో మొదటి విమానం ఇజ్రాయెల్ నెవాటిమ్ వైమానిక స్థావరంలో దిగినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరించింది. యుఎస్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది. బైడెన్ హమాస్ దాడులను 'పూర్తి దుర్మార్గపు చర్య' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నాడు. అవసరమైన అదనపు ఆస్తులను తరలించడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గోలన్ హైట్స్ ప్రాంతంలో రాకెట్లు పేల్చిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం సిరియాలో షెల్లింగ్ దాడి కూడా ప్రారంభించింది. సిరియా భూభాగం నుంచి పాలస్తీనా వర్గం రాకెట్ దాడిచేసిందని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇజ్రాయెల్, గాజాలో పౌర మరణాలలో 'విపత్తు పెరుగుదల' పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనియన్ల మధ్య యుద్ధానికి అమెరికానే కారణమని పుతిన్ ఆరోపించారు.

# అందీ అందని జీతాలు, పెన్షన్లు!

### ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకోని జగన్ సర్కార్: అశోక్‌బాబు

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నేటికీ 40శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, 60శాతం మంది పింఛన్‌దారులకు పెన్షన్లు అందలేదని, సరైన సమాచారం ఇవ్వాలని ఆర్థికశాఖను వివరాలు కోరితే, ఎంతమందికి జీతాలు, పింఛన్లు ఇవ్వాల్సి ఉందోతెలియదని, ప్రతినెలా రూ.5,500 కోట్ల వరకు చెల్లిస్తున్నామని, ఈనెలలో 10వ తేదీ నాటికి రూ,2,500 కోట్లు చెల్లించినట్టు సదరుశాఖ స్పష్టం చేసిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తెలిపారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు.. ఆర్థికశాఖ చెబుతున్న వివరాలపై సిఎం ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. సిఎం స్థానంలో ఉండి తన అవసరాలు, కార్యక్రమాలకు నిధులకొరత లేకుండా చూసుకుంటున్న వ్యక్తి అదేవిధంగా నెలజీతంపై ఆధారపడి బతికే ఉద్యోగులు, వారి కుటుంబాలు మరీ ముఖ్యంగా పెన్షనర్ల గురించి ఎందుకు ఆలోచించటం లేదని ప్రశ్నించారు.. వలంటీర్లతో పాటు చిన్నా, చితకా ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ ఉద్యోగులంతా కలిపి దాదాపు 13లక్షల పైచిలుకు ఉన్నారని తెలిపారు.. వారిలో నేటికీ (అక్టోబర్ 11) ఎంతమందికి జీతాలు, పింఛన్లు అందించారంటే ఆర్థికశాఖ నీళ్లు నములుతోందని అన్నారు. జీతాలు, పింఛన్లు ఇవ్వలేమని, ఈ ప్రభుత్వంగానీ, సిఎంగానీ, ఖరాకండీగా చెప్పరని, అలా అని నెలకాగానే ఠంచన్‌గా చెల్లింపులు జరిగేట్టు చూడరని అన్నారు.

**ఉద్యోగుల జీతాలు, వారి సమస్యలపై నోరుతెరవని మంత్రులు:**

మాజీ సిఎం చంద్రబాబు జైల్లో పడుతున్న ఇబ్బందులపై వెటకారంగా మాట్లాడుతున్న సిగ్గులేని మంత్రి తన ప్రభుత్వం 11వ తేదీవచ్చినా జీతాలు ఎందుకు ఇవ్వలేకపోయిందో మాత్రం సమాధానం చెప్పరన్నారు. ప్రతిపక్షనేత జైలులో ఉన్నారని, అది వెల్‌నెస్ సెంటర్.. మరోటికాదని, తాత్కాలిక ఆనందం పొంద డంపై పెడుతున్న శ్రద్ధలో సగంకూడా, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కా రంపై మంత్రులు ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మాతో లేవని గతంలో సకలశాఖా మంత్రిగా పిలవబడే ఒకాయన చెప్పుకొచ్చారని, మరో మంత్రేమో జీతాలు ఆలస్యంగాఇస్తారు.. దానివల్ల ఏమవు తుంది అని పెడధోరణితో మాట్లాడుతున్నారని అన్నారు. ఇలా ఉద్యోగుల్ని, పింఛన్‌దారులను ఇబ్బందులు పెట్టటం ఈ ప్రభుత్వానికి, మంత్రులకు అలవాటుగా మారిందనే చెప్పాలన్నారు. సిఎం ఒకవిషయం గుర్తుంచు ≫11

# ఓటుకు కోట్లు కేసు 'సుప్రీం'లో వాయిదా



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుకు కోట్లు కేసును సిబిఐకి అప్పగించాలని, ఎపి విపక్షనేత చంద్రబాబును నిందితునిగా చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) వాయిదా వేసింది. 2017లో తెలంగాణాలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా మద్దతుగా అప్పటి టిడిపి నేత రేవంత్ రెడ్డి ద్వారా చంద్రబాబు ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఎను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారనే అభియోగం ఉంది. ఈ కేసులో తమకు అనుకూల రీతిలో ఓటు వేస్తే రూ.కోట్లు ఇస్తామని ఆంగ్లో ఇండియన్ ఎంఎల్ఎ ఆరోపణ,ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసును తెలంగాణా ఎసిబి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని, చంద్రబాబును నిందితునిగా చేర్చాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీం కోర్టు ఆశ్రయించారు.

బుధవారం ఈ కేసు విచారణ సందర్భంలో చంద్రబాబు తరపున వాదించే కీలక న్యాయవాది సిద్దార్ద లూథ్రా అందుబాటులో లేరని,మరో నాలుగువారాలు కేసును వాయిదా వేయాలని అభ్యర్ధనను ఆయన న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు.ఇందుకు ఆళ్ల న్యాయవాది అభ్యంతరం తెలిపారు.కేసు త్వరగా విచారించి సిబిఐకి బదలాయించాలని, చంద్రబాబను నిందితునిగా చేర్చాలని వాదించారు.ఈ ≫11

వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

- రూసో

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చొద్దు

'రా'జ్యం వీరభోజ్యం'అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలుమరిచిపోలేక అందుకు అనుసరిస్తున్న మార్గాలు, వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. కానీ ఆ ఎన్నికలను రానురాను ఖరీదైన వ్యాపారంగా మార్చి వేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే సంపన్నులకు గుత్తసొత్తుగా మారిపోయింది. ఖర్చు రాబడి, తిరిగి ఖర్చు మళ్లీ రాబడి .. అన్నట్లుగా ఒక విషవలయంగా తయారైంది. ఇటు పార్టీలు ఎన్నికలపై చేస్తున్న ఖర్చు, చేస్తున్న ఆర్భాటం అన్నీ పరిశీలిస్తే ఆశ్చర్యమే కాదు ఆవేదన కలుగుతుంది. తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సోమవారం నగారా ప్రకటించడంతో అభ్యర్థులు అప్రమత్తమయ్యారు. తమ వ్యూహాలను అమలు చేసేందుకు కొందరు గత నెల రోజుల నుండే ప్రయత్నాలు ఆరంభించారు. సోమవారం నోటిఫికేషన్ ప్రకటించిన మధ్యాహ్నం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు తనిఖీలు ప్రారంభించారు. సోమవారం ఒక్కరోజే తనిఖీల్లో దాదాపు రెండు కోట్ల పదిలక్షల రూపాయల నగదు, పద్నాలుగు కిలోలకుపైగా బంగారం మూడువందల కిలోలకుపైగా వెండి పోలీసులకు పట్టుబడింది. మంగళ, బుధవారాల్లో కోట్లాదిరూపాయలు పట్టుబడింది. కొందరిని అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు అభ్యర్థులు ఆయా నియోజకవర్గాలకు కోట్లాది రూపాయల ధనాన్ని రహస్య ప్రదేశాలకు చేర్చినట్లు చెబుతున్నారు. రాజకీయ నాయకులు పరస్పర ఆరోపణలు కూడా చేసుకుంటు న్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డబ్బు పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల కమిషన్‌తోపాటు పోలీసు అధికారులు కూడా హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికల దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఆయా ప్రదేశాలకు డబ్బు, మద్యం చేర్చే ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏమిచేసి అయినా ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలామంది నేతలు ప్రవర్తిస్తుండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. రాత్రికి రాత్రే పార్టీలు మారడానికి కూడా వెనుకాడడం లేదు. ఎవరితో ఎవరు చేయికలుపుతారో లోపాయికారీగా ఏర్పాట్లు ఏమిటో అంతుబట్టకుండాపోతున్నది. విజయలక్ష్మి హస్తగతం చేసుకోవడానికి కొందరురాజకీయ నేతలు అనుసరిస్తున్న అక్రమాలు, అడ్డదారులు రాజమార్గాలుగా రూపాంతరం చెందాయి. ఈ అవకాశంపోతే మళ్లీ వస్తుందో లేదో ఐదేళ్లవరకు ఎలా వేచి చూడాలి? పదవిలేకుండా జీవనం సాగించగలమా?అనే మీమాంసలో అదీఇదీ అని చూడడం లేదు. ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఏమనుకుంటారు? వారికి ఏమి చెప్పుకోవాలి? అనే విషయాలను పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. చట్టంలోని నిబంధనలు కూడా ఖాతరు చేస్తున్నట్లు కన్పించదు. చట్టమన్నా, అది అమలుచేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. పోలీసులు కోట్లాది రూపాయలు ఒకపక్క పట్టుకుంటున్నా మరోకపక్క తరలింపు కార్యక్రమం యధేచ్ఛగా జరుగుతు న్నది. పంపిణీ ఆరంభం కాకపోయినా ఓటర్లను ప్రభావి తం చేసేందుకు చీరలు, ముక్కుపుడకలు లాంటివి పంపిణీ చేసేందుకు సిద్ధంచేసుకొన్నట్లు వార్తలు అందుతున్నాయి. ఇప్పటికే కొందరు అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల ఇవి పెద్దఎత్తున నిల్వలు చేసినట్లు సమాచారం. తెలంగాణలోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఇలా పట్టుబడుతున్నవి పంచుతున్నదాంట్లో ఐదుశాతం కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. అయితే ఈసారి ఎలక్షన్ కమిషన్ మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలు, తనిఖీలపై రాష్ట్రపోలీసు డైరెక్టర్ జనరల్ కమిషనర్లు, జిల్లాపోలీసు సూపరిడెంటెంట్లు ఇతర అధికారులతో సమీక్షలు జరిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇరవైవేలమందికి పైగా పోలీసుసిబ్బందిని రాష్ట్రానికి రప్పిస్తున్నట్లు చెబుతున్నారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టులతోపాటు అనేక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అంతేకాదు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో తనిఖీలసమయంలో లభించేనగదు, మద్యంతోపాటు ఇతర వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఏర్పాటు చేశారు. శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు ఈ మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా ఏదోరకంగా డబ్బును ఓటర్లకు చేర్చేమార్గాలను అన్వేషించి లక్ష్యాన్ని సాధించగలుగుతున్నారు. ఇటీవల తెలంగాణలో మును గోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో అందరు అభ్యర్థులు కలిసి దాదాపు ఐదు వందలకోట్ల రూపాయలకుపైగా వెచ్చించినట్లు ప్రచారం జరిగింది. ఓటుకు ఐదు వేలకుపైగా లెక్క కట్టి ఇచ్చినట్లు కూడా చెప్పుకున్నారు. ఇంత విచ్చలవిడిగా ప్రజాస్వామ్యాన్ని అపహస్యంచేస్తూ డబ్బులు, మద్యం పంచడానికి కారణం చట్టంపట్లకానీ, అవి అమలుచేసే అధికారుల పైన భయభక్తులు లేకపోవడమే. ఎన్నికల్లో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఎన్నిహెచ్చరికలు చేసినా ప్రయోజనం కన్పించడం లేదు. ఏదిఏమైనా రాజకీయాల్లో నైతిక విలువ పతనమైపోవడం ఆందోళనకలిగించేఅంశం. ఓటు వెలకట్టిఇచ్చే సంప్రదాయాన్ని పెంచిపోషించి పెద్దదిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చడం ఏమాత్రం ధర్మంకాదు.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### టెక్నాలజీ విప్లవం

**ఊహకు** కూడా అందని మాయాజాలం ఈ టెక్నాలజీ ఘనత. రోజురోజుకు తనదైన విప్లవాత్మక పంథాలో కొనసాగుతున్న అసాధ్యాలనుసుసాధ్యంచేస్తున్నది ఈటెక్నాలజీ అనేది మాయలమరాఠి. అంతుచిక్కని మానవ మేధస్సు, చంద్ర మండలంపై కూడా అవసాలు ఏర్పాటుచేసుకునే దిశగా దూసుకుపోతున్నది. ఎన్నెన్నో విస్తుగొలిపే సరికొత్త ఆవిష్కరణలు, ఇక పసిపిల్లల మేధోశక్తి అయితే అబ్బుర పరిచేలా ఉంది. నేడు ప్రతిరంగంలో టెక్నాలజీ తనదైన పాత్రను పోషిస్తూ ఆచరణసాధ్యం కానీ అనేక సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ, వాయువేగంతో దూసుకుపోతూ విజయానికి మరోప్రతిరూపంగా పర్యాయ పదంగా నిలుస్తున్నది అనేది మాట సత్యదూరం కాదు. అంతే కాదు ఈ కంప్యూటర్ యుగంలో ఏపెద్ద, చిన్నసంస్థ అయినా ఆఘమేఘాల మధ్య విజయాన్ని అతి తక్కువ కాలంతో హస్తగతం చేసుకోవాలంటే మాత్రం టెక్నాలజీ అనే ఆయుధాన్ని వజ్రాన్ని ఓ సక్రమమైన పంథాలో ఉపయోగించుకుంటే మాత్రమే ఈ వజ్రాయుధం వంటి టెక్నాలజీ ఏ సంస్థను అయినా ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లగలదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

**దాదాపు** సంవత్సర కాలంనుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగుల కు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితిఉంది. ట్రెజరరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు.

-వై. చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### మరమ్మతులు చేపట్టాలి

**అనేక** ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి. గతనాలుగేళ్లలో రాష్ట్రంలో కొన్నిరోడ్లు మాత్రమే మరమ్మతులు చేయగా ఇంకా దాదాపు రెండువేలకుపైగా రోడ్లు మరమ్మతులకు నోచుకోవడంలేదు. రోడ్లుగుంతలు, గోతులతోవాహనాలు వెళ్లేందుకు తీవ్రఅసౌకర్యం ఏర్పడుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాద బీమా కల్పించాలి

**హైదరాబాద్** మహానగరంలో నిత్యం ఎంతో మంది పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచే రోడ్లను ఊడ్చిశుభ్రం చేస్తుంటారు. అలాగే చుట్టుపక్కల ప్రాంతంలో ప్రయాణికులు, జనావాసాలు ఉన్న ప్రదేశంలో ఉన్నటువంటి చెత్త, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను, వస్తువులను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర సుందరీకరణలో భాగంఅవుతున్నారు. ఇలా పారిశుధ్యం పనులు చేస్తున్న వారిలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు ఇటీవలనిర్వహించిన ఓ పరిశోధనలోవెల్లడైంది. తమ ఆరోగ్యం, ప్రాణాలను పణంగా పెట్టి చెత్త, మురుగును ఎప్పటికప్పుడు తొలగిస్తూ మనందరికోసం కష్టపడుతున్నారు. వీరికి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం హెల్త్‌చెకప్ చేసి సరైన వైద్యం ఉచితంగా అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. పారిశుధ్య కార్మికుల, సేవలను గుర్తించి వీరికి ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను కల్పించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వీడని కులవివక్ష

**బ్రిటిష్** వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహా అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలని భారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారత రాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమ తమ కులం, జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

### ఉనికిని కోల్పోతున్న అడవులు

**మనదేశంలో** చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులుఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యువత భవిష్యత్‌ను కృంగదీస్తున్న ఆర్థిక విధానాలు!

**వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు. తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

నేడు మనదేశంలో యువతను పట్టిపీడిస్తున్న రెండు ప్రధాన సమస్యల్లో ఒకటి నిరుద్యోగం, మరొకటి ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఈ రెండు సమస్యలు మనిషి గౌరవంగా తలెత్తుకొని బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు. ప్రపంచంలో నేడు ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి వరంగా ఉంది. వారిలో మెడిసిన్, ఇంజినీరింగ్, బిఇడి, యంఇడి, చేసిన వారు ఎంబిఎ, పిహెచ్‌డి, బిఫార్మసీ, యంఫార్మసీ మొదలైన డిగ్రీ, పీజీ, రీసెర్చ్ చేసిన అనేక లక్షలాది మంది ఉన్నత విద్యావంతులు నిరుద్యోగులుగా, ఉపాధి అవకాశలు లేక బాధపడుతున్నారు. 2023 జులై నాటికి కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014, 2015లో 5.44 శాతం, 2016లో 5.42 శాతం, 2017లో 5.36 శాతం, 2018లో 5.33 శాతం, 2019లో 5.27 శాతం, 2020లో 8శాతం, 2021లో 5.98 శాతం, 2022లో 7.33 శాతం, 2023 జులై నాటికి 7.95 శాతానికి నిరుద్యోగిత రేటు పెరుగుతూపోతుంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం మొత్తంగా నేటికీ మనదేశంలో నిరుద్యోగితా రేటు 7.95శాతం ఉంది. పట్టణ ప్రాంతంలో 7.93 శాతం, గ్రామీణ ప్రాంతంలో 7.44 శాతం ఉంది. ఇలా అనేక మంది చదువుకున్న యువశక్తి ఒకవైపు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరక, వయసు మీదపడటంతో వివాహాలు చేసుకోవడం లేదు. పెళ్లి అయినవారు కుటుంబాలను పోషించలేక ఇంటా, బయటా చీదరింపులు, యక్షప్రశ్నలు, అవమానాలు ఎదుర్కోలేక నిరాశానిస్పృహలతో బలవంతపు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు, ఆర్‌బిఐ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థల నివేదికలు ప్రకటించిన గణాంకాలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దేశ ఆర్థిక పురోగతికి వెన్నెముక ఉద్యోగ, ఉపాధి రంగాలే కీలకం. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డుస్థాయిలో దేశంలో నిరుద్యోగం 47ఏళ్ల గరిష్టానికి పడిపోయింది. 18-25 ఏళ్లలోపు పట్టభద్రుల్లో నిరుద్యోగిత గణాంకాలు చూస్తే ఏకంగా 42 శాతానికి చేరుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు. తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు. అంతగా యువతను మానసిక కుంగుబాటుకు గురి చేస్తుంది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తాను విడుదల చేసిన ప్రకటనలోనూ ఈ సమస్య తీవ్రతను వెల్లడించింది. అయినా కేంద్ర ప్రభుత్వానికి నిరుద్యోగ యువతపై చీమకుట్టినట్లు కూడా స్పందన కనిపించడం లేదు. 2014 ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పింది. ఈ దేశ యువత ఒకటికి రెండు సార్లు విశ్వసించారు. పదేళ్ల అయినా యువతకు అన్యాయమే జరిగింది. యేడాదికి రెండు కోట్ల కొత్త




ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసింది. ఈ లెక్కన ఇప్పటికే 18 కోట్ల ఉద్యోగాలు ఇప్పటికే రావాలి. కానీ ఖాళీగా ఉన్న కోట్లాది మంజూరైన పోస్టులను సైతం కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయలేదు. పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా కోతలు విధించింది. 2014 నాటికి 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగులు ఉంటే 2022 నాటికి ఆ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకే కట్టబెట్టడంతో ఉన్న ఉపాధి అవకాశాలు కూడా మాయం అయ్యాయి. కార్పొరేట్ రంగంలో రిజర్వేషన్లకు అవకాశం లేదు. ఉద్యోగాల కల్పనకు కూడా కార్పొరేట్ కల్చర్ వ్యతిరేకం. పరిశ్రమలు అన్నీ ఆటోమేషన్‌తో యాంత్రికంగా నడుస్తాయి. కార్మికులతో ఇతర ఉద్యోగులతో ఆ రంగానికిపెద్దగా పని ఉండదు. అందువల్ల అధిక జనాభా కలిగిన మనదేశంలో సమృద్ధిగా ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనే అవకాశం ఉండదు. దానితో నిరుద్యోగిత మరింత పెరుగుతుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలంటే విదేశీ, స్వదేశీ కంపెనీలు పెట్టుబడులు పెడితే వస్తాయి. చిన్న తరహా పరిశ్రమలు ఎన్ని పెడితే అన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అయితే వాటి కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి శూన్యం. కేంద్ర ప్రభుత్వం వద్ద ఏ విషయానికి సంబంధించిన తాజా గణాంక వివరాలు ఉండవు. మనదేశంలో విద్యావంతులు ఎంతమంది? పేదరికస్థాయి ఎలా ఉది? కొవిడ్ మరణాలు ఎన్ని? ఉపాధి అవకాశాలు ఏ రంగంలో కల్పించారు? పోషకాహారం అందని శిషువులు ఎంతమంది? మొదలైన ఏ ప్రశ్నకైనా ప్రభుత్వ పరంగా సరైన గణాంకాలు దొరకవు. ఈ వివరాలన్నీ ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, వరల్డ్ బ్యాంక్, ఐయమ్ఎఫ్, రిపోర్టులు, ఇతర అంతర్జాతీయ సంస్థల నివేదికలలో సూచీలలోనే వివరాలు తెలుసుకోవాలి. ఇప్పటికే మనదేశంలో 2011లో జరిపిన అధికారిక గణాంక వివరాలనే మనం లెక్కలోకి తీసుకోవాల్సివస్తుంది. ఆ లెక్కలు పక్కాగా కేంద్ర ప్రభుత్వం సకాలంలో సేకరించి వాటిని బయటపెడితే అసలు రంగు తేలిపోతుంది. మనదేశ నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టాలంటే కనీసం యేటా 80 లక్షల చొప్పున కొత్త ఉద్యోగాలు, సృష్టించాల్సిన అవసరం ఉంటుందని ప్రపంచ బ్యాంకు నివేదిక గతంలోనే వెల్లడించింది. దేశంలో ప్రతినెలా 13 లక్షల మంది ప్రభుత్వ, ప్రైవేట్‌రంగాల్లో ఉద్యోగాలకోసం నిరుద్యోగులు పోటీపడుతున్నారు. హోంగార్డులు, బస్‌కండక్టర్లు, కానిస్టేబుళ్లు, తాత్కాలిక సైనిక జవాన్లు లాంటి చిన్నపాటి ఉద్యోగాల కోసం కూడా పిజిలు, పిహెచ్‌డిలు చేసిన వారు ఒక్కో పోస్టుకు వేల సంఖ్యలో పోటీపడుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీలను భర్తీచేయాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు అధికంగా కేటాయించాలని దేశ, విదేశీ ఆర్థిక రంగనిపుణులు సూచించినా కేంద్ర ప్రభుత్వం లక్ష్య పెట్టదు. కానీ అలా చేయదు. అచ్చేదిన్, ఉద్దీపనలు, ఆత్మనిర్భరతా అంటూ కొత్త పదాలు, ఆకర్షణీయమైన నినాదాలు, ప్రకటనలతో ఊదరగొడుతుంది. కోట్ల రూపాయల నిధులను మాత్రం కోట్లకు పడగలెత్తిన పారిశ్రామిక వేత్తలకుకుమ్మరిస్తుంది. వారికి ప్రభుత్వరంగ బ్యాంకులు దాసోహం అనాలి. వారి రుణాల ఎగవేతలపై ప్రభుత్వపరంగా చర్యలుండవు. ఎగవేతదారులు ఆస్తులను జప్తు చేయరు. పైగా వారి రుణాలను తిరిగిరాని ఖాతాలో చేర్చి, వడ్డీతోసహా లక్షలాది కోట్ల రుణమాఫీ చేస్తారు. ఆ రుణభారం సామాన్య ప్రజలేభరించాలి. తిరిగి ఎగవేతదారునికి బ్యాంకులు రుణాలుఇచ్చి తీరాలని ఆదేశాలు జారీ చేస్తుంది. కొద్దిపాటి రుణాలను రైతులకు మాఫీ చేసే మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలు దుబారా చేస్తున్నారని ఆరోపణలు చేస్తారు. నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మాత్రం దారి చూపరు. వాటికి కేటాయించిన నిధుల్లో సగమిచ్చినా ఈపాటికి ఎంతోమందికి ఉపాధిదొరికి మనదేశ ఆర్థికవ్యవస్థ బాగుపడేది. మనదేశ ద్రవ్యోల్బణాన్ని ఉంచడానికి ధరలు పెరగకుండా చేయడానికి ఆర్‌బిఐలో పనిచేసని మాజీ గవర్నర్లు, ఆర్థిక నిపుణులు, సలహాలు, సూచనలు కేంద్ర ప్రభుత్వం తీసుకోదు. ఏవేవో కాకిలెక్కలు, కుంటిసాకులు మాత్రం చెపుతుంది. ●

# భారంగా పరిణమించిన 'ట్రూఅప్' ఛార్జీలు!

బి.మధుపాళి

**మూ**లిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి. అసలే కరోనా మొదలైనప్పటి నుంచి అత్యధిక శాతం ప్రజలు ఆదాయాన్ని కోల్పోయి నానాయతన పడుతున్నారు. దీనికితోడు తాజాగా కేంద్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేర సర్వీస్‌కు రూ. 500 మేర కరెంటు బిల్లుల వసూలుకు శ్రీకారంచుట్టడంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజానీకం దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డారు. ఒక విధంగా చెప్పాలంటే వారి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది అనే మాట సత్యదూరం కాదు. ఈ ట్రూ అప్ ఛార్జీల మోత వడ్డన దాదాపు మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియచేయడంతో వారు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు అనే మాట కాదనలేని వాస్తవం. ఇక విద్యుత్‌ను ఎక్కువగా వాడని గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఇప్పుడు ఈ ట్రూ ఆప్ చార్జీలా పుణ్యమా అని కరెంటు బిల్లులు ఆకాశాన్ని అంటడడంతో ఈ దారుణ పరిస్థితిని చూసి వారు కక్కలేక మింగలేక లోలోన దిగాలు పడుతున్నారు అనే మాట కఠోర వాస్తవం. ఇప్పటికే కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల దాకా దాదాపు అన్ని ధరలు చుక్కలను అంటి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి వర్గాల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా తయారయింది. దానికి తోడు అగ్గికి వాయువు తోడైనట్లు ఈ ట్రూ అప్ ఛార్జీల దండన వారిని మరింత కృంగుబాటుకు గురి చేస్తున్నది అనడంలో సందేహం లేదు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పేద, సామాన్య ప్రజలకు కొంతలో కొంత ఊరటను ఇస్తున్నప్పటికీ ఈ పన్నుల వడ్డన మాత్రం వీరి ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా వారు పన్నుల మోతను ప్రజలపై వేయడమే పనిగా



పెట్టుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు చేయని నేరానికి శిక్ష అనుభవించినట్లుగా వారు విద్యుత్‌ను అధికంగా వాడుకున్నా కూడా వారి నుంచి ఈ కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి మరీ వసూలు చేస్తుండటంతో చేసేదేమీ లేక వారంతా తమ తలలు బాదుకుంటూ లబోదిబోమంటున్నారు. ఏదిఏమైనా కేంద్ర సర్కారు అమలు చేస్తున్న ఈ పన్నుల మోత వ్యవహారంతో పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలు ముందునొయ్యి వెనుక గొయ్యిలా తయారై ఏ మాత్రం సంతృప్తికరంగా ముందుకు సాగడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఇప్పటికైనా మన కేంద్ర పాలకులు ఈ పన్నుల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమాలకు స్వస్తిపలికి వారికి పన్నుల బాదుడు అనే నరక కూపంనుంచి వీలైనంత త్వరగా బయటపడేసే బాధ్యత ముమ్మాటికీ ఈ కేంద్రసర్కారు పెద్దలదే. లేకపోతే ఈ పేద, మధ్యతరగతి వర్గాల నుంచి రానున్న కాలంలో ఈ కేంద్ర సర్కారు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనే ప్రమాదం సైతం పొంచి ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ కేంద్ర సర్కారుకు ముందున్నది ముసళ్ల పండుగ అన్న రీతిన వారు తమ మొండి వైఖరిని మార్చుకోకుండా అయినా దానికి కానీ దానికి ఇలా బలవంతపు పన్నులను పేద, మధ్యతరగతి వర్గాల నుంచి ఇష్టానుసారంగా వసూలు చేస్తూపోతే మాత్రం ఈ కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ రానున్న కాలంలో అగమ్యగోచరంగా తయారై చివరకు వారి పునాదులు సైతం కదిలే పరిస్థితి ఉత్పన్నం కావొచ్చు. తస్మాత్ జాగ్రత్త! ఎందుకంటే ఒక ప్రభుత్వాన్ని కూల్చాలన్నా, నిలబెట్టాలన్నా ఈ ప్రభుత్వాన్ని ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజల చేతుల్లోనే ఉంటుంది. అనే బహిరంగ వాస్తవాన్ని ఈ కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఎలాంటి పరిస్థితుల్లో మరువరాదు. పేద, మధ్యతరగతి జీవితాలు ఎలాంటి కష్టనష్టాలకు గురికాకుండా చాలా ఆరోగ్యకరంగా సౌకర్యవంతంగా మరోపది కాలాలపాటు దిగ్విజయంగా సాగిపోవాలి. ●

# విషవాయువులతో ప్రాణాంతకమవుతున్న మొక్కలు



డాక్టర్ నీలం సంపత్

**భూ**మిపై ముప్పైమూడు శాతం అడవులుంటే అవి తగు వర్షపాతంతో భూమండలానికి అవసరమైన జల సంపదను సృష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు వెన్నుదన్నుగా ఉంటాయని అనాదిగా శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నాయి. అడవిలో భాగమైన అనేక రకాలైన సాంప్రదాయ మొక్కలు మానవాళి తన జీవన యానంలో భాగంగా సృష్టిస్తున్న అనేక రకాలైన జల, వాయు, కాలుష్యాలను తమ ఆహారంగా స్వీరిస్తూ మనవాళి ఆరోగ్యకరమైన జీవనాన్ని సమకూర్చడానికి అవసరమైన ప్రాణవాయువును వరంగా ప్రసాదించడం ద్వారా ప్రకృతిని దేవతగా మార్చి మనిషికి ప్రకృతికి మధ్య విడదీయలేని సంబంధాన్ని సృష్టించిన వైనం బహిరంగ రహస్యమే. ఈనేపథ్యంలో మనుషులు అడవులను తమ అవసరాలను తీర్చుకోవడానికి కాకుండా వారిలోని అత్యాశను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అవి విధ్వంసం పాలవుతుండడం దానికి తోడు మనుషులు భోగలాలసతతో కూడిన జీవనాన్ని గడపడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో సృష్టించిబడుతున్న అనేక రకాల వాహనాలు, ఎ.సి.లు రిఫ్రిజిరేటర్ల వాడకం ఫలితంగా క్లోరోఫ్లోరో విషవాయువులు ఉత్పత్తవడం, తద్వారా సూర్యుడి అణుధార్మిక కిరణాల బారి నుండి రక్షించే బాధ్యతను నిర్వర్తించే ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగిపోవడం జరుగుతోంది. అన్ని రకాల కాలుష్యాలను హరించే శక్తి కలిగిన అడవులు అంతరిస్తున్న కారణంగా పర్యావరణం విధ్వంసం పాలవుతోంది. ఐక్యరాజ్యసమితి గోల్డెన్ గోల్స్ రూపంలో రెండువేల ముప్పై వరకు అనివార్యంగా అన్ని ప్రపంచ దేశాలు నెరవేర్చాల్సిన లక్ష్యాలలో పర్యావరణ పరిరక్షణను చేర్చడం ద్వారా సుస్థిరతతో కూడిన మానవాభివృద్ధి తమ లక్ష్యంగా ప్రకటించిన వైనం బహిరంగ రహస్యమే. అందులో భాగంగా మన దేశం సైతం అటవీ రక్షణ, అభివృద్ధికిఅవసరమైన సమగ్ర చర్యలను తీసుకోవడానికి అవసరమైన అటవీ విధానాన్ని రూపొందించడం ద్వారా సామాజిక అడవుల పెంపకం, ఉమ్మడి అటవీ విధానం, వన సంరక్షణ సమితుల ఏర్పాటు ద్వారా అడవుల పునరుద్ధరణ, అడవుల పెంపకంతో దేశంలో అటవీ విస్తీర్ణతను పెంచడానికి తగు చర్యలను తీసుకోవడానికి ప్రయత్నించడం గమనార్హం. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆనాడు రాష్ట్రంలో భూమిపై ఇరవై నాలుగు శాతంగా ఉన్న అడవిని ముప్పైమూడు శాతంగా మార్చడం కోసంఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం రూపంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమే. అందులో భాగంగానే క్లోనోకార్పస్‌గా పిలవబడే కోన్ అనగా శంకురూపంలోనున్న ఈ దెయ్యపు మొక్క మధ్య ప్రాచ్యదేశాలైన దుబాయి, కువైట్, ఇరాన్‌ల నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిందని చెప్పక తప్పదు. లోతుగా చొచ్చుకుపోయే విస్తృతితో తక్కువ నీటితో



అత్యంత తక్కువ కాలంలోనే ఏపుగా ఎదిగి చూపరులను మైమరిపించే అందంతో ఎంతో గుబురుగా పచ్చగా నిటారుగా పెరిగే ఈ మొక్కలు నేడు పట్టణీకరణలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల లోని అన్ని ప్రముఖ పట్టణాలు, విశాలమైన ఆవరణలతో కూడిన విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ప్రముఖంగా దర్శనమిస్తున్నాయి. ఓవైపు ఐక్యరాజ్యసమితి నిర్దేశాలు మరోవైపు ప్రపంచ బ్యాంకు నిధులతో దేశంలో పెద్దఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. రహదారులకిరువైపున మాత్రమే కాదు సదరు రహదారులను విభజించే డివైడర్లపై సైతం ఈ అందమైన పచ్చనైన మొక్కలను నాటడం ద్వారా రాష్ట్రంలో పట్టణాలకన్నిటికీ అదనపు అందాలను సమకూర్చడంతోపాటు భూమిపై అటవీ విస్తీర్ణతను పెంచవచ్చునే పాలకుల ఆలోచన ఫలితంగా రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ లాంటి అన్ని పట్టణాలలో లక్షల సంఖ్యలో ఈ ఏడాకుల చెట్ల మొక్కలు నాటబడిన వైనం మనకు తెలిసిందే. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని నర్సరీలలో ఈ మొక్కల పెంపకం అనివార్యంగా మారింది. వేలంవెర్రిగా ఈ మొక్కలు పట్టణాల నుండి పల్లె ప్రకృతివనాల ఏర్పాటులో భాగంగా గ్రామ పంచాయతీల వరకు విస్తరించడం కొసమెరుపు. మొక్కల సహజ లక్షణం కార్బన్‌డై యాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నత్రజని లాంటి అన్ని రకాల విషవాయువులను జీర్ణించుకొని మానవాళికి జీవించడానికి అవసరమైన ఆక్సిజన్‌ను కానుకగా ప్రసాదించడంతోపాటు పూలు, పండ్లతోపాటు రకరకాల ఫలసహాయంతో మానవాళి ఆహారపు అవసరాలను తీర్చడమే కాకుండా పశుసంపద ఆకలిని తీర్చడానికి సైతం ఉపయోగపడడం. కానీ ఈ కోనా కార్బస్ మొక్కలు ఏ రకమైన ఫల సహాయాన్ని అందించకుండా కనీసం జంతువులకు మేతగా కూడా పనికిరాకుండా ఉండడంతోపాటు పుష్పించేకాలంలో సృష్టించబడుతున్న పుప్పొడి రేణువులతో అత్యంత దుర్గంధపూరితమైన వాసనను వెదజల్లుతూ వాటి పరిసరాలలో అనివార్యంగా తిరుగాడే వాహనదారులను, కాలినడకన సంచరించే పాదచారులను, మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల్లో పనిచేసే సానిటరీ, ఉద్యానవన సిబ్బందిని ట్రాఫిక్ పోలీసులను అస్తమా, బ్రాంకైటిస్ లాంటి అనేక శ్వాసకోశ వ్యాధుల బారినపడేటట్లు చేయడంతోపాటు వారి కిడ్నీలపై సైతం దుష్ప్రభావాన్ని కలిగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఈ విషపు మొక్కల బారిన పడి అనారోగ్యం పాలవుతున్న చైతన్యవంతులైన ప్రజల ఆందోళనల నేపథ్యంలో కోనోకార్పస్ మొక్కలు వెదజల్లుతున్న విషవాయువులపై అధ్యయనం చేసి వృక్షశాస్త్రవేత్తలు సదరు మొక్కలునిజంగానే విషవాయువులను సృష్టిస్తున్నాయని ధృవీకరించడం జరిగింది. మరోవైపు ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులైన డాక్టర్లు సైతం సదరు మొక్కలు పుష్పించే పుప్పొడి రేణువులు ఊపిరితిత్తులను పాడు చేస్తున్న నేపథ్యంలో యేటా అక్టోబర్‌నుండి జనవరి మాసం వరకు మొగ్గలుగా ఉన్నప్పుడే వాటిని పూనింగ్ చేయడం ద్వారా కొంత మేరకు సదరు మొక్కలు సృష్టించే దుష్ప్ర భావం నుండి ప్రజలను కాపాడవచ్చని తెలియచేశారు. మరోవైపు తీరప్రాంతాలలో నాటడానికిఅనువైన ఈజాతి మొక్కలు అత్యంత లోతుగాతమ వేర్లను విస్తరించే స్వభావాన్ని కలిగిన కారనంగా ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పైపులైన్ల, డ్రైనేజ్, భూమిలోపల నుండి వేసిన కేబుల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ మొక్కలను సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రభుత్వానిదే. ●

# అందరికీ వైద్యం.. 'ఆరోగ్య సురక్ష' లక్ష్యం : మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 11,ప్రభాతవార్త: అందరికీ వైద్యం అందాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని,అందులో కంటి సమస్యలను కూడ పరిష్కరించడం గమనార్హమని,ప్రజలందరికి వైద్యం అందాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధి లోని 39వ డివిజన్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాల్ ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం 116,117,118, సచివాలయాల పరిధిలో జరిగింది. వీటిని మేయర్ పరిశీలించి తగు సూచనలు



చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా ఎటువంటి ఆరోగ్యయ సమస్య అయినా స్పెషలిస్టు డాక్టర్లు చూస్తున్నారని,జగనన్న సురక్ష ద్వారా ఇంటింటికి మనకు కావాల్సిన పత్రాలు మనకి ఎలా అందాయో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా కూడ ప్రతి ఇంటిలో ఆరోగ్యం నెలకొల్పాలని సిఎం జగన్మోహనరెడ్డి ముఖ్య ఆశయమన్నారు. వైఎస్ఆర్ అధ్వర్యంలో 108,ఆరోగ్యశ్రీ లాంటి వసతులు అందుబాటులోకి రావడం,మద్య,నిరుపేద కుటుంబానికి అది ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రభుతాసుపత్రుల్లో వసతులు పెంచడమే కాక రెండు మూడు డివిజన్లకు ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నారని, ప్రతి పిహెచ్‌సిలో మందులు ఉచితంగా ఇవ్వడమే కాక ఒక్క అడుగు ముందుకు వేసి ప్రతి ఇంటికి సర్వే రూపంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా ముఖ్యమంత్రి ప్రేమ ప్రజల మీద కనబడుతోందన్నారు. ఈ శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వైద్య శిబిరంలో లోనికి వచ్చే ప్రజలందనికి అవసరమైన వైద్యాన్ని అందించాలని నగరపాలక సంస్థ మెడికల్ ఆఫీసర్‌లకు సూచించారు. పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో 39వ వార్డు కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ,జోనల్ కమీషనర్-1 డాక్టర్ రవిచంద్,శానిటరీ సూపర్‌వైజర్స్,సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు,ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల సర్పంచ్ లావూరు



సీతామహాలక్ష్మి, గోపాలకృష్ణ దంపతుల కుటుంబాన్ని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పరామర్శించారు. సర్పంచ్ సీతామహాలక్ష్మి మామ లావూరి బాణా అనారోగ్యంతో ఇటీవల కన్ను మూశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సీతా మహాలక్ష్మి, గోపాలకృష్ణ దంప తులను ఎమ్మెల్యే రక్షణనిధి ఓదార్చి వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, వైసిపి యూత్ లీడర్ కాలసాని చెన్నారావు (రాడ్) ఎంపిటిసి మెంబర్ కేశానాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిఖర్చులు అందించిన ఎంపిపి దంపతులు

ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన చీపు గోపి (38) హృద్రోగంతో అకాల మృతి చెందాడు. అతని మట్టి ఖర్చుల నిమిత్తం ఎ కొండూరు



ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, కాలసాని చెన్నారావు (రాడ్) దంపతులు రూ.5వేలు స్వంతంగా నగదు అందచేసి తమ మానవత్వాన్ని ఉదార స్వభావాన్ని చాటుకొని మానవత విలువలకు అద్దం పట్టారు. ప్రభుత్వపరంగా రూ.10వేలు ఆర్థిక సాయాన్ని కూడా బుధవారం అందించారు. అలాగే మృతుడి ఇన్సూరెన్స్ పెన్షన్ పనులు త్వరగా చేయాలని సచివాలయ సిబ్బంది శ్రీకాంత్‌ను ఆదేశించారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి ఎటువంటి సాయం చేయటానికైనా ముందుంటామని పార్టీ తరపున అండగా ఉంటామని నాగలక్ష్మి చెన్నారావు దంపతులు హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్, సతీష్, ముత్తు పాల్గొన్నారు.

## పవిత్రోత్సవాలు ప్రారంభం

పెదకాకాని. అక్టోబర్11. ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానంములో బుధవారం నుండి శుక్రవారము వరకు శైవాగమభీష్మ,నవశతాధిక ప్రతిష్ఠాపనాచార్య,తెనాలి వాస్తవ్యులు బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి మృత్యుంజయప్రసాదు శివాచార్యవారి ప్రధానాచార్యత్వమున పవిత్రోత్సవమున దేవస్థాన స్థానాచార్యులుశ్రీపొత్తూరిసాంబశివరావు,ప్రధానఅర్చకస్వామిశ్రీ లక్ష్మినారయణ వరప్రసాదు వార్ల పర్యవేక్షణలో బుధవారం ఉదయం శాస్త్రోతముగా వైదికక్రతువును ప్రారంభిచినట్లు ఆలయ సహయ కమీషనర్ యన్.శ్రీనివాసరెడ్డి,పాలకమండలి ఛైర్మన్అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు.

## పెదకాకానికి చేరుకున్న పాదయాత్ర

పెదకాకాని,అక్టోబర్11ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టి అధినేత నారా చంద్రబాబు పై ప్రభుత్వ బనాయించిన తప్పుడు కేసు,అక్రమ అరెస్టును నిరసిస్తూ సత్యమేవ జయతే అనే నినాదంతో నంద్యాల జిల్లా చిన్నదేవళాపురం నుంచి చింతల నారయణ ప్రారంభించిన పాదయాత్ర ఈరోజు పెదకాకాని సెంటర్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా మండలపార్టి అధ్యక్షుడు వలివేటిమురళి,గ్రామపార్టి అధ్యక్షుడు కుక్కల మల్లిఖార్జునరావు అధ్వర్యంలో నారయణకి స్వాగతం పలికి కాకాని సెంటర్‌లో సన్మనం చేసి మీరు చేస్తన్న పాదయాత్రకు ఎలాంటి అటకం లేకుండా మీరు అనుకున్న లక్ష్యం నెరవేరాలని,ఆభగవంతుడు మీము కోరుకుంటున్నాం అన్నారు.ఈకార్యక్రమంలో దరి ్గ భాస్కరరావు, పెంద్యాలనాగేవ్వరావు,ఉల్లంగుల మల్లి,పుప్పాల లక్ష్మయ్య,షేక్.భాషా,తదితరులు పాల్గొన్నారు.

## ।టీమిండియా విజయంపై నమ్మకం పెంచు'

విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త : భారతదేశ స్వదేశీ పానీయాల బ్రాండ్ థమ్స్అప్ కోకాకోలా కంపెనీ ఇప్పుడు "తేరే అందర్‌కా హర్ షక్ మిఠాయేంగే , తుఫాన్ హైన్, కప్టు హమ్ హాయ్ ఉఠాయేంగే" ప్రచారాన్ని ప్రారంభించడం ద్వారా ఐసిసి పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌తో దాని అసోసియేషన్ యొక్క మరొక అధ్యాయాన్ని ఆవిష్కరించింది. క్రికెట్ అతి పెద్ద అభిమాని, 'వాయిస్

## 'మిరపలో తామర పురుగు నివారణా చర్యలు'

విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త: గత సంవత్సరం భారతదేశంలోని దక్షిణాధి రాష్ట్రాల్లో 50-80శాతం మిరప పంటలను ప్రభావితం చేసింది. తామర పురుగు (త్రిప్స్), రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూపుల్లో ఈ త్రిప్స్ ఒకటి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలోని మిర్చి రైతులకు సంభావ్య ముప్పుగా ఇది కొనసాగుతోంది. ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారతదేశం దాదాపు 36శాతం వాటాను కలిగి ఉన్నందున త్రిప్‌పై సమర్థవంతంగా పనిచేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్లు, కీటకాల నుండి రక్షించడం చాలా ముఖ్యం. ఈ త్రిప్‌లు ప్రధానంగా ఆకుల దిగువ భాగం, పువ్వుల వంటి పునరుత్పత్తి భాగాలు వద్ద ఎక్కువగా కనిపిస్తుంటాయి. మిర్చి పంటను అనేక రకాల నేలల్లో, వివిధ వాతావరణ పరిస్థితుల్లో సాగు చేస్తున్నందున, రైతులు తమ పంటల సమర్థవంతమైన నిర్వాహణకు వివిధ దశలో త్రిప్స్ తప్పనిసరి అని గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఈవో రాజవేలు ఎన్‌కె అన్నారు.

## ప్రపంచంలో టాప్ 2% పరిశోధకుల్లో 13మంది ఎల్విపిఐఐ శాస్త్రవేత్తలు

విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త :స్టాన్ఫర్డ్ విశ్వ విద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకుల్లో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)లోని ప్రముఖ శాస్త్రవేత్తలు పన్నెండు మంది పేర్కొనబడ్డారు. అధనంగా పరిశోధనా విభాగంలో డైరెక్టర్ ఎమిరిటస్ డా.శివాజీ సిసింతి మైక్రోబయాలజీ రంగంలో గుర్తించబడ్డారు. ఈ అద్భుతమైన విజయం ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకుల జాబితాలో వరుసగా నాలుగవ సంవత్సరం కూడా ఉండడం గమనర్హం. రోగికి ప్రథమస్థానం ఇవ్వడం అత్యున్నత నైతిక ప్రమాణాలను కొనసాగిస్తూ ఐక్యత మరియు కలిసికట్టుతనం అనే మౌలిక విలువలపై ఎల్విపిఇఐ'లలో పరిశోధన ఆధారపడి ఉన్నది. సంస్థ పరిశోధనా కార్యకలాపాలు కేవలం వైద్య అధ్యయనాలకు పరిమితం కాకుండా, ప్రజారోగ్యం, మౌలిక విజ్ఞానం, దృష్టి పరిశోధన మరియు స్టెమ్‌సెల్స్, జన్యు సవరణ, 3డి టిష్యూ ముద్రణతో కూడిన అత్యాధునిక అనువాద అధ్యయనాలకు విస్తరించాయని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన పరిశోధనాదిపతి డాక్టర్ సయన్‌బసు అన్నారు.

# విజయవాడ వార్త

# కొండ ప్రాంతవాసులకు రాజరాజేశ్వరీపేటలో గృహాలు

### -విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 11,ప్రభాతవార్త: కొండ ప్రాంత వాసులకు రాజరాజేశ్వరీపేటలో గృహాలను కేటాయించమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన అధికారులతో కలిసి సర్కిల్-1 పరిధిలో 54వ డివిజన్ లోని మీలాబ్ హోటల్ ముందున్న కొండ ప్రాంతంలో పర్యటిస్తూ కొండ ప్రాంత వాసులు నివాసం ఉంటున్న ఇళ్ళను పరిశీలించి కొండచరియలు పడేటట్లు ఉండటం గమనించిన ఆయన అక్కడ నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించి వారికి రాజరాజేశ్వరీపేటలో గృహాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. రాంగోపాల్ సత్రం వీధి,పంజా సెంటర్ పలు వీధులు,కొండ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ విధానం,స్థానికంగా ఉన్న సమస్యలను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముసాఫిర్ షాదీఖానా ముందున్న స్థలంలో ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసే విధంగా అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అదే విధంగా ముసాఫిర్ షాదీఖానా ముందు ఇళ్ళ పక్కన కొత్తగా కడుతున్న డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్‌లో పర్యటిస్తూ రోడ్లు,డ్రెయిన్‌లు,మెట్లు,త్రాగునీటి సరఫరా తదితరాలు సక్రమంగా అందుబాటులో ఉన్నవీ లేనివీ అడిగి తెలుసుకొని డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ విధానం మెరుగుపర్చాలని, ఖాళీ స్థలంలో ఉన్న చెత్త,వ్యర్థాలను తొలగించి స్థానికులు ఎవరు చెత్త,వ్యర్థాలను పడేయకుండా చూడాలని ఆదేశించారు. పర్యటనలో జోనల్ కమీషనర్-1 డాక్టర్ రవిచంద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆడపిల్లలు దేశానికి గర్వకారణం

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త : బాలికలు భవిష్యత్తు శక్తి అని,భావి భారతం బాలికల చేతుల్లోనే ఉందని,బాలికలు లేకుండా భవిష్యత్తు అంధకారమని,బాలికల సంరక్షణతో భారతదేశం వెలుగొందాలని,ఆడపిల్లలు దేశానికి గర్వకారణమని గణిత ఉపాధ్యాయులు గేరా మోహనరావు పేర్కొన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవ సంధర్బంగా ఎస్వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బాలిక దినోత్సవం నిర్వహించారు.ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్ లలిత అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో మోహనరావు మాట్లాడుతూ కోవిడ్ 19మహామ్మారి తర్వాత మానవ సంబంధాల్లో ఏర్పడ్డ సంఘర్షణల నేపధ్యంలో బాలికలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రపంచవ్యాప ్తంగా బాలికలు విద్య,శారీరక,మానసిక సమస్యలతో బాధపడుతున్నారు ఉపాధ్యాయిని పఠాన్ మల్లిక తదితరులు ప్రసంగించారు.క ఉపాధ్యాయులు ఎస్ లలిత,పి.మల్లిక,చెరుకూరు వేంకటేశ్వర్లు,షేక్ మస్తాన్ వలి,ఏసిహెచ్ వెంకట్రావు,బత్తుల సుందరరావు,షేక్ గౌస్,వాలంటీర్ టీచర్ భారతి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా అంబేద్కర్ విగ్రహం స్మృతివనం

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 11,ప్రభాతవార్త: ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా నగరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణాల పనులు పూర్తి చేసి నవంబరు మాసాంతానికి సరాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఆమె మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ఎండి బి.రాజశేఖర్,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో కలిసి అంబేద్కర్ స్మృతివనంలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్




దినకర్ పుండ్కర్ వీరికి స్మృతివనంలో జరుగుతున్న పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ముసాయిదా ప్రతుల ఆమోదం రోజైన నవంబరు 26న సిఎం ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత,పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడి బొడ్డున ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ సిఎం సాహసం చేయని విధంగా మన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ స్మృతివనం నిర్మించాలనే బృహత్తరమైన ఆలోచన చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు,భావజాలాలకనుగుణంగా విగ్రహ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అత్యంత ప్రతిష్టాత ్మకంగా నిర్మించనున్న అంబేద్కర్ విగ్రహం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోనున్నదన్నారు. ప్రతి రోజు దాదాపుగా 500 మంది పైగా కార్మికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం స్మృతివనం పనులు పూర్తి చేసేందుకు నిమగ్నమయ్యారన్నారు.సుమారు రూ.400 కోట్ల రూపాయలతో నిర్మించే అతిపెద్ద విగ్రహ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. పిడబ్ల్యుడి గ్రౌండ్స్ చుట్టూ ఉన్న ప్రదేశాలను ఫుట్‌పాత్‌ను మరింత అందంగా బ్యూటిఫికేషన్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్‌రాయ్,ఏపీ ఐఐసీ చీఫ్ ఇంజనీర్ నర్సింహారావు,జోనల్ మేనేజర్ సీతారాం,డిప్యూటీ జోనల మేనేజర్ రహీం,కెపిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.వాసుదేవరావు,ప్రాజెక్ట్ మేనేజర్లు కె.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లకు అరుదైన గుర్తింపు

### --వరల్డ్‌లోని రెండుశాతం ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎంపిక
### --అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వెల్లడి

మంగళగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయానికి చెందిన ఐదుగురు ప్రొఫెసర్లకు ప్రపంచస్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.ప్రపంచ వ్యాప్తంగా పై వరుసలో ఉన్న రెండుశాతం ఉత్తమ శాస్త్రవేత్తలుగా వీరు ఎంపికయ్యారు.అమెరికాలోని స్టా ్టన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఇటీవల జరిపిన శాస్త్రవేత్తల డేటా విశ్లేషణ ప్రక్రియ ద్వారా రెండు శాతం ఉత్తమ శాస్త్రవేత్తల ర్యాంకులను ప్రకటించింది.ఏపి ఎస్ఆర్ఎం యూనివరి ్సటీలోని అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ కార్తీక్ రాజేంద్రన్,డాక్టర్ రంగభాష్యం,సెల్లసెంబియన్,అసిస్టెంట్ ప్రొపెసర్లు డాక్టర్ రణదీర్ కుమార్,డాక ్టర్ క్షీరసాగర్ సాహు,డాక్టర్ దివ్యా చతుర్వేదిలు టాప్ టు ర్యాంకింగ్ జాబితాలో స్థానాన్ని కైవశం చేసుకున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 2.10లక్షల మంది ప్రొఫెసర్ల ప్రచురణలను పరిశీలించిన మీదట




ర్యాంకులను కేటాయించిన స్టాన్‌ఫోర్డ్ యూనివరి ్సటీ 2023సంవత్సరానికి గాను భారత్‌లో 4,635మందిని రెండు శాతం ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎంపిక చేసింది.వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఐదుగురు ఉండడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 20కేటగిరిల్లో పబ్లికేషన్స్ డేటాను విశ్లేషించిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ అంతర్జాతీయంగా ఉన్న ప్రొఫెసర్లు రీసెర్చ్ వర్క్,పబ్లికేషన్స్,సైటేషన్స్ వంటి కీలక అంశాలను పరిగణనలోనికి తీసుకొని ర్యాంకులను కేటాయించింది.ఎనర్జీ,నెట్‌వర్కింగ్ అండ టెలీ కమ్యూనికేషన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్,ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ విభాగాల్లో ఎంపికైన ఐదుగురు ప్రొఫెసర్లు అత్యుత్తమ పనితీరును కనబరిచారని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార ్య మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు. ఐదుగురు శాస్త్రవేత్తలకు చాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ అభినందనలు తెలిపారు.

## 'దీర్ఘకాల అనుబంధం బలోపేతం'

విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త : ప్రపంచ స్థాయిలో క్రికెట్‌తో తమ దీర్ఘకాల అనుబంధాన్ని బలోపేతం చేసుకుంటూ, సీగ్రమ్ రాయల్ స్టాగ్ ఒక వినూత్నమైన లీనమయ్యే ఎఐ ఆధారిత అభిమానుల అనుభవాన్ని 'ఏ బిలియన్ ఫిల్మ్స్ ఫర్ ఏ బిలియన్ ఫ్యాన్స్‌ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. భారతదేశ అత్యంత ప్రతిభావంతులైన క్రికెటర్లలో ముగ్గురు, జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ చిత్రంలో కనిపించనున్నారు.

## పరిటాలలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కంచికచర్ల,అక్టోబరు 11, ప్రభాత వార్త: కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో బుధవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్పెషలిస్ట్ డాక్టర్ల



పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకుంటున్నారు. శిభిరాల్లో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుతున్నారు. డాక్టర్లు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. మెరుగైవైద్యం కోసం ఆసుపత్రులకు రిఫర్ చేసిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించేలా ఫ్యామిలీ డాక్టర్లు, ఎఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్‌వో) పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రజలు మాకు వ్యయ ప్రయాసలు లేకుండా వైద్యులే గ్రామాల్లోకి వచ్చి వైద్యం చేయడం ఎంతో మేలు చేకూరుతుందని గ్రామస్తులు, మహిళలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యద్దనపూడి ఆనంద్ జోత్స్న, ఎంపిపి మాలక్ బషీర్, జడ్పీటిసి వేల్పుల ప్రశాంతి, మండల సచివాలయాల కన్వీనర్ చింతా రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి, ఎంఈవో బాలాజీ నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యారోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బెలూన్లతో టిడిపి వినూత్న నిరసన

కంచికచర్ల,అక్టోబరు 11, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్లలో నల్లబెలూన్లతో వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తాడపనేని లక్ష్మీనారాయణ, గుత్తా ఓంకార్, బుడ్డి సూర్యప్రకాష్, కోగంటి నాని, గూడవల్లి గణేష్, బర్రె వాసు, శంకరరావు, శేషం వెంకటేశ్వరరావు, కోనేటి మాధవ, పటాన్



బాజీ ఖాన్, మస్తాన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'జగనన్న ఆరోగ్యసురక్ష'తో పేదలకు మేలు : మంత్రి రజనీ

చిలకలూరిపేట,అక్టోబర్11,ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. చిలకలూరిపేట రూరల్ మండలం లింగంగుంట్ల గ్రామంలో బుధవారం జరిగిన మెడికల్ క్యాంపుకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి కోడె సుధారాణి ఆమెకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం వైద్య శిబరాన్ని మంత్రి విడదల రజిని పరిశీలించి శిబిరానికి వైద్యం నిమిత్తం వచ్చిన రోగులను అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యవివరాలను కంప్యూటర్లతో నిక్షిప్తం చేస్తున్నామని, జగనన్న ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తున్నట్లు మంత్రి రజిని తెలిపారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం వల్ల పేదలకు ఎంతో మేలు చేకురుతుందని, ఏకంగా 1.6కోట్ల కుటుంబాలకు సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యసేవలు అందించగలుగుతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి సొంత ఊళ్లోనే ఉచితంగా బీపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేపడుతున్నామన్నారు. అడిగిన వారికి రక్త పరీక్షలు కూడా చేస్తున్నామని చెప్పారు. క్యాంపులకు హాజరైన వారిలో ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే వారిలో అలాంటివారిని పెద్ద అసుపత్రులకు వైద్యం కోసం సిఫారసు చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రులలో వైద్యానికి వచ్చిన వారికి రోగం నయం అయ్యేంతవరకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫాలోఅప్ చేస్తుందన్నారు. ప్రతి విలేజి హెల్త్‌క్లీనిక్‌లోని సిబ్బంది వారి పరిధిలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారని మ ంత్రి పేర్కొన్నారు.

**తెదేపా అర్థంలేని విమర్శలు:** జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని మంత్రి విడదల రజిని అన్నారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని టిడిపి బురదచల్లడమే పనిగా పెట్టుకుంది అని మంత్రి రజిని విమర్శించారు. ఈ గొప్ప కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు అర్థం, పర్థంలేని విమర్శలు చేస్తున్నారని మం త్రి తెలిపారు. టిడిపికి ప్రతి అంశంలోనూ బురదజల్లడమే పని అని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలకు ప్రజలనుంచి పూర్తి మద్దతు ఉందని తెలిపారు. మరోసారి జగనన్నకే పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'లక్షకుపైగా ఉద్యోగావకాశాలు'

విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త :భారతీయుల పండుగ సీజన్ కోసం తన కార్యకలాపాల నెట్‌వర్క్‌లో ఒక లక్ష కన్నా ఎక్కువ సీజనల్ ఉద్యోగ అవకాశాలను సృష్టించామని ప్రకటించి, భారతదేశ వ్యాప్తంగా ముంబాయి, ఢిల్లీ, పూణే, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, చెన్నయ్ వంటి నగరాల్లో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు అందుబాటులోకి తెచ్చింది. కొత్త ఉద్యోగులు తమ విధుల్లో భాగంగా పిక్, ప్యాక్, షిప్పింగ్ మరియు వినియోగదారుల ఆర్డర్‌లను సురక్షితంగా, సమర్థవంతంగా బట్వాడా చేయటం జరుగుతుందన్నారు.

# రాళ్ల భూమిలో రతనాలు పండిస్తూ..

ఆసక్తిని జోడించారు. చెమట చిందించారు.. టెక్నాలజీని అంది పుచ్చుకొన్నారు.. వ్యవసాయ శాస్త్రవేత్తలు అబ్బురపడేలా.. మార్కెటింగ్ నిపుణులు ముక్కున వేలేసుకునేలా.. రాళ్ల భూమిలో రతనాలు పండిస్తున్నారీ మహిళా రైతులు. ఇప్పుడు వాళ్ల క్షేత్రాలు వ్యవసాయ శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు సందర్శన స్థలాలుగా మారిపోయాయి.



**దానిమ్మసాగుతో అద్భుతాలు...** ఉన్నత చదువులు చదివారు. మంచి ఉద్యోగాలు సాధించారు. అయినా నేలమ్మకు దూరం అయ్యామని అసంతృప్తి. ఉద్యోగాలు వదిలేసి దానిమ్మ సాగు మొదలు పెట్టారు. నాలుగేళ్లలోనే రూ. కోట్ల సంపదని సృష్టించారు. వారే ప్రకాశం జిల్లాకు చెందిన అక్కాచెల్లెళ్లు రామరాజు లక్ష్మీసుజాత, బద్దులూరి విజయలక్ష్మి. వ్యవసాయం పట్ల వాళ్ల నాన్నకు ఉన్న మక్కువే వీరికీ అబ్బింది. పెద్దమ్మాయి లక్ష్మీ సుజాత ఐదేళ్లక్రితం తాళ్లూరు మండలంలో 25 ఎకరాలు కొన్నారు. మహారాష్ట్ర నుంచి భగవాన్ రకం దానిమ్మ మొక్కలు తెచ్చి నాటారు. చెల్లెలు విజయలక్ష్మినీ భాగస్వామురాలిని చేశారు. ఇద్దరూ రేయింబవళ్లూ శ్రమపడ్డారు. ఆ కష్టం ఫలించి తొలుత 20 టన్నుల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది 120 నుంచి 150 టన్నుల వరకు దిగుబడి వస్తుందట. వీటితో కోటిన్నర వరకూ వ్యాపారం జరుగుతుందని అంటున్నారు. చెన్నై, హైదరాబాదులకు వీటిని ఎగుమతి చేస్తున్నారు. 30 మంది మహిళలకు ఉపాధీ కల్పిస్తున్నారు. 'ప్యాసెంట్ ఆగ్రో' సంస్థను ప్రారంభించి ఇతర రైతులకు దానిమ్మ సాగులో మెలకువలు అందిస్తున్నాం. త్వరలో కావ్య ఆగ్రో పేరుతో దానిమ్మ స్నాక్‌ప్యాక్, జ్యూస్, జామ్ లాంటి ఉత్పత్తులను తీసుకురానున్నాం' అంటున్నారీ సోదరీమణులు.



**500 ఎకరాల్లో సాగు....** చిన్నప్పుడు నాన్నతో పాటు పొలానికి వెళ్లిన అనుభవం ఆమెను పెద్దయ్యాక సాగు వైపు మళ్లేలా చేసింది. వరంగల్ జిల్లాకు చెందిన సీతామహాలక్ష్మి వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. భర్త సత్యనారాయణ పోలీస్ శాఖలో చేసేవారు. రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. భర్త ఉన్నప్పుడు ఆయన ప్రోత్సాహంతో సొంత భూమితో పాటు కొంత కౌలు తీసుకుని మొత్తం 500 ఎకరాల్లో సాగు చేసి 2000 మందికి ఉపాధి కల్పించారు. ప్రభుత్వం నుంచి ఉత్తమ రైతు అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం 60 ఎకరాల్లో వ్యవసాయం చేస్తూ సువారు 150 మందికి ఉపాధి కల్పిస్తున్నారు వరి, పత్తి, వేరుసెనగ, కూరగాయలు, మునగ, మామిడి తోటలు లాంటివి పండిస్తున్నారు. కొవిడ్ సమయంలో అనాథలు, శరణార్థులకు అన్నదానం చేసేవారు. స్థానికంగా ఉచిత వైద్య సేవలూ అందిస్తు న్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహా మరెన్నో సంస్థల నుంచి పురస్కారాలనీ అందుకున్నారు. సీతమహాలక్ష్మి ఇద్దరు కుమారులూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 'అమ్మా నాన్న' సేవా సొసైటీ ప్రారంభించి వృద్ధులు, అనాథల కోసం సేవా కార్యక్రమాలూ చేపడుతున్నారు.

**సొంతగా నేర్చుకుని ..** సుజాత భర్త కోటేశ్వరరావు మెరైన్ ఇంజనీర్‌గా తమిళనాడులో పనిచేయడంతో ఆమె కుటుంబంతో చెన్నైలో నివాసముండే వారు. అక్కడ అన్నీబాగున్నా భోజనం బాగుండేది కాదు. పంట లోనే ఏదో తేడా ఉందని పించింది. చివరికి ఓ రోజు తానే సొంతంగా ఆహారం పండించాలని ఆలోచన చేశారు. సొంతూరు ఒంబోలుకు మకాం మార్చి.. పాలేకర్ విధానా లను అధ్యయనం చేశారు. బి.ఎ. చదివిన ఆమె పుస్తకాలు, యూట్యూబ్ వీడియోల తో సాగు గురించి తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లా కొనమెట్ల మండలం పెదారకట్ల సమీపంలో 35 ఎకరాలు కొని, 15 ఎకరాలు కౌలు తీసుకొని మొత్తం 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. మునగ, సీతాఫలం, బొప్పాయి, ఉసిరి, దానిమ్మ, జామ, నేరేడు వేసి అంతరపంట లుగా నువ్వులు బొబ్బర్లు, మినుము, పెసర సాగు చేశారు. అరికలు, సామలు, జొన్నలు, రాగులు వంటి 15 రకాల పంటలతో నిత్యం ఆదాయం ఉండేలా జాగ్రత్త పడ్డారు. మినీ వాతావరణ కేంద్రా ఏర్పాటు చేసుకుని, రిమోట్ సెన్సింగ్ ద్వారా మొక్క, మట్టి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటున్నారు. 'విశ్వమాత ఫామ్స్' పేరుతో వెబ్‌సైట్‌నూ వాట్సప్ గ్రూప్‌నీ ఏర్పాటు చేసుకున్నారు. వీటి ద్వారా నాణ్యమైన పసుపు, కారం, పప్పులు, చిరుధాన్యాలు, నూనెలు, పచ్చళ్ల వంటివి విక్రయిస్తున్నారు సుజాత. గత ఏడాది కేవలం చిరుధాన్యాలు, అంతరపంటల ద్వారా ఆమెకు వచ్చిన ఆదాయమే రూ.23 లక్షలు!





**పరుగు మందులేని పంటతో...** హైమావతి భర్త బోసుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో మొదట్లో రసాయన ఎరువులతోనే పంటలు పండించే వారు. వయసు కారణంగా వ్యవసాయాన్ని వదిలేద్దా మను కున్న తరుణంలో.. పూర్వీకుల మాదిరిగా రసాయ నాలు వాడకుండా, సహజ పద్ధతుల్లో నూనెగింజలు, పప్పు ధాన్యాలు, వరి పండించాలనే ఆలోచన చేశారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కిలారు రాజశేఖర్ కూడా ప్రోత్సహించ డంతో మంగళగూడెంలో 50 ఎకరాలు కొనుగోలు చేశారు. పినపాక నుంచి ఖమ్మం వచ్చి రాళ్లూరప్పలు, పెద్దపెద్ద చెట్లతో ఉన్న భూమిని సేంద్రియ పద్ధతిలో సాగు చేశారు. అందులో పెసర, మినుములు, కందులు, వేరుసెనగ, వరి వేశారు. పురుగు మందు లేకుండా జామ, ఆపిల్‌బేర్ పండ్లు సాగుచేశారు. ఆధునిక పద్ధతుల గురించి తెలుసుకోవ డానికి యూట్యూబ్ ని చక్కగా వినియెగించుకున్నారు హైమ. మెదక్, గుంటూరు, వైరాకృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచ నలూ పాటించారు. మహారాష్ట్ర నుంచి సూపర్‌గోల్డ్ సీతాఫలం, బంగ్లాదేశ్ నుంచి కశ్మీర్ రెడ్‌యాపిల్ బేర్, గుంటూరు పెద్దలంక నుంచి అలహాబాద్ సఫేదా, తైవాన్ జామ(పింక్) పండ్ల మొక్కలు, ఆరు రకాల్లో మామిడి మొక్కలు తెచ్చి సాగు చేస్తున్నారు. 300 మేకలు, గొర్రెలను, ఆవులను ❑

# జుట్టు శుభ్రత కోసం..



షాంపూతో తలస్నానం చేసేసి, కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య..జుట్టు శుభ్రపడిపోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...

**చుండ్రు మాయం...** గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది. రాలదుకూడా.

**పెరుగుదల మొదలిలా....**
జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్టిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితిలోకి వస్తాయి. జుట్టు కూడా పెరుగుతుంది. ❑

# స్టఫ్డ్ గులాబ్ జామ్



**కావల్సి నవి :** బ్రెడ్ స్లైసులు – ఆరు, కోవా – మూడు టేబుల్ స్పూన్లు, అన్ని రకాల డ్రైఫ్రూట్స్ పలుకులు రెండు టేబుల్ స్పూన్లు, చక్కెర– టేబుల్ స్పూను, యాలకుల పొడి – పావుచెంచా, నెయ్యి – వేయించడానికి సరిపడా,

**పాకం కోసం :** చక్కెర – కప్పు
నీళ్లు – అరకప్పు.

**తయారీ విధానం :** ముందుగా చక్కెర పాకం చేసి పెట్టుకోవాలి. ఇందుకోసం ఓ గిన్నెలో నీళ్లు, చక్కెర తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. తీగపాకం వచ్చాక పోయిమీద నుంచి దింపేయాలి. ఇప్పుడు బ్రెడ్ స్లైసుల అంచుల్ని తీసేసి ఒక్కోదానిపై కొద్ది నీళ్లు చల్లి అప్పడాల క్రరత వత్తినట్లు చేసి ఓ పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో కోవా, డ్రైఫ్రైట్స్ పలుకులు, చక్కెర, యాలకులపొడి తీసుకుని చెంచా నీళ్ల చల్లి పిండిలా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. ఒక ఉండను తీసుకుని బ్రెడ్‌స్లైసు మధ్యలో ఉంచి అంచుల్ని మూసేయాలి. ఆ తరవాత ఉండ వచ్చేలా చేత్తో గట్టిగా నొక్కినట్లు చేసుకోవాలి. అప్పుడే డ్రైఫ్రూట్స్ మిశ్రమం ఇవతలకు రాకుండా ఉంటుంది ఇలా మిగిన స్లైసుల్నీ ఇలానే చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేడిచేసి ఒక్కో ఉండను వేయించి తీసుకోవాలి. కొద్దిగా వేడి చల్లారాక చక్కె పాకంలో వేసి ఐదు నిమిషాలయ్యాక తీసేయాలి. నోట్లో వేసుకోగానే కరిగిపోయే స్టఫ్డ్ గులాబ్‌జామ్‌లు సిద్ధం.❑

# అందమైన వెలుగుల కుండీలు



మొక్కలు ప్రతి ఇంటిలోనూ అలంకరణలో భాగమవుతున్నాయి. దీనికి మరింత అందం ఎందుకు పెంచకూడదు? ఇదే ఆలోచన వచ్చినట్టుంది తయారీదారులకు! కుండీలకు లైట్లను జత చేశారు. మొక్కలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమరుస్తున్నారు! సోలార్‌ని కొన్నయితే.. బ్యాటరీతో నడిచేవి కొన్ని. రాత్రియ్యేసరికి గార్డెన్, వసారా వెలుగులతో నిండి, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా మార్చేస్తాయి. భిన్న ఆకారాలు, రంగుల వెలుగుల్లో దొరుకుతున్నాయి. నచ్చినవి ఎందుకోవడమే తరువాయి.















**చెలి చిట్కా**

క్యాబేజీ ఉడికేట ప్పుడు వచ్చే వాసననచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑



# పరీక్షలు చేయించుకుని మందులు వాడండి !

వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** ఉదయం నిద్రలేవగానే నాకు తలనొప్పి ప్రారంభం అవుతుంది. వికారంగా ఉండటంతో పాటు వాంతికి వచ్చేలా అనిపిస్తుంది. నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. పలువురు స్నేహితుల సలహాలు తీసుకుని, వారు చెప్పిన చిట్కాలు పాటించాను అయినా ఎలాంటి మార్పురాలేదు. కొందరు నిద్రలేవగానే గోరువెచ్చటి నీటిలో తేనె, నిమ్మ రసం కలుపుకుని తాగమన్నారు. అది తాగిన తరువాత కొద్దిసేపు తగ్గినట్టు అనిపించినా షరా మామూలుగానే ఉంటుంది. సహజంగా గర్భం దాల్చిన రోజుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. నాకు ఇప్పుడు 45 ఏళ్ళు. ఐదేళ్ళ క్రితమే గర్భసంచి తీసేశారు. కాబట్టి అలాంటి సమస్య లేదు. కొంతమంది రోజు ఉదయమే వాకింగ్ చేస్తే తగ్గి పోతుందని చెప్పారు. నాకు ఉదయం లేచి ఇంటి పనులు చేయడానికే సమయం సరిపోదు. భర్తను ఆఫీసుకు, ఇద్దరు పిల్లలను కాలేజికి పంపేవరకు తీరికే ఉండదు. సాయంత్రం వాకింగ్ వెళ్లాలన్నా వీలుపడటం లేదు. ఇటీవల ఒక వాస్తు నిపుణుని తీసుకొచ్చి చూపించాము. నైరుతిలో దోషం ఉందని చెప్పారు. ఇది అద్దె ఇల్లు కాబట్టి మరొక ఇంటిలోకి మారమని చెప్పారు. వాస్తు ఎలా ఉన్నా మా ఇంటికి గాలి, వెలుతురు సక్రమంగా రాదు. వంటగదిలో వెలువడే వాయువులు కూడ బయటికి పోయే అవకాశం లేదు ఈ మధ్యనే ఎగ్జార్ట్స్ ఫ్యాన్ బిగించాము. ఇదిలా ఉండగా మాకు కొన్ని ఇంటి సమస్యలు ఉన్నాయి. మా అత్తమామ సహకరించరు. కొద్ది ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయి. మా వారు ఏదీ పట్టించుకోరు దీనివల్ల మనసుకు కొద్ది కష్టంగా ఉంటుంది. ఇటీవల ఒక డాక్టరును కలిస్తే ఒత్తిడి తగ్గించుకోమని సలహాఇచ్చారు. తలనొప్పి ఎక్కువగా ఉంటే వేసుకోవడానికి మాత్రలు ఇచ్చారు. అలాగే మల్టీవిటమిన్ మాత్రలు రోజు వేసుకోనున్నారు. పది రోజుల నుంచి మాత్రలు వాడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. తలనొప్పికి మాత్రమే వేసుకుంటే ఆ పూట తగ్గుతుంది. మళ్లీ సాయంత్రం వస్తున్నది. హోమియో మందులు వేసుకుంటే మంచిదని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. అయితే అవి దీర్ఘకాలం వాడవలసి ఉంటుందని అంటున్నారు కొందరు. ఆయుర్వేధ వైద్యం మంచిదని సలహా ఇస్తున్నారు. రోజు యోగ ప్రాణాయామాలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని కొందరు చెప్పారు. అసలు నా సమస్య ఏమిటి సరైన పరిష్కారమార్గం ఏది అన్నది అర్థం కావడం లేదు. వ్యాధి వచ్చినవారు వెర్రివారు ఒకటే అన్నట్టు ఉంది నా పరిస్థితి. ఈ దశలో నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి. **- ఒక సోదరి, కావలి**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. సహజంగా మీరు చెప్పే లక్షణాలు గర్భం దాల్చిన కొత్తలో కనిపిస్తాయి. దీనినే వికారం అంటుంటారు. ఇది తగ్గడానికి పుల్లని పండ్లు తినమంటుంటారు. అలాగే తినాలి అనిపిస్తుంటుంది. పాతకాలం సినిమాలలో గర్భం దాల్చింది అని చెప్పడానికి వాంతులు అయినట్టు చూపేవారు. పుల్లమామిడి కాయ తింటున్నట్టు చూపించేవారు. ఒక్కోసారి వ్యంగ్యం పండించడానికి వాంతులను చూపించి అవి గర్భం దాల్చిన వాంతులుకావు అజీర్తి వాంతులు లేదా మరో రకం అంటూ ఉంటారు. ఇవి పైకి నటనలా కనిపించినప్పటికి అందులో కొంత శాస్త్రీయత కూడా ఉంది. గర్భం దాల్చిన సమయంలో హార్మోన్లలో మార్పులు వస్తాయి. బరువు, బిపిలో తేడాలు వస్తాయి. శరీరంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. భయం, ఆందోళన, ఒత్తిడి తలెత్తుతుంది. నీరసం అలసట ఆవహిస్తాయి. దీనివల్ల తలనొప్పి, వికారం వాంతులు, అలసట, నీరసం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గర్భం దాల్చక పోయినా హార్మోన్లలో మార్పులు లేదా అసమతుల్యత ఏర్పడే స్థితి వస్తుంది. మీరు గర్భసంచి తొలగించుకున్నా అని చెప్పారు. దీనివల్ల కూడ హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. తరువాత, రక్తపోటు మధుమేహం, లివర్ సమస్యలు, అజీర్తి, ఆహారలోపం లాంటి పలు సమస్యలవల్ల మీరు చెప్పిన కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అలాగే భయం, ఆందోళన, మానసిక ఒత్తిడి, దిగులువల్ల కూడ కొన్ని లక్షణాలు తలెత్తుతాయి. అలాగే శరీరంలో విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఇతర మినరల్స్ తగ్గడం వల్ల కూడా శారీరక సమస్యలు, ఉత్పన్నమయే అవకాశాలు ఉన్నాయి. ఇంటివాస్తు దోషం వల్ల సమస్యలు వస్తాయని చెప్పడం అశాస్త్రీయం అయినప్పటికి గాలి, వెలుతురు లేని ఇంటిలో కాలుష్యం పెరుగుతుంది. కాబట్టి మీ సమస్యలు పలు అంశాలు కారణంకావచ్చు. కాబట్టి వెంటనే మీరు డాక్టరును కలిసి అన్ని పరీక్షలు చేసుకుని తగిన చికిత్స ప్రారంభించండి. వీలైనంతవరకు ఇంటిలోకి గాలి. వెలుతురు వచ్చేలా, కిటికీలు, తలుపులు తెరచి పెట్టండి. వాకింగ్ వెళ్లే అవకాశం లేకుంటే ఉదయం లేదా సాయంత్రం వీలును బట్టి యోగ, ప్రాణాయామాలు చేయండి. సమతుల ఆహారం తీసుకోవడం చాల అవసరం. అవసరం విషయాలు పట్టించుకోవడం మానేయండి. లేదా వాటికి పరిష్కార మార్గాలు ఆలోచిం చండి. నిద్రలేమి లేకుండా జాగ్రత్తపడటం చాలమంచిది. వీలైతే వారంలో ఒకటి, రెండు సార్లు అయినా బయటకు వెళ్లి సరదాగా గడపడానికి ప్రయత్నం చేయండి. చక్కని చికిత్స అన్ని వైద్య విధానాలోను ఉంటుంది. కాబట్టి పరీక్షలు చేసుకుని సమస్య నిర్ధారించుకుని వైద్యం తీసుకోండి. ❑

# సాయి సర్వాంతర్యామి

ఆధ్యాత్మికం



**సాయిబాబా బోధ**నా పద్ధతే వేరుగా ఉంటుంది. ఒక్కొక్క భక్తునిది లేదా సందర్శకునిది ఒకొక్క మనస్తత్వం. సాయిని దర్శించే ఆ భక్తులు, సందర్శకులు వివిధ కోరికలతో వస్తుంటారు. సాయివారికి మేలు చేసి పంపేవారు. విషయం ఏమిటంటే ఆ భక్తుల పుర్వాపరాలు సాయి అడగరు. అంటే రోగం తెలుసుకోకుండానే వైద్యం చేసినట్లు. ఆయా సందర్భాలలో సాయి మాటలు వేరుగా ఉంటాయి. గుప్తే అనే ఒక వ్యక్తి జనవరి 14న 1912లో షిరిడీకి వచ్చాడు. సాయిని దర్శించటా నికి. ఏదైనా కోరిక ఉన్నదో లేదో తెలియదు. జనవరి 15న సాయి బాబా ద్వారాకామాయిలో ఒక పెద్ద కథను చెప్పారు. అందులో అనేక సంఘటనలు ఉన్నాయి. తలా తోక తెలియలేదు. అక్కడే ఉన్న కలెక్టరుకు, తరువాత తెలిసింది. అవన్నీ గుప్తే జీవితంలో జరిగిన సంఘటనలే అని. యం.జి. ప్రధాన్ బొంబాయి నివాసి. ఆయన మొదటి సారిగా షిరిడీ వచ్చి సాయిని దర్శించుకుని ద్వారకామాయిలో కూర్చున్నాడు. అతని తోటలో పండిన రామా ఫలాలు, సీతా ఫలాలను సాయికి సమర్పించాడు. సాయి 'ఎవరీ తెలివి తక్కువ వాడు? కొడుకు పోయినందుకు బాధపడుతున్నాడు? చనిపోవటమంటే భూమిలో కలసి పోవటమే కదా! శరీరము ఎప్పటికైనా మట్టిలో కలిసిపోవలసిందే! దానికి దుఃఖించటమెందుకు?' అన్నారు. సాయి అక్కడున్న భక్తులతో ప్రధాన్ తోటలో ఏ ప్రదేశంలో ఎన్ని సీతాఫలం, రామాఫలం చెట్లు ఉన్నాయి, ఆతని కుమారుని మరణం, ఆతని దుఃఖం గురించి చెప్పాడు. ఇన్ని వివరాలు తెలియ చెప్పటానికి సాయి బొంబాయి వెళ్లలేదు. లేదా ఆ వివరాలన్నీ ప్రధాన్ సాయికి చెప్పలేదు. అసలు మొదట సారిగా షిరిడీకి వచ్చిన ప్రధాన్ నోరే తెరవలేదు. ఇవన్నీ సాయికి ఎలా తెలిసాయి? ఇదీ సాయి బోధనా పద్ధతి. కథలన్నీ కంచికి చేరతాయి. ప్రతి సందర్శకుని విషయాలన్నీ సాయికి తెలుస్తాయి. ఎందుకంటే సాయి సర్వాంతర్యామి. విపరించి గాథలను, బాధలను సాయికి చెప్పనక్కరలేదు. అంటే, సాయి మనలను చూస్తూనే ఉన్నాడు, చూస్తూనే ఉంటాడు అది తెలుసుకోవాలి అందరూ..



- యం.పి.సాయినాథ్

## 'వట్టిప్రోలు' ఉన్నత స్థానానికి చేరుకోవాలి

పొన్నూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో జరిగిన



కార్యక్రమంలో ఆకుల మాట్లాడుతూ వట్టిప్రోలు రంగారావు వైకాపా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో వట్టిప్రోలు ఆశించిన మేరకు పదవి ఆ భగవంతుడు కలుగజేయాలని కోరారు. కాపునాయకుడు ఆకుల రామమోహన్ మాట్లాడుతూ వట్టిప్రోలు రానున్న రోజుల్లో మరిన్ని వేడుకలు చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నట్లు చెప్పారు. వట్టిప్రోలు రంగారావు పలు సేవా కార యక్రమాల ద్వారా గుర్తింపు తెచ్చుకొన్నారన్నారు. ఈ సందర్భంగా వట్టిప్రోలు రంగారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమ్మద్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) దేవరకొండ గోపి, బొద్దులూరి రంగారావు, అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జెసి

పొన్నూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారి అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రాజకుమారి



మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు మెరుగైన, కార్పొరేట్ వైద్యం అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అర్హులైనవారు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షలు చేయించడంతోపాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించేందుకు వచ్చిన రాజకుమారికి వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపిపి భవనం పద్మలీల పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. రాజకుమారి వైద్య శిబిరంలో రోగులను పరామర్శించి ఇక్కడ అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు. వైద్య సిబ్బంది వైద్య సేవలు సక్రమంగా అందిస్తున్నారా?లేదా? అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, అమిరినేని సాంబశివరావు, రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## 'సంపూర్ణ విజ్ఞానాన్ని అందించడమే ధ్యేయం'

పొన్నూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో సంపూర్ణమైన విజ్ఞానాన్ని అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ చెప్పారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో



బుధవారం పాఠశాలల్లోని గ్రంథాలయాలకు వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. వీటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. మారిన పాఠ్య పుస్తకాలలోని పాఠాలకు అనుబంధంగా కొంత మంది కవులు వ్రాసిన పుస్తకాలు విద్యార్థులు చదువుకొనేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. టెక్స్ట్ పుస్తకాలలో వున్న పాఠాలకు సంబంధించి ఆయా రచయితలు వ్రాసిన ఇతర రచనలను కూడా విద్యార్థులకు పాఠశాల గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం ద్వారా అదనంగా విజ్ఞానాన్ని విద్యార్థులు అందుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు కూడా గ్రంథాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాసరెడ్డి, సిఆర్పీ దేవరపల్లి దాసు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నమ్ముకొన్న కార్యకర్తకు అండగా ఉంటాం: రావి

పొన్నూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: అధికారం వున్నా, లేకున్నా నమ్ముకొన్న కార్యకర్తలకు అండగా ఉండడమే నాయకుడి లక్షణమని, ఈ విషయంలో వెనుకడుగు వేసే ప్రశ్నేలేదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి మైలా హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ హుటాహుటిన సుద్దపల్లి గ్రామానికి వచ్చి, హనుమంతరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి



తెలుసుకొన్నారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అక్కడి నుంచి జిల్లా ప్రభుత్వాసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ తనకు అధికారం వున్నా, లేకున్నా తనను నమ్ముకొని, తన వెంట నడిచిన ప్రతి కార్యకర్త నాకు బంధువు, మిత్రుడు, ఆప్తుడుతో సమానమన్నారు. తనను నమ్ముకొన్న వారి కోసం ఎందాకైనా సిద్ధమేనన్నారు. మైలా హనుమంతరావు ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ సాయంత్రం 5గంటల ప్రాంతంలో చెందినట్లు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఎంపిటిసిగా పార్టీ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని చెప్పారు. రావి వెంట నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నిత్యావసరాల పంపిణీ సక్రమంగా ఉండాలి

పొన్నూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: పేద ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసరాలను సక్రమంగా పంపిణీ అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. నిడుబ్రోలులోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులకు ఏ విధంగా సరుకులను పంపిస్తున్నారు..? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు.తూకాలు సక్రమంగా ఉన్నాయా...లేదా..?అడిగి తెలుసుకొన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్‌కు వచ్చే సరుకు సరిగ్గా సీలు వేసి ఉన్నాయా..?లేదా..? అనేది పరిశీలించుకోవాలన్నారు. స్టాకుకు సీలు సరిగా లేకపోతే వెనక్కు పంపించాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అనంతరం



కట్టెంపూడి, వడ్డులతోడివారు సచివాలయాలను ఆమె సందర్శించి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పనిచేయాలని, ఎప్పటి అర్జీలను అప్పుడు పరిష్కరించే విధంగా శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామ విఆర్వోలు, గ్రామ సర్వే అధికారులు సమన్వయంతో పనిచేసి రీసర్వేని వేగవంతం చేయడంతోపాటు పక్కాగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ వెంట ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ కంటే భువనేశ్వరి తదితరులున్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

పొన్నూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుంచి బయటకు రావాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం అక్రమంగా కేసులో ఇరికించిందన్నారు. చంద్రబాబునాయుడికి పెట్టిన కేసు ముమ్మాటికి



అక్రమమేనన్నారు. సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బొబ్బాపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాద రావు, ఐంపూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తోటకూర నరేష్, సుబ్రహ్మణ్యం, రత్నకుమారి, శివమ్మ, బీరయ్య,తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం పోరాటం నేరం కాదు'

బాపట్లరూరల్,ఆక్టోబర్ 11,ప్రభాతవార్త : ప్రజా స్వామ్యంలో హక్కుల కోసం పోరాటం చేయడం నేరం కాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య అన్నారు. గత రెండు రోజులుగా తమ న్యాయమైన కోర్కెల



పరిష్కారం కోసం వెలుగు విఓఎలు చేస్తున్న ధర్నా కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే వారిని అణగదొక్కడం ప్రజా స్వామ్య లక్షణం కాదన్నారు. ప్రజా స్వామ్య దేశంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలకు ఓటు వేయడమే ప్రజాస్వామ్యం కాదని గెలిచిన ప్రతినిధులను సమస్యలు పరిష్కారించమని అడగడమే ప్రజా స్వామ్య మన్నారు. విఓఎల జోలికి వచ్చిన ప్రభుత్వాలు నామరూపాలు లేకుండా పోయాయన్నారు. అదే విధానాలు అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి కూడా రాబోయే రోజుల్లో అదే గతి పడుతుందన్నారు. అందువలన ప్రభుత్వం తక్షణమే మానిమేటర్ల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు విఓఎలు,ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 'బాలికలు తమహక్కుల పట్ల అవగాహన కల్గిఉండాలి'

బాపట్ల,ఆక్టోబర్ 11,ప్రభాతవార్త : బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కల్గిఉండాలని వాసవ్య మహిళా మండలి ప్రసిడెంట్ కె.విజయ అన్నారు.స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ బాలిక ధినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటర్నల్ కంప్లెంట్స్ కమిటి,ఉమెన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటి



అధ్వర్యంలో బుధవారం బాలికల ధినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వాసవ్య మహిళా మండలి ప్రసిడెంట్ కె.విజయ మాట్లాడుతూ బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కల్గి ఉండాలని,అడపిల్లల పట్ల వివక్షతకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అప్పడే అడ మగ మధ్య వ్యత్యాసాలు తొలగి పో తాయన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,సెక్రటరీ మానం నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామమోహన్‌రావు,గెల్లి దిలీఫ్‌కుమార్,జాయింట్ సెక్రటరీ కొమ్మినేని హారివర్మ ప్రసాద్,కోశాధికారి తాళ్లూరి రామకృష్ణారావు,కళాశాల ప్రిన్సిపల్ షేక్.నజీర్,ఉమెన్ ఎన్‌ఫోర్స్ మెంట్ కన్వీనర్‌వెంకట లక్ష్మి,లక్ష్మి లలిత,స్మృతి,రమాదేవి, సుబ్రమణ్యం, నాగమల్లేశ్వరా ావు,నిరంజన్‌బాబు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఓబిసి మహిళా శాతంపై స్పష్టత ఇవ్వాలి'

బాపట్లరూరల్,ఆక్టోబర్ 11,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లో ఓబిసి మహిళలకు ఎంత శాతం కేటాయిస్తున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం రా ష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అన్నారు. చీల్‌రోడ్డులోని ఒక ప్రవేటు పాఠశాల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు సముచిత స్థానం కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాష్ట్రంలో బిసి కుల జన గణన నిర్వహిస్తామని సిఎం జగన్ ప్రకటించి కమీషన్ ఏర్పాటు చేసి నేటికి కార్యాచరణ కొనసాగించక పోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ప్రతి 50 కుటుంబాలకు వాలంటరీ వ్యవస్థ ఉన్నప్పుడు కుల



జన గణన చేయడం చాలా సులభతరం అన్నారు. ఇటివల బీహార్‌లో కుల జన గణన చేసి బిసిల లెక్కలను ప్రకటించడం అభినందనీయమన్నారు. అధిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ ప్రకటించాలన్నారు. బిసిల లెక్కలు తెలిస్తే దమాషా లెక్కల ప్రకారం బిసిలకు అతిక శాతం సీట్లు వస్తాయనే బయంతోనే కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాలు కుల జన గణన ప్రక్రియను పక్కన పెడుతున్నారన్నారు. మహిళా రిజర్వేషన్‌లో బీసి మహిళల వాటా చెప్పకుంటే త్వరలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధించాలన్నా బీసి ఓట్లే కీలకమన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిదిలో మూడు అసెంబ్లీ సీట్లుబీసిలకు కేటాయించాలన్నారు. త్వరలో బస్సు యాత్ర ద్వార రాష్ట్రంలో బిసిలను చైతన్యం పరిచే విధంగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్,గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య,బిసి నాయకులు నటరాజన్,నాగూర్,యశ్వంత్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ లేదు, యువతకు ఉద్యోగ ఉపాధి లేదు

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదని, యువతరానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని వివరించే తీరులో వీధి నాటకాన్ని ప్రదర్శించి రాష్ట్ర పాలకుల తీరును నిరశిస్తూ బాబుతో మేము సైతం దీక్షను మండలంలోని అంగలకుదురు గ్రామంలో మహిళలు వినూత్నరీతిలో నిర్వహించారు. బుధవారం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు రిలే దీక్షలో పాల్గొనే క్రమంలో రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న విధానం, కల్తీ మద్యం సేవించి ప్రజలు తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్న పరిస్థితులను వివరించే విధంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకులతో పాటుగా గంజాయి కూడా ప్రతి ఒక్కరికి నిత్యఅవసరం చేస్తున్న పాలకుల అక్రమార్జన అంశాలను ఏకరువు పెట్టారు. ప్రదర్శనలో చెన్నుపాటి



తేజ, చాగంటి విజయ లక్ష్మి, మొవ్వా లక్ష్మి కోటేశ్వ రి, ఆచంట వజ్ర మ్మ, సూర్యదేవర పార్వ తి, సరోజిని, రాధిక, దుర్గా భవాని, వడ్లమూడి లక్ష్మి, అరుణ, పద్మ, ఐనం పూడి పార్వతి, దీక్షలో పాల్గొనగా డాక్టర్ వేమూరి శేషగిరిరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ దీక్షలో ఉన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. గ్రామ పార్టీ నాయకులు కనగాల శ్రీనివాసరావు, సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి విజయ, కరణం వెంకటేశ్వరరావు, ఉరిటి శ్రీను, అలపర్తి సుధాకర్, కొరివి శివ, వెలగపూడి సత్యనారాయణ, కొత్తపల్లి చౌదయ్య, తిరుమలేషు, కనగాల హరి, ప్రమోద్, చక్రధర్, జాస్తి సూర్య పాల్గొన్నారు.

## 30వ రోజుకు చేరుకున్న బాబుతో నేను సైతం .. రిలే దీక్షలు

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక బోసురోడ్డులోని స్వరాజ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బాబుతో నేను సైతం రిలే నిరాహార దీక్షలు బుధవారంకు 30వ రోజుకు చేరుకున్నాయి. పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ రిలే దీక్షలను ప్రారంభించారు. బోయపాటి అరుణ, కుదరవల్లి శ్రీనివాసరావు, అంచా రామ్‌చంద్, దాసరి సురేష్, గుత్తికొండ లక్ష్మీకాంతమ్మ, దొప్పలపూడి శ్రావణ్‌లు దీక్షలో పాల్గొన్నారు.

## కొల్లూరు పోలీస్ స్టేషన్లో ఎస్పీ తనిఖీలు

కొల్లూరు, అక్టోబరు 11, ప్రభాత వార్త : వార్షిక తనిఖీల్లో భాగంగా కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొల్లూరులో ఎక్కువగా ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలిస్తామన్నారు. స్టేషన్ హౌస్ అధికారి, సిబ్బంది పనితీరు కూడా ఎలా ఉందో పరిశీలిస్తామని అన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. అక్రమ మద్యం విక్రయాలపై పటిష్ట నిఘా ఉంచాన్నారు. మండలంలోని సచివాలయం మహిళ కానిస్టేబుల్స్‌తో మాట్లాడారు. తొలుత ఎస్పీ మొక్కలు నాటారు. ఈ వార్షిక తనిఖీలో రేపల్లె డిఎస్పీ టి.మురళీకృష్ణ, వేమూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ, హరికృష్ణ, కొల్లూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.రాజ్యలక్ష్మి, కొల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, సచివాలయ పోలీసులు పాల్గొన్నారు.

## 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల సంక్షేమంతో పాటుగా వారి ఆరోగ్య పరిస్థితులపై దృష్టిపెట్టిన క్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వెలుగు చూసిందని ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నియోజకవర్గంలోని, పట్టణంలోని ఓ



కార్యచరణగా కొనసాగిస్తున్న నేపథ్యంలో బుధవారం పట్టణ చెంచుపేటలోని కెఎస్ఎం హైస్కూల్ ప్రాంగణంలో 30,31,32,35 వార్డుల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శివకుమార్ సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఆ ప్రాంత స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ మంత్రి ఎక్కడ ఏం చేస్తున్నారు?;

### రైతుల పక్షాన ప్రశ్నించిన మాజీ మంత్రులు ఆలపాటి, ఆనందబాబు

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : కృష్ణా డెల్టా రైతాంగానికి ప్రస్తుత సీజన్‌లో అందాల్సిన సాగునీరు విడుదల చేయకుండా వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన లేని పాలకుల తీరు వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఇరిగేషన్‌శాఖ మంత్రి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని సకాలంలో సాగునీరు అవసరమైన మేరా అందించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని డెల్టా రైతాంగ పక్షాన మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబులు ఇరిగేషన్ శాఖ అధికారుల అసమర్థతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెనాలి, వేమూరు నియోజకవర్గాల పరిధిలో వరినాట్లు వేసుకున్న పొలాలకు సాగునీరు అందక నాట్లు



ఎండిపోతుండటంతో రైతాంగం బుధవారం కృష్ణా పశ్చిమ డెల్టా ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తక్షణమే పొలాలకు అవసరమైన సాగునీరు విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ అసమర్థ వైఖరిని ఎండగడుతూ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతాంగానికి మద్దతుగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబులు ఇరిగేషన్ కార్యాలయానికి చేరుకుని ప్రస్తుత నీటి యాజమాన్య విధానంపై చోటు చేసుకుంటున్న అవకతవకలను ప్రశ్నించారు. వచ్చే శుక్రవారం నాటికి 5వేల క్యూసెక్కులు, అనంతరం సోమవారం నాటికి మొత్తం 7వేల క్యూసెక్కులు నీరు డెల్టా రైతాంగానికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి వంగాసాంబిరెడ్డి, కేసన కోటేశ్వరరావు, అమృతరాజు, చినకోటిరెడ్డి, ఆళ్ళ వీరారెడ్డి, డేవిడ్, ఈశ్వర్‌లాల్, కంచర్ల ఏడుకొండలు, పసుపులేటి త్రిమూర్తి, బోయపాటి అరుణ, దివి అనిత, గిరిగణేష్, డాక్టర్ కనగాల మధుసూధనప్రసాద్, మైనేని మురళీకృష్ణ, పాలడుగు సురేంద్ర, చలపతిరావు, కావూరి చంద్రమోహన్, గుమ్మడి ప్రసాద్, రాహుల్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో 'బాబుతో నేను ఇంటింటి' ప్రచారం

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ స్థానిక 17వ వార్డులో బుధవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబునాయుడు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలను ఆ ప్రాంత ప్రజల దృష్టికి తీసుకువెళ్ళారు. అదే విధంగా రానున్న రోజుల్లో చంద్రబాబునాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం ద్వారా ప్రజల



భవిష్యత్‌కు గ్యారెంటీ లభిస్తుందని, చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో అందించనున్న సూపర్ 6పథకాల గురించి వివరించారు. కబేళా సెంటర్ నుండి హిందూ ముస్లిం రోడ్డు పరిధిలో ఈ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కౌన్సిలర్ అన్నం పిన్నారావు, కావేటి సామ్రాజ్యం, జొన్నాదుల సుబ్బారావు, కావేటి గోపి, గద్దం రాజ్‌కుమార్, కొరివి శ్రీను, కావేటి వేణు, పాశం రవి, వేణు, చాంద్‌బాషా, సయ్యద్ అబ్దుల్లా, కౌన్సిలర్ దివి అనిత, సత్యం, మహేష్, శాఖమూరి చిన్నా, మల్లవరపు విజయ్, అశోక్‌వర్ధన్, కోగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నందివెలుగులో నేడు భూసార పరీక్షా గ్రామ సభ

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : మండలంలోని నందివెలుగు గ్రామ సచివాలయ ప్రాంగణంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షా గ్రామ సభను ఈనెల 12వ తేదిన నిర్వహించనున్న నేపథ్యంలో సభకు జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులు పాల్గొని భూసార పరీక్ష గ్రామస్తుల ద్వారా మెరుగైన సమాచారం రైతులకు అందేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి జి.ప్రేమ్‌సాగర్ తెలిపారు. బుధవారం మండలంలోని మల్లెపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్రమంలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించిన నేపథ్యంలో నందివెలుగులో జరిగే కార్యక్రమం వివరించారు. పొలంబడి ద్వారా వ్యవసాయ రంగంలో శత్రు, మిత్రు పురుగుల ప్రాముఖ్యత గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వివిఎ లక్ష్మి, పొలంబడి రైతులు పాల్గొన్నారు.నామ తెగులు, తెల్ల తెగులు గుర్తించినట్లు, దీని నివారణకు

## ఆడ పిల్లలు విద్యాపరంగా, ఆర్థికంగా ఎదగాలి



పెదకూరపాడు, అక్టోబర్ 11 ప్రభాతవార్త : అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జెడ్పీహైస్కూల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమణ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్షత చూపరాదని, బాల్య వివాహాలు చేయరాదన్నారు. ఆడపిల్లల హక్కులను కాలరాయడం సమాజానికి శ్రేయస్కరం కాదని తెలిపారు. ఐక్యరాజ్యసమితి 2012 అక్టోబర్ 11 నుంచి అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఏర్పాటు చేసిందన్నారు. ఆడపిల్లను బ్రతకనిద్దాం ...చదవిద్దాం...ఎదగనిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణకు పటిష్ట చర్యలు

బెల్లంకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త : బెల్లంకొండ మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు బెల్లంకొండ ఎస్.ఐ. షేక్.అమీర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని మైనర్లకు బండ్లు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. బుధవారం మండల కేంద్రమైన బెల్లంకొండ నుంచి



బెల్లంకొండ అడ్డరోడ్డు వరకు గుంతలమయమైన రోడ్డుకు దగ్గరుండి స్వయంగా మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలు, వాహనచోదకులు వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించే వాహనాలు నడపాలన్నారు. ముఖ్యంగా అతివేగంతో కొంత మంది వాహనాలు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమన్నారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మండల పరిధిలో ఎవరైనా వాహన చట్టాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గుంతలమయమైన రోడ్డును దగ్గరుండి స్వయంగా మరమ్మత్తులు చేయించి మానవత్వం చాటుకున్న బెల్లంకొండ ఎస్.ఐ. అమీర్ పనితీరు పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్మీ సోల్జర్‌గా ఎంపికైన జడ్పీ విద్యార్థికి ఘన సన్మానం

పెదకూరపాడు, అక్టోబర్ 11 ప్రభాతవార్త : జెడ్పీ హైస్కూల్లో విద్యనభ్యసించిన విద్యార్థి నేడు బారతదేశాన్ని కాపాడే సోల్జర్‌గా ఎంపికవ్వడం ఆనందదాయకమని హెచ్ఎం రమణ అన్నారు. బుధవారం పేరేచర్ల రాము సోల్జర్‌గా ఆర్మీలో చేరిన సందర్భంగా రాముని హెచ్ఎం రమణ



అభినందించారు. 2019 టెన్త్ బ్యాచ్. రాము అతి తక్కువ కాలంలోనే ఒక మంచి నిర్ణయం తీసుకొని సోల్జర్‌గా జాయిన్ అయ్యాడని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని రమణ ఆకాంక్షించారు.

# అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ తెలిపిన 'కల్కి 2898 ఎడి 'టీం

ప్రభాస్, నాగ్ అశ్విన్, వైజయంతి మూవీస్ మ్యాసీవ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం కల్కి 2898 ఎడి' ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా యూనిట్ బి.అమితాబ్ బచ్చన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.. పోస్టర్‌లో అమితాబ్ బచ్చన్ ఒక గుహలో తన తన ముఖాన్ని గుడ్డతో కప్పి, చేతిలో కర్రతో నిలబడి ఉన్న సాధువుగా కన్పించారు. ఆయన కళ్లను చూడగలిగినప్పటికీ ఫెరోషయస్‌గా కన్పిస్తున్నారు.. బిగ్‌బి కీలకపాత్ర పోషిస్తున్న ఈచిత్రంలోకమల్‌హాసన్, దీపికా



పడుకొనే, దిశా పటానీ కూడ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్‌గ్లింప్స్ 2023 శాన్ డియాగో కామిక్-కాన్‌లో లాంచ్ చేశారు. ఫస్ట్‌గ్లింప్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా అద్భుత స్పందన వచ్చింది. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈచిత్రాన్ని 2024 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'హే బుజ్జి బంగారం...



పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల తొలిసారిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'ఆదికేశవ' చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రం పూర్తి ఫ్యామిలీ , యాక్షన్ ఎంటర్‌టైనర్.. తక్కువ సమయంలోనే వైవిధ్యమైన జోనర్‌లతో తనదైన ముద్ర వేసిన పంజా వైష్ణవ్ తేజ్ మొదటిసారి యాక్షన్ ఫిల్మ్‌లో నటిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడ విభిన్న చిత్రాలతో అలరిస్తోంది. .దీపావళితో ఆదికేశవ విజయవరంపరను కొనసాగించాలని చూస్తోంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదికేశవ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు..జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈపాటలో శ్రీలీల, పంజా వైష్ణవ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్‌లు కూ వైరల్‌గా మారి ప్రేక్షకుల మెప్పుపొందాయి.. ఇపుడు ఆదికేశవ చిత్రం యూనిట్ హేబుజ్జి.. బంగారం.. అనే మెలోడీ సాంగ్‌ను విడుదల చేసింది,. నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'జిగర్ తండ డబుల్ ఎక్స్' సాంగ్ ఈవెంట్

రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై యాక్షన్ డ్రామా జిగర్ తండ డబుల్ ఎక్స్... దీపావళికి రిలీజ్ కాబోతోంది.. వెర్సటైల్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్‌బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని కార్తికేయన్ నిర్మించారు. ఈచిత్రాన్ని మేకర్స్ తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. మంగళవారం ఈచిత్రం నుంచి కోరమీసం .అనే



పాటను హైదరాబాద్‌లో విడుదల చేశారు. లారెన్స్ మాట్లాడుతూ, మొదటి పార్ట్ తాను చేయాల్సింది. కానీ కుదరలేదన్నారు.. ఈచిత్రానికి కార్తీక్ సుబ్బరాజ్‌కు జాతీయ అవార్డు వచ్చిందన్నారు. కంటెంట్ ఉన్నపుడు సిఇమా అద్భుతంగా ఆడేస్తుందన్నారు. ఈ చిత్రానికి మేకప్ వాడలేదన్నారు. ఈ సినిమా కోసం ఓ ఊర్లో రోడ్డు, బ్రిడ్జి నిర్మించారు మా నిర్మాత.. ఆయన మంచి మనసు కోసమైనా ఈచిత్రం బాగా ఆడాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత కార్తికేయన్, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్, ఎస్‌జె సూర్య తదితరులు మాట్లాడారు.

# 'నీతోనే నేను' రెడీ



నీతోనే నేను చిత్రం చూసిన ప్రేక్షకులు మంచి సినిమా చూశామనే ఫీలింగ్‌తోహాలు నుంచి బయటకు వస్తారని నిర్మాత సుధాకర్‌రెడ్డిఅన్నారు. వికాస్ వశిష్ట హీరోగా మోక్ష కుషిత కళ్లపు హీరోయిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. నీతోనే నేను. అక్టోబర్ 13న రిలీజ్ అవుతున్న ప్రీలుక్ ఈవెంట్‌ను మెదక్‌లో నిర్వహించారు.. ఈ వేడుకలో యూనిట్ సభ్యులతోపాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. నిర్మాత మాట్లాడుతూ, కేవలం 33 రోజుల్లోనే సినిమా షూటింగ్‌నుపూర్తిచేశామన్నారు. టీచర్స్ మీద ఈ సినిమ చేస్తున్నారంటేని అని ఈ జర్నీలో నన్ను చాలా మంది అడిగారని, కానీ నా ఉపాధ్యాయులు మీద నా కథ మీద. నా టీమ్ మీద నా మీద నాకు ఉన్న నమ్మకంతో అడుగులు ముందుకు వేస్తూ వచ్చానని అన్నారు. అక్టోబర్ 13న రిలీజ్ అవుతుందన్నారు.




న్యూ ఫోటోషూట్ సంజన సంఘీ

# అందరికీ కనెక్ట్ అయ్యేలా..

శివ కంఠమనేని హీరోగా,మల్లి దర్శకత్వం వహించిన చిత్రం 'మధురపూడి గ్రామం అనే నేను'.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. క్యాథలిన్ గౌడ హీరోయిన్... ముప్పా వెంకయ్య చౌదరి సారథనయంలో జి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కెఎస్ శంకరరావు, ఆర్ వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. అక్టోబర్ 13న విడుదల కానుంది.. చిత్ర దర్శకుడు మల్లి మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే. .. ప్రతి మనిషికి ఒక ఆత్మ ఉంటుందఇ..అలాగే ఓ ఊరికి కూడ ఆత్మ ఉంటే ఎలా ఉంటుంది.. దాని కథ ఏంటి? అనేది సినిమాలో చూపించాం... తన కథను తాను చెప్పుకునే గ్రామం కనుకనే.. మధురపూడిగ్రామం అనేనేను.. అని టైటిల్ పెట్టిం.. ఒక డిఫరెంట్ స్క్రీన్‌ప్లే బేస్డ్ సినిమా చేద్దాం అనే ఊహాలోంచి పుట్టిన కథే ఇది.. చిన్నతనంలో ఒక స్టోరీ విన్నాను. ఓవ్యక్తి తలను పట్టుకెళ్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లాడని విన్నాను. ఆ విజువల్ నాకు ఎపుడూ గుర్తుకొస్తుంటుంది.. దాన్ని అల్లుకుని ఈ కథను రాసుకున్నాను. కానీ ఆ ఘటనకు ఈసినిమా కథకు ఎలాంటి సబంధం ఉండదు. ఇది ఒక ఊరిలో జరిగిన కథ కాబట్టి స్నేహం, పాలిటిక్స్, యాక్షన్, ఎమోన్ చాలా ఒక ఊరిలో ఏమైతే ఎగ్జయిటింగ్ అంశాలు ఉంటాయో అన్నిరకాల ఎమోషన్స్ ఉంటాయి.. అలాగే హీరో, హీరోయిన్లమధ్య మంచి లవ్ స్టోరీ ఉంటుంది. కొత్తవాళ్లు అయితే నేను అనుకున్నది అనుకున్నట్టు తీయగలనని భావించాను.. రా అండ్ రస్టిక్‌గా ఉండే ఈ కథకు కొత్త వాళ్లయితేనే బాగుంటుందని అన్పించింది. హీరోయిన్ క్యాథలిన్ గౌడ పూర్తిగా డీ గ్లామరస్ రోల్‌లో కన్పించింది. నేను అనుకున్న దానికంటే కూడ చాలా చక్కగా నటించింది. ఇక నిర్మాతలు అడిగినవన్నీ ఇచ్చి వారు ఈ సినిమాకు ఓ గ్రాండియర్ లుక్ తీసుకొచ్చారు.



# నా శయుశక్తులా ప్రయత్నించా...



బాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్ కత్రినాకైఫ్, యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో తొలి లేడీ స్పై ఆఫీసర్‌గా నటించారు.. వైఆర్‌ఎఫ్ బ్యానర్‌లోరూపొందిన టైగర్ ఫ్రాంచైజీలో సల్మాన్‌ఖాన్ పోషించిన టైగర్ పాత్రకు ధీటుగా ఉండప జోయా పాత్రలో కత్రినా అద్భుతంగా నటించారు. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు ఏక్ దా టైగర్, టైగర్ జిందా హై చిత్రాలు రూపొందితే,అందులో జోయా పాత్రలో కత్రినా నటించిన తీరుకుయావత్ సినీప్రపంచం ఆమెపై ప్రశంసలు కురిపించాయి.. ఆమె ఎంతో కష్టమైన యాక్షన్ సన్నివేశాల్లో అద్భుతంగా నటిస్తుందని ఈ చిత్రాలు రుజువు చేశాయి. ఈ టైగర్ ఫ్రాంచైజీలో జోయా పాత్రకు కత్రినా కైఫ్ తప్ప మరొకరు చేయలేరనేలా యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ ఆమెను ప్రశంసిస్తూ టైగర్ 3 చిత్రం నుంచి జోయా పాత్రలో నటిస్తున్న కత్రినా పోస్టర్‌ను నిర్మాతలు విడుదలచేశారు. కత్రినా మాట్లాడుతూ, ఈ పాత్రను నేను పోషించటం అనేది ఎంతో గర్వంగా ఫీలవుతున్నానని చెప్పారు. భయానికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగిపోయే జోయాక్యారెక్టర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఈ పాత్ర చాలెంజింగ్‌గా అన్పించిందని, ప్రతిసినిమా నాకొక పరీక్షగానే భావిస్తానని తెలిపింది... ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో శారీరకంగా, ఎక్కువ కష్టపడింది ఈసినిమాకే అన్నారు.. యాక్షన్ సన్నివేశాలు గొప్పగా ఉండాలని నా శాయశక్తులా కష్టపడ్డానని అన్నారు.కాగా టైగర్ 3 చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. మనీష్ శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళి కానుకగా ఈచిత్రం విడుదలకానుంది.

# హైదరాబాద్ చరిత్రను చెప్పేలా..

బాబీ సింహా, వేదిక, అనుష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకార్.. ఈచిత్రం నుంచి భారతి భారతిఉయ్యాలో.. అనే పటను రిలీ చేశారు. రానున్న దసరా పండగ సందర్భంగా ఈపాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది.. ఈ




క్రమంలో ఈవెంట్‌ను సీనియర్ పొలిటీషియన్, మాజీ మంత్రి డికెఅరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రజాకర్ టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. రజాకర్ చరిత్రనుచూపించేందుకు సినిమా తీశారని, ఈచిత్రంలో రజాకర్ గురించి అందరికీ తెలుస్తుందన్నారు. ఈచిత్రం పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, దర్శకుడు యాటా సత్యనారాయణ, అనసూయ భరద్వాజ్, అనుష్క త్రిపాఠి తదితరులు మాట్లాడారు.

# మంచి లాంచింగ్ ప్రాజెక్టు

**రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లోరాబోతున్న పాన్‌ఇండియా మూవీ 'టైగర్ నాగేశ్వరరావు'.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లు.. ఈనెల 20న ఈచిత్రం రాబోతున్న సందర్భంగా నూపుర్ సనన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు**

**'టైగర్ నాగేశ్వరరావు'లో మీ పాత్ర గురించి చెప్పండి?**

ఇందులో నా పాత్ర పేరు సార.. తను మార్వాడీ అమ్మాయి.. తనది సోల్‌ఫుల్ క్యారెక్టర్,. తను ఎవరినైనా ప్రేమిస్తే వారి కోసం ఏదైనా చేసే అమ్మాయి.. ఇది నా మొదటి సినిమా.. నా పాత్ర కమర్షియల్‌గా ఉంటూనే పెర్ఫామెన్స్ కూడ స్కోప్ ఉన్న పాత్ర..మొదటి సినిమాకే ఇలాంటి ఛాలెంజింగ్ పాత్ర దొరకటం ఆనందంగా ఉంది..



**ఈసినిమాతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.. ఈసినిమా చేయటానికి ఆకర్షించిన అంశా లేంటి?**

మొదటిది.. రవితేజగారు.. ఆయన సినిమాలో చేయటం అదృష్టంగా భావిస్తు న్నాను.. .రెండోది. అభిషేక్ అగర్వాల్ ప్రొడక్షన్. ఇప్పటికే కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్‌ఇండియా విజయాలు ఇచ్చారు.. ఇది నాకు మంచి లాంచింగ్ ప్రాజెక్టు అవుతుందని భావిం చాను.. అలాగే దర్శకుడు వంశీ గారు.. ఈ పాత్ర కోసం దాదాపు 200 మందిని ఆడిషన్స్ చేశారని తెలిసింది.. ఈ పాత్రకు నేను యాప్ట్‌గా ఉంటానని, ఆయన బిలీవ్ చేయటం నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది..

**ఇది పీరియడ్ సినిమా కదా.. ఈ పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

దర్శకుడు వంశీగారు ఈ కథపై దాదాపు మూడేళ్లు రీసెర్చ్ చేశారు.. ఏ పాత్ర ఎలా ఉండాలో ఆయనకి చాలా క్లారిటీ ఉంది.. హీరోయిన్ హెయిర్ బ్యాండ్ ఎలా ఉండాలో కూడ క్లియర్‌గా రాసుకున్నారు. ఆయన చెప్పినట్టుగా నటించాను.

**రవితేజ సినిమాలు చూశారా? ఆయనతోవర్క్ చేయటం ఎలా అన్పించింది?**

దాదాపు అన్ని సినిమాలు చూశాను.. రవితేజగారు ఒరిజినల్ విక్రమ్ రాథోడ్.. ఆయన యాక్టింగ్ అమేజింగ్,,. ఆయన కామిక్ టైమింగ్ అద్భుతంగా ఉంటుంది.. మాస్ మహారాజా టైటిల్ ఆయనకు యాప్ట్.. ఆయనతో వర్క్ చాలా ఆనందంఆ ఉంది.. షూటింగ్‌లో చాలా సపోర్ట్‌చేశారు..

**కృతిసనన్ నుంచి ఎలాంటి సలహాలు తీసుకున్నారు?**

తన జర్నీ కూడ తెలుగు నుంచి స్టార్ట్ అయ్యింది. మా ఇద్దరి అభిరుచులు వేరుగా ఉంటాయి.. తను నాకు ఇచ్చిన ఒకే ఒక సలహా.. నువ్వు నీలా ఉండు.అని చెప్పింది.. నేనఉ కూడ అదే ఫాలో అవుతాను.

**మీకు ఇష్టమైన హీరోయిన్స్,హీరోలు ఎవరు?**

సాయిపల్లవి అంటే చాలా ఇష్టం.. ఫిదా చూసిఫిదా అయిపోయాను..అలాగే అనుష్క శెట్టి, కీర్తి సురేష్ కూడా ఇష్టం. టాలీవుడ్‌లో నానిగారంటే ఇష్టం... అలాగే రామ్ పోతినేని, విశ్వక్‌సేన్ కూడ ఇష్టం.

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

అన్ని రకాల పఆత్రలు చేయాలని ఉంది.. అలాగే ఒక బలమైన ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయాలని ఉంది. ప్రస్తుతం నవాజుద్దీన్ సిద్ధిఖ్‌తో ఓసినిమా చేస్తున్నాను.

# 'లింగొచ్చా' ఫిదా సాంగ్‌కు స్పందన

టాలీవుడ్‌లో తక్కువ టైంలో నటుడిఆ చాలా మంచి పేరు సంపాదించిన కార్తీక్ రత్నం హీరోగా, స్టన్నింగ్ బ్యూటీ సుప్యర్థ సింగ్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న చిత్రం లింగొచ్చా.. ఆనంద్ బడాని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీకాల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో యాదగిరి రాజు నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 27న విడులద కానుంది.. ఈచిత్రాన్ని జె.నీలిమ




సమర్పిస్తున్నారు. మల్లేష్ కంజర్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంఆ సోహెల్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఈచిత్రం అక్టోబర్ 28న రిలీజ్ కానుందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ ఈచిత్రం చాలా మంచిగా వచ్చిందన్నారు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నివిధాలుగా సహకరించారని అన్నారు. హీరో కార్తీక్ రత్నం మాట్లాడుతూ, ఈచిత్రం మంచి సక్సెస్ అవుతుందన్నారు. ఇపుడు రిలీజైన సాంగ్ ఫిదా కూడ మంచి ఆదరణ పొందుతోందని తెలిపారు.

# బాలయ్యగారి కష్టం కన్పిస్తుంది..

**నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్‌స్క్రీన్ బ్యానర్‌లోరూపొందుతున్న భారీ చిత్రం భగవంత్ కేసరి.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. శ్రీలీల కీలక పాత్రలోకన్పించనుంది.. ఈచిత్రం దసరా కానుకగా ఈనెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ అందించిన ఫైట్‌మాస్టర్ వెంకట్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.**


దర్శకుడు అనిల్‌గారు ఈ కథను రాయటం మొదలుపెట్టినపుడే బాలకృష్ణగారిని కొత్తగా చూపించాలని అనుకున్నారు.. నాకు చెప్పినపుడు కూడ ముందు సినిమాలకీ దీనఇకి తేడా ఉండాలని చెప్పారు.. ఆయన్ని కొత్తగా చూపించాలని ఆయన మనసులో బలంగా ఉంది.. భగవంత్ కేసరి ఫస్టహాఫ్‌లో ఒక స్టైల్ యాక్షన్, సెకండాఫ్‌లో మరోస్టైల్ యాక్షన్



ఉంటుంది. బాలయ్యగారి స్పీడ్‌ను పట్టుకుని హాలీ వుడ్ స్టైల్‌లో చాలా నేచురల్‌గా యాక్షన్‌ను డిజైన్ చేయటం జరిగింది. అనిల్ గారు ఈ నాచురల్ స్టైల్‌ని బలంగా నమ్మారు.. మేం కూడ దాన్ని అడాప్ట్ చేసుకుని బాలయ్యగారతో ఈసారి కొత్త స్టైల్ ఆఫ్ యాక్షన్‌కు ప్రయత్నించాం.. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకంఉంది. యాక్షన్ సీన్స్‌లో బాలయ్యగారి కష్టం కన్పిస్తుంది.. ఇందులో ఎక్కువ కట్స్‌ని ప్లాన్ చేసుకోలేదు. స్లో మోసన్ షాట్స్‌ను తగ్గించేశాం.. 23 ఫ్రేమ్స్‌లో ఆయన యాక్షన్ చేస్తే ఎలా ఉంటుందో దాన్నే చేశాం. దర్శకుడు అనిల్‌గారిదే కథ.. పాత్ర రాసుకున్నపుడే ఒక వెపన్ గురించి ఉంది.. తను ఫ్యాక్టరీలో పనిచేస్తారు. దీని కోనసం చాలా అద్భుతమైన సెట్ చేశారు. అక్కడ ఉన్న వాటితోనే ఒక ఆయుధం తయారు చేస్తారు. ఆ ఎపిసోడ్ టెర్రిఫిక్‌గా వచ్చింది. .. ఇందులో ఇంటర్వెల్‌కు ముందు వచ్చే సీక్వెన్స్ నెక్స్ట్‌లెవల్‌లో ఉంటుంది. బాలయ్య గారితో గతంలో కొన్ని చిత్రాలను చేశాను. ఆయన బాడీ లాంగ్వేజ్ మీద పట్టు దొరికంది.. ఆయనకు ఎలాంటి యాక్షన్ సీక్వెన్స్‌లు అయితే బావుంటుందో అవగాహన వచ్చింది. ఆయన వేగాన్ని అర్థం చేసుకోగలిగాం.. ఇవన్నీ ఈచిత్రానికి ప్లస్ అయ్యాయి.. నిర్మాతలు మాపై పూర్తి నమ్మకం ఉంచారు. ఎక్కడా రాజీపడలేదు. ప్రతి యాక్షన్‌కు సెట్ వేశాం..ఏడు అద్భుతమైన సెట్స్ ఉనానరయి..ఇందులోదాదాపు 8 యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. అన్నీ అద్భుతంగా వచ్చాయి.. నిర్మాతలు కావాల్సింది సమకూర్చారు. సినిమాను చాలా గ్రాండ్‌గా నిర్మించారు.. కొత్తగా చేస్తున్న చిత్రాల విషయానికొస్తే.. నా సామిరంగా., గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, అలాగే గోపీచంద్ గారు హర్ష గారి సినిమా చేస్తున్నా.

# కాంగ్రెస్ సమావేశంలో క్యాండీక్రష్ ఆడిన సిఎం ఫోటో షేర్ చేసి, బిజెపి విమర్శలు

**రాయ్‌పుర్, అక్టోబరు 11:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. కీలక సమావేశంలో ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తన ఫోన్‌లో క్యాండీక్రష్ ఆడుతున్న ఫోటోను షేర్ చేసిన బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది.



దీనికి బఘేల్ కూడా అంతే ఘాటుగా బదులిచ్చారు. అసలేం జరిగిందంటే.. రాయ్‌పుర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి బఘేల్ తన ఫోన్‌లో గేమ్ ఆడుతూ కనిపించిన ఓ ఫోటోను బిజెపి తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి సమావేశంలో బఘేల్ గేమ్ ఆడుతూ కనిపించడంతో బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. 'ఎంత ప్రయత్నించినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవదని సిఎం భూపేశ్ బఘేల్‌కు తెలుసు. అందుకే ఆయన రిలాక్స్ అవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం జరిగిన ఈ సమావేశంపై దృష్టిపెట్టే బదులు, క్యాండీక్రష్ ఆడుకోవడమే మేలని ఆయన భావించి ఉంటారు' అని బిజెపి ఎద్దేవా చేసింది. దీంతో ఈ ఫోటో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే బిజెపి విమర్శలకు సిఎం బఘేల్ స్పందించారు.' అంతకుముందు నేను బైక్ నడిపినప్పుడు, ఛత్తీస్‌గఢ్ సంప్రదాయ ఆటలను ఆడితే బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు సమావేశానికి ముందు నేను క్యాండీక్రష్ ఆడిన ఫోటోను షేర్ చేస్తూ విమర్శలు చేసింది. నిజం చెప్పాలంటే నా ఉనికే వారికి నచ్చట్లేదు. కానీ ఎవరు ఉండాలో? ఎవరు ఉండకూడదో నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే. నేను సంప్రదాయ ఆటలు ఆడుతూ క్యాండీక్రష్ కూడా నా ఫేవరెట్ గేమ్. ఇప్పటివరకు అన్ని లెవల్స్ దాటేశాను. ఇక ముందు కూడా ఇదే కొనసాగిస్తా. ఇక వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఛత్తీస్‌గఢ్ మొత్తానికీ తెలుసు' అని సిఎం బిజెపిని దుయ్యబట్టారు.

# ఇజ్రాయెల్ కఠిన నిర్ణయం 'నాక్ ఆన్ ది రూఫ్' విధానానికి మంగళం



జెరూసెలం, అక్టోబరు11: హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో అన్ని రెడ్‌లైన్స్ దాటేశారు. ఫలితంగా ఇప్పుడు ఇజ్రాయెల్ కూడాఎటువంటి దయాదాక్షిణ్యాలు దాడులు చేయాలని నిర్ణయించినట్లు ఈ క్రమంలోనే ఇన్నేళ్ల పాటించిన నాక్ ఆన్‌ది రూఫ్ విధానం అమలు ఆపేసినట్లు తెలుస్తోంది. గాజా పౌరులకు ఇది ప్రాణాంతకంగా మారనుంది. హమాస్ ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదనే పట్టుదలతో ఉన్న ఇజ్రాయెల్ దళాలు(ఐడీఎఫ్) కీలకమైన నాక్ ఆన్ ది రూఫ్ విధానానికి స్వస్తి చెప్పే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే గాజాలో భారీగా రక్తపాతం తప్పదు. దాదాపు పుష్కరకాలం క్రితం తీసుకువచ్చిన ఈ ఎత్తుగడతో గాజాలో చాలామంది పౌరులు ఇజ్రాయెల్ దాడుల కంటే ముందే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారు కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తమ మధ్య తిరుగుతూ తలదాచుకున్న హమాస్ మూకలు సృష్టించిన నరమేధం.. గాజావాసులకు ఇప్పుడు ప్రాణాంతకంగా మారింది. 2006లో ఓ సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్‌ను హమాస్ కిడ్నాప్ చేసింది. తర్వాత ఐడీఎఫ్ బలగాలు గాజాలో ఆ సొరంగం ఉన్న ఇంటిపై దాడిచేసి ముష్కరులను హతమార్చాయి. ఆ తర్వాత సొరంగాన్ని పూడ్చివేశాయి. వెంటనే హమాస్ కస్సం రాకెట్లను ఇజ్రాయెల్‌పై ప్రయోగించడం. దానికి జవాబుగా ఐడీఎఫ్ వైమానికి దాడులను చేయడం జరిగిపోయాయి. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు శాంతికోసం ఈజిప్ట్‌తో చర్చలు జరుపుతుండగానే.. ఐడీఎఫ్ బలగాలు హమాస్‌పై టార్గెట్ చేసుకోదగ్గ లక్ష్యాలను సేకరించడం ఇందులో హమాస్ సాయుధాలకు ఆశ్రయం ఇచ్చే కార్యాలయాలు, ఆయుధ కేంద్రాలు, కమాండ్ పోస్టులు, టన్నెల్స్‌ద్వారాలు, రాకెట్ లాంఛర్లు, ఇళ్ళు, పాఠశాలలు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు వంటివి ఉన్నాయి. ఆ తర్వాత ఆపరేషన్ క్వాస్ట్ లీడ్‌ను ప్రారంభించాయి. భారీ సంఖ్యలో ఫైటర్‌జెట్‌లు, హెలికాప్టర్ గన్‌షిప్‌లు విరుచుకు పడ్డాయి 170 లక్ష్యాలను భస్మీపటలం చేశాయి. కానీ ఈ దాడిలో 200 మంది గాజా వాసులు మరణించారు. దీంతో ఐరాస నిజనిర్ధారణ కమిటీ ఇజ్రాయెల్ యుద్ధనేరాలకు పాల్పడిందని ఆరోపించింది. కానీ ఈ ఆపరేషన్ సమయానికి ఇజ్రాయెల్ అంతర్గత సెక్యూరిటీ సంస్థ షిన్‌బెట్, ఐడీఎఫ్ కలిసి దాడులకు ముందు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించాయి. ఇందుకోసం గాజాలోని భవన యజమానుల ఫోన్ నంబర్లను అతి కష్టం మీద ఐడీఎఫ్ సంపాదించింది. టార్గెట్ భవనానికి చెందిన యజమానులకు ముందు ఫోన్ చేసి చెప్పాని నిర్ణయించుకున్నాయి. ఈ జాబితాను రెండుగా విభజించారు. ఉగ్రవాదులు, వారి సానుభూతిపరులు మాత్రమేనక్కిన టార్గెట్లపై ఎటువంటి హెచ్చరికలు లేకుండా దాడి చేయడం ఒకటికాగా, ఉగ్రవాదులు ఆయుధాలు దాచిన ఇళ్లు, భవనాలు, షాపులు, వైద్యశాలలు వంటి వాటికి ముందే ఫోన్‌చేసి మరో ఐదు నిమిషాల్లో బాంబింగ్ జరుగుతుందని తక్షణమే వెళ్లిపోవాలని అరబిక్ భాషలో హెచ్చరించడం మరోకటి ప్రజలు పారిపోయారని గుర్తించాకే బాంబులు జారవిడిచేవారు, ఈ బాంబులు జారవిడిచేందుకు ప్రత్యేక నిబంధలను ఐడీఎఫ్ పాటించింది. ఈ విధానం సామాన్య పౌరుల మరణాలను గణనీయంగా తగ్గించింది. కొన్నాళ్ల తర్వాత ఈ విధానాన్ని హమాస్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రజలు టార్గెట్ ఇళ్ల నుంచి పారిపోతే ఇజ్రాయెల్ వాటిని పేల్చేస్తుందని.. అదే పారిపోకుండా అక్కడే ఉంటే పేల్చదని గాజాలోని ఉగ్రవాలు భావించారు. ఓ ఆపరేషన్ సమయంలో ఇంటిని ఖాళీ చేయడానికి భవన యజమాని నిరాకరించాడు. పైగా డ్రోన్‌కు అసభ్య సంకేతాలు చూపించాడు. దీంతో నాడు ఆ ఇంటిపై దాడిని ఇజ్రాయెల్ ఆపేసింది. ఆ తర్వాత ఐడీఎఫ్ వ్యూహకర్తలు వార్నింగ్ షాట్స్ పద్ధతిని రూపొందించారు. ప్రజలకు హాని జరగకుండా ఆ రక్షిత భవనాన్ని ఖాళీ చేయించేందకు ప్రత్యేక తూటాలు కాల్చేవారు. అక్కడి నుంచి ప్రజలు పారిపోయాక భవంపై దాడిచేసేవారు. దాడుల గోప్యత దెబ్బతిన్నా ఇజ్రెయెల్ దీనిని పాటించింది. తాజాగా ఐడీఎఫ్ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ.. మిలటరీ, పౌర లక్ష్యాలను విభజించడం చాలా కష్టంగా మారిందన్నారు. హమాస్ దాడి తర్వాత ఐడీఎఫ్పునాక్ ఆన్ దిరూఫ్ విధానానికి స్వస్తి చెప్పిందనే వార్తలొచ్చాయి. దాడికి ముందు తమకు మెచ్చరికల అందలేదని గాజా పౌరులు చెబుతునాడ్రు. వీటిపై రిచర్డ్ హెక్టె స్పందిస్తూ ..ు హమాస్ కూడా నాక్ ఆన్ దిరూఫ్ పాటించలేదు కదా. వారు వచ్చి మా అంబులెన్స్‌పై గ్రనేడ్‌లు విసిరేటప్పుడు ముందస్తుగా చెప్పలేదే. ఇది యుద్ధం.. దీని ప్రమాణాలు భినననంగా ఉంటాయ్ను అని పేర్కొన్నారు. దీంతో ఈ సారి గాజాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంతర్జాతీయ పరిశీలకు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల హమాస్ నాయకులు ముందస్తు హెచ్చరికలుతో దాడులు చేయాలంటూ ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేయడం వెనుక కారణం ఇదే.

# రాజస్థాన్ ఎన్నికల తేదీ మార్పు : ఇసి కీలక నిర్ణయం

**జైపూర్, అక్టోబర్11:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల తేదీలో మార్పు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీలో మార్పు చేసింది. నవంబర్ 23న జరగాల్సిన పోలింగ్ తేదీని నవంబర్25కి మారుస్తూ బుధవారం మధ్యాహ్నం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాలకు అక్టోబర్9న కేంద్ర ఎన్నికల సంఘం (ఇ.సి) ఎలక్షన్ షెడ్యూల్‌ను ప్రకారం రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్23న (గురువారం) జరగాల్సి ఉంది. ఇదే రోజు అక్కడ దేవ్ ఉథాని ఏకాదశి. దాంతో ఆ రాష్ట్రంలో 50వేల కంటే ఎక్కువ వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాంతో మొత్తం 200 అసెంబ్లీ స్థానాలల్లో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజస్థానీలు దేవ్ ఉథాని ఏకాదశి రోజున వివాహాలు నిర్ణయించుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ తేదీని మార్చాలంటూ పలు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నుంచి ఈసీకి విజ్ఞప్తులు వచ్చాయి. అలాగే ఓటర్లు పోలింగ్‌కు దూరమయ్యే అవకాశలు ఉండొచ్చని. అందువల్ల పోలింగ్ ఏతదీ తేదీని మార్చాలంటూ మీడియా సంస్థల వేదికగా వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 25కి మార్పుచేస్తూ కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.




# 'పిండం గుండె చప్పుడు ఆపాలని' ఏ కోర్టు చెబుతుంది: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు11:** ఢిల్లీలోని ఓ గర్భవిచ్ఛిత్తి కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 26 వారాల గర్భస్థశిశువు బతికే అవకాశాలు బలంగా ఉన్నాయంటూ వైద్యబృందం ఇచ్చిన తాజా నివేదికపై సుప్రీం కోర్టు స్పందించింది. పిండం గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చేబుతుందని ప్రశ్నించింది. గతంలో గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వగా.. తాజాగా గర్భస్థ శిశువు బతికే అవకాశాలు వైద్యులు చెప్పడంతో సుప్రీం కోర్టు ఇలా వ్యాఖ్యానించింది. తన గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ ఇద్దరు పిల్లలున్న ఓ వివాహిత ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాను కుంగుబాటులో బాధప డుతున్నానని, మూడో చిన్నారిని పెంచేందుకు ఆర్థికంగా, మానసికంగా సిద్ధంగా లేనని పేర్కొన్నారు. వీటిని పరిగణలో తీసుకొని సుప్రీమ్ కోర్టు ఎయిమ్స్ వైద్యుల నివేదిక మేరకు అక్టోబర్ 9న అనుమతిచ్చింది. అయితే అప్పటికే 25 వారాలు దాటటంతో కేంద్రం సుప్రీ కోర్టును ఆశ్రయించిన క్రమంలో ఆ మహిళను పరిశీలించన వైద్యబృందం పిండం బతికి ఉండే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయంటూ తాజా నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం తాత్కాలికంగా వాయిదా వేయాలని అక్టోబర్10న ఎయిమ్స్ వైద్యులను ఆదేశించింది. ఈ కేసును జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఈబీవీ నాగరత్నంలతో కూడిన సుప్రీం ధర్మాసనానికి సిఫార్సు చేయగా, బుధవారం విచారణ చేపట్టింది. గర్భవిచ్ఛిత్తివల్ల మహిళలకు ఎటువంటి సమస్య ఉండదని వైద్య తొలుత ఇచ్చిన నివేదికను సుప్రీం ధర్మాసనం ప్రస్తావించింది. వైద్యులు ఇచ్చిన తాజా నివేదికపై అసహనం వ్యక్తం చేసింది. గర్భస్థ శిశువు బతికుండే అవకాలు ఉంటాయని అప్పుడే ఎందుకు చెప్పలేకపోయారు? అని ప్రభుత్వం తరఫు హాజరైన సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని ప్రశ్నించింది. జీవం ఉన్నగర్భస్థ శిశువు గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెప్తుంది. ఏ కోర్టు చేస్తుంది? నా విషయానికొస్తే నేనలా చేయను అని జస్టిస్ కోహ్లీ అభిప్రాయ పడ్డారు. తదుపరి ఆ మహిళా ఆమె భర్త తో మాట్లాడి తుది నిర్ణయాన్ని చెప్పాలని ఆ మహిళకు సూచించారు. అయినా ఆ మహిళ గర్భాన్ని కొనసాగించ డానికి నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. దీనిపై ద్విసభ్య ధర్మాసనంలోనూ ఏకాభిప్రాయం రాలేదు చివరకు ఈ కేసు విస్తృత ధర్మాసనానికి సిఫార్సు చేయాలని సీజేఐకి సూచించింది. సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించండం పట్ల జస్టిస్ నాగరత్న దర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒక దర్మాసనం నిర్ణయం తీసుకునేటప్పుడు ఎటువంటి విజ్ఞప్తి లేకుండా త్రిసభ్య ధర్మాసనంకు ఎలా అప్పీలు చేస్తారని ప్రశ్నించింది. కేంద్రప్రభుత్వమే ఇలా చేస్తే ప్రైవేటు పార్టీలు కూడా ఇదే అనుసరిస్తాయని కేంద్ర ప్రభత్వంపై వ్యాఖ్యానించింది. దేశంలో చట్టపరంగా సురక్షితంగా, 20 నుంచి 24 వారాల్లోపు గర్భస్రావం చేయించుకునే హక్కు ఉందని స్పష్టర్ట చేసింది.





# భారత్, కెనడా విదేశాంగ మంత్రుల రహస్య భేటీ!

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్, కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ అమెరికాలో రహస్యంగా సమావేశమైనట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో కొన్ని రోజుల కిందట వారిద్దరూ భేటీ అయ్యి సంక్షోభాన్ని నివారించడంపై చర్చించినట్లు బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. అయితే కెనడా లేదా భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ సమావేశాన్ని ధృవీకరించలేదు. కాగా, ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెన్సీల ప్రమేయంఉందని కెనడా ఆరోపించింది. ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంట్‌లో అన్నారు. అలాగే భారత్ సీనియర్ దౌత్యాధికారిని కెనడా నుంచి పంపించేశారు. ఈ ఆరోపణలను భారత్‌ఖండించింది. ప్రతిగా కెనడా దౌత్యాధికారిని భారత్ నుంచి బహిష్కరించింది. మరోవైపు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత దెబ్బతినడంతో కెనడా దౌత్యాధికారుల తరలింపుకు భారత్ ఇటీవల డెడ్‌లైన్ విధించింది. దీంతో సుమారు 30 మంది కెనడా దౌత్యవేత్తలను భారత్ నుంచి మలేషియా, సింగపూర్‌కు ఆ దేశం తరలించింది. ఈ పరిణామాల నేపథ్యంలో దౌత్య సంబంధాల పునరుద్ధరణలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలి అమెరికాలో సమావేశమైనట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసిందని బ్రిటన్ వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.



# వ్యవసాయ పరిశోధనా సంస్థకు స్వామినాథన్ పేరు సిఎం ఎంకె స్టాలిన్

**చెన్నై, సెప్టెంబర్11:** సెప్టెంబర్ 28న ఎం.ఎస్. స్వామినాథన్ చెన్నైలో కన్నుమూశారు. ఆయన ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరితవిప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌కు మరింత గౌరవం కల్పించేలా తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు అసెంబ్లీలో సీఎం ఎంకే స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తంజావూరులోని వ్యవసాయ కళాశాల పరిశోధనా సంస్థకు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ పేరు పెడుతున్నట్టు తెలిపారు. అలాగే, తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్లాంట్ ప్రొపగేషన్, జెనిటిక్స్ విభాగంల్లో టాపర్లుగా నిలిచిన వారిని సత్కరించేందుకు స్వామినాథన్ పేరిట అవార్డును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. తంజావూరులోని ఈచన్‌కోట్టైలో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌ను డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ అగ్రికల్చరల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌ట్యూట్‌గా మారుస్తామని ప్రకటించారు. పద్మవిభూషణ్, మెగసెసే అవార్డులతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవం పొంది స్వామినాథన్‌ను గౌరవించుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 1960వ దశకంలో దేశంలో హరిత విప్లవానికి స్వామినాథన్ చేసిన కృషిని స్టాల్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈయన చేసి పనిని ప్రశంసించారు. స్వామినాథన్ 1969లోనే వాతావరణ మార్పుల గురించి మాట్లాడారని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

# గాజాలోని భారతీయుల కోసం ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు


**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇజ్రాయెల్ సేనలుర హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజా వైపు దూసుకుపోతోంది. దాంతో గాజాలో ఉన్న భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అత్యవసర హెల్స్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నెలకొన్న భద్రతాపరిస్థితుల దృష్ట్యా పాలస్తీనాలోని భారతీయులు ఎవరైనా సరే తమకు అత్యవసర పరిస్థితి ఎదురైతే భారతదేశ ప్రతినిధి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చు. వారికి సహాయం చేయడానికి ఈ అత్యవసర హెల్ప్‌లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పాలస్తీనాలోని భారత రాయబార కార్యాలయం ట్విటర్‌లో ఒక ప్రకటనను పోస్టు చేసింది. ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి చేసిన నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రతీకార దాడిని ప్రారంభించింది. ముఖ్యంగా గాజాలో దాక్కున్న ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు యత్నిస్తోంది. యుద్ధం కారణంగా రెండు దేశాల్లో దాదాపు 3600 మంది మరణించారు. వేల మంది ప్రజలు గాయపడ్డారు. అత్యంతదారుణ స్థితిలో ఉన్న 1200 మృతదేహాలను ఇజ్రాయెల్ ఆర్మీ బృందాలు గుర్తించాయి. వాటిలో అధికశాతం ఆయుధ రహితులైన సామాన్యులవి కావడం గమనార్హం. తమ దేశంలోనూ రద్దీగా ఉండే పాలస్తీనియన్ ఎన్‌క్లేవ్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల కారణంగా 1,055 మంది మరణించినట్లు గాజా అధికారులు వెల్లడించారు. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడిలో గాజాలో వెయ్యికిపైగా భవనాలు నేలమట్టమైనట్లు సమాచారం. సుమారు 23 లక్షల మంది ప్రజలకు నీరు, ఆహారం, విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు తెలిసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే 2.6 లక్షల మంది గాజాను వీడారని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ వెల్లడించింది. ఇదిలా ఉండగా సామాన్య పౌరులు ఎన్‌క్లేవ్ నుంచి తప్పించుకోవడానికి వీలుగా మానవతా కారిడార్‌ను ఏర్పాటు చేయాలని యూరోపియన్ యూనియన్ పిలుపునిచ్చింది.

# మారియన్ బయోటెక్‌లో తయారీకి యుపి అనుమతి

**ఉజ్బెకిస్థాన్, అక్టోబరు 11:** ఉజ్బెకిస్థాన్‌లో 65 మంది చిన్నారుల ప్రాణాలు పోవడానికి కారణమైన భారత ఫార్మా కంపెనీ మారియన్ బయోటెక్ ఉదంతం గుర్తుండే ఉంటుంది. మారియన్ తయారు చేసిన దగ్గు మందులో హానికారకాలు అధిక పరిమాణంలో ఉన్నట్లు, వీటి కారణంగానే చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఉజ్బెకిస్థాన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ గతేడాది ప్రకటించడం విశేషం. ఈ పరిణామం తర్వాత మారియన్ బయోటెక్ ప్లాంట్‌లో తయారీ కార్యకలాపాలు నిలిపివేయాలంటూ యుపి ప్రభుత్వం ఆదేశించింది. ఈ యేడాది మార్చి నుంచి మారియన్ బయోటెక్ యుపి ప్లాంట్ మూతపడి ఉంది. డైఎథిలీన్ గ్లైకాల్, ఎథిలిన్ గ్లైకాల్ ఆమోదనీయం కానా స్థాయిల్లో ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. ఈ ఇంగ్రేడియంట్స్‌ను సాధారణంగా మనుషులకు సంబంధించి ఔషధాల్లో వినియోగించరు. మారియన్ తయారు చేసిన సిరప్‌లో కల్తీ ఉన్నట్లు భారత ప్రభుత్వం లేబరేటరీ పరీక్షల్లోనూ తేలినట్లు యుపి డ్రగ్ కంట్రోలర్ ఈ యేడాది మార్చిలో ప్రకటించారు. మరి ఇంతలో ఏమైందో తిరిగి అనుమతులు మంజూరు అయ్యాయి. మారియన్ తయారు చేసే ఇతర ఔషధాల్లో నాణ్యత లేదంటూ ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని, దీంతో మారియన్‌అప్పీల్‌ను పాక్షికంగా ఆమోదిస్తున్నట్లు డ్రగ్‌కంట్రోలర్ తెలిపారు.

# న్యూస్‌క్లిక్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ వార్తా పోర్టల్‌లో న్యూస్‌క్లిక్‌ పై దర్యాప్తు సంస్థల ఉచ్చు బిగుస్తోంది. ఈ సంస్థపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించిన సిబిఐ, న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ ఇల్లు, ఆఫీసులో బుధవారం సోదాలు చేపట్టింది. బుధవారం ఉదయం ప్రబీర్ నివాసానికి, కార్యాలయానికి చేసుకున్న సిబిఐ అధికారులు ఏకకాలంలో తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇటీవల ప్రబీర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయన్న ఆరోపణలపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు, ఇటీవల ప్రబీర్ నివాసం సహా ఆ సంస్థ కార్యాలయం, అందులో పనిచేసే సీనియర్ జర్నలిస్టు ఇళ్లల్లో విస్తృత సోదాలు చేపట్టాయి. అనంతరం ప్రబీర్‌ను, సంస్థ హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేశారు. వీరికి కోర్టు పోలీసు కస్టడీ విధించింది. భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు తమ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. హింస, వేర్పాటువాదం, మరే విధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తామెన్నడూ పాల్పడలేదని, తమ వార్తా కథనాల్ని చూసినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొంది.





# మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ దారుణ హత్య


**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న దేశంగా గుర్తింపు పొందిన పాకిస్థాన్ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. కరడుగట్టిన ఉగ్రవాది ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని హతమార్చారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్‌కోట్‌లో ఈ ఘటన సంభవించింది. ఆ ఉగ్రవాది పేరు షాహిద్ లతీఫ్. భారత్ విడుదల చేసిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టుల జాబితాలో అతని పేరుంది. 2016 జనవరిలో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి మాస్టర్ మైండ్ అతనే. ఆ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు అమరవీరులయ్యారు. అయిదు మంది ఉగ్రవాదులు హతం అయ్యారు. జమ్మూకశ్మీర్‌లోనూ అనేక అసాంఘిక కార్యకలాపాల్లో అతని ప్రమేయం ఉంది. పోలీసులు, భద్రత సిబ్బంది, జవాన్లపై దాడులను పాల్పడ్డాడు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం లతీఫ్‌ను మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా గుర్తించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ గతంలో ఓ ప్రకటన జారీ చేసింది. అవాంఛనీయ సంఘటన నిరోధక చట్టం కింద అతనిపై కేసులనూ నమోదు చేసింది ఎన్ఐఎ. అతణ్ని బంధించడానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు సాగించింది. డ్రగ్స్ సరఫరా కేసులో 1994లో జమ్మూలో నార్కొటిక్స్ అండ్ టెర్రరిజం నిరోధక విభాగం, లతీఫ్ పాకిస్థాన్‌లో జిహాదీ ఆర్మీలో చేరినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది అప్పట్లో. 1999లో ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం ఐసి 814ను ఉగ్రవాదులు హైజాక్ చేసి, ఆఫ్ఘనిస్థాన్‌లోని కాంద హార్‌కు తీసుకెళ్లిన ఉదంతం తెలిసింది. విమానం, ప్రయాణికులను విడిచిపెట్టడానికి ఉగ్రవాదులు డిమాండ్ చేసిన వారిలో షాహిద్ లతీఫ్ ఒకడు. ప్రస్తుతం సియాల్‌కోట్‌లో ఉంటోన్నాడు లతీఫ్. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని కాల్చి చంపారు. దీనిపై ప్రత్యేక కథనం వెలువడింది. షాహిద్ లతీఫ్ హత్యోదంతాన్ని స్థానిక మీడియా నిర్ధారించింది. ఎవరు చంపారనేది ఇంకా తెలియరావట్లేదని తెలిపింది. దీంతో జాతీయ దర్యాప్తు అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదానికి సంబంధించిన కేసుల్లో లతీఫ్ 1994 నవంబరులో జమ్మూకశ్మీర్‌లో అరెస్టయ్యాడు. 16యేళ్ల పాటు భారత జైల్లో శిక్ష అనుభవించిన అతడిని 2010లో వాఘా సరిహద్దు వద్ద పాకిస్థాన్‌కు అప్పగించారు. కాగా 199లో భారత విమానాన్ని హైజాక్ చేసి అఫ్ఘానిస్థాన్‌లోని కాందహార్‌కు తీసుకెళ్లిన ఘటనలో లతీఫ్ నిందితుడిగా ఉన్నాడు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ వేదికగా ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్న టాప్ కమాండర్ ఇలా దుండగుల కాల్పుల్లో మరణించడం ఈ యేడాది ఐదో ఘటన కావడం విశేషం.

# దేశంలో కరోనా తాజా కేసులు - 46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 26 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,020మంది కోలుకోగా 337 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,737కి చేరగా, 80,23,080మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,350కి చేరింది. అందులో 68,35,277మంది కోలుకున్నారు. 72, 043మంది మరణించారు.

# నాందేడ్ ఆసుపత్రిలో ఆగని మృత్యుఘోష.. ఎనిమిది రోజుల్లో 108 మరణాలు

**ముంబయి, అక్టోబరు11:** నాందేడ్ ఆసుపత్రిలో గత ఎనిమిది రోజుల్లో మరో 108 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆసుపత్రిలో వరుసగా రోగులుమరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల మృత్యుఘోష కొనసాగుతోంది. ఇటీవల ఈ ఆసుపత్రిలో కేవలం 48 గంటల వ్యవధిలోనే 31 మంది మృతి చెందడం తీవ్ర దూమారం రేపిన విషం తెలిసిందే. ఇప్పుడు గడిచిన ఎనిమిది రోజుల్లో ఈ హాస్పిటల్‌లో మరో 108 మరణాలు సంభవించాయి. గత 24 గంటల్లోనే 11 మంది రోగులు మరణించగా.. వీరిలో ఓ పసికందు కూడా ఉండటం విచారకరం. అక్టోబరు నెల ఆరంభంలో ఈ ఆసుపత్రిలో 24 గంటల్లో 24 మంది మరణించిన విషయం తెలిసిందే. వారిలో 12 మంది శిశువులున్నారు. అయితే ఔషధాల కొరత వైద్య సిబ్బంద నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రిలో రోగులు మృతిచెందుతున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. వీటిని ఆసుపత్రి యాజమాన్యం తీవ్రంగా ఖండిచింది. వారు అత్యంత విషయ మరిస్థితుల్లోనే తమ ఆసుపత్రికి వస్తున్నారని తెలిపింది.



వీరిలో కొందరు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఈ వరుస మరణాలపై తాజాగా ఆసుపరతి డీన్ శ్యామ్ వాకోడే మరోసారి స్పందిస్తూ ఔషధాల కొరత ఆఒపణలను తోసిపుచ్చారు. మా హాస్పిటల్‌లో ఔషధ నిల్వలు సరిపడా ఉన్నాయి. మేం మూడు నెలలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచుతా సిబ్బంది కూడా రోగులకు న్నివేళలా చికిత్స అందిస్తున్నారు. ఔషధాల కొరత కారణంగా ఏరోగీ ప్రాణాలు కోల్పోవట్లేదు. వారి ఆరోగ్యపరిస్థితి మించడంతోనే చనిపోతున్నారు. ఇక మరణించిన చిన్నారుల్లో కొంతమందికి పుట్టుకతో వచ్చిన ఆరోగ్యసమస్యలున్నాయ్ను అని తెలిపారు. నాందేడ్ ఆసుపత్రిలో నవజాత శిశువులు, రోగుల మృత్యువాత పడటం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
EXPRESSION OF INTEREST (EOI)
(Rc. No.335/2023/F7/PH/CVO, Dt.09.10.2023)
1. Name of the Work : Private Veterinary Doctors are required for conducting 50,000/- massive ABC surgeries to stray dogs in GVMC Limits at Arilova & Narava centers
2. Sources Provided from GVMC : Shelters at Arilova & Narava centers
3. Document submission starting date : 12.10.2023
4. Last submission date : 25.10.2023
5. Date of opening tenders : 25.10.2023
Sd/- Commissioner, GVMC, VSP

# హనుమంత డాలర్లు పంపిణీ చేసిన టిటిడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో టిటిడి వారు తయారు చేసిన హనుమాన్,వెంకటేశ్వరస్వామి డాలర్లను భక్తుడు చేజర్ల హరికృష్ణసారధ్యంలో అందించారు. టిటిడి ధార్మిక పరిషత్ సారధ్యంలో పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త చేజర్ల హరికృష్ణ ధార్మికతతో ప్రచారం నిర్వహిస్తున్నారు. హనుమాన్ చాలీసా పుస్తకం కరపత్రం, డాలర్‌ను భక్తులకు అందిస్తున్నారు.


హనుమంత డాలర్లను అందిస్తున్న చేజర్ల హరికృష్ణ

పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారికి కూడా అందిస్తూ విస్తృత ప్రచారంలో తానూ భాగస్వామి అయ్యారు.బుధవారం శ్రీకాళహస్తికి సమీపంలోని జ్ఞానమ్మకండ్రిగకు చెందిన యువకుడు సుధాకర్‌రెడ్డికి డాలర్‌ను అందించారు.

# వరదలతో కొట్టుకుపోయిన మునేటి ఆనకట్ట

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను


గ్రామ రైతులతోకలిసి మునేటి ఆనకట్ట ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం పోలంపల్లి మునేటి ఆనకట్ట వరదలతో కొట్టుకుపోవటం వలన నష్టపోయిన సరిహద్దులోని తెలంగాణా రైతులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను హామీ ఇచ్చారు. మునేటి వరద వలన తెలంగాణాలోని పెద్దమండవ గ్రామ పరిధిలో 50 ఎకరాల భూమి కోతకు గురికాగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. అనంతరం గండ్లు పూడ్చివేత పనులను జరుగనివ్వకుండా తెలంగాణా రైతులు అడ్డుకోవటంతో ఈసమస్య జటిలంగా మారింది. దీంతో ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా తాను తెలంగాణాలోని పెద్దమండవ గ్రామానికి వెళ్ళి నష్టపోయిన రైతులను కలుసుకున్నట్లు ఉదయభాను తెలిపారు. అంతకు ముందు అక్కడి ఎంఎల్‌ఏ భట్టి విక్రమార్కతో, జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజుతో ఫోన్‌లో సంప్రదించానన్నారు. ఎంపిపి అధ్యక్షులు హరిప్రసాద్, బ్రహ్మారెడ్డి తదితర నాయకులు, రైతులతో సమావేశమై కోతకు గురైన ప్రాంతాన్ని సందర్శించినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో చర్చించామన్నారు. గండ్లు పూడ్చటంతోపాటు నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారాన్ని అందిస్తామన్నారు. గండ్లను పూడ్చేందుకు ఎఫ్‌డిఆర్ ఫండ్స్ నుండి రూ.1.80 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మరోకసారి వరదలు వచ్చినా కోతకు గురికాకుండా గండిని పటిష్టంగా పూడ్చటం జరుగుతుందన్నారు. తెలంగాణా రైతులు ఇందుకు సమ్మతిస్తూ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమిమనేని రవిశంకర్, పెనుగంచిప్రోలు వైసిపి నాయకులు వూట్ల నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి గుంటుపల్లి వాసు, నాయకులు జంగాల వాసు, దొంగల జానకిరామయ్య, ముదిగొండ ఎంపిపి హరిప్రసాద్, పెద్దమండవ గ్రామ నాయకులు బ్రహ్మారెడ్డి, జెఇ రామ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడేది లేదు ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

## - మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

**గూడూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజా



క్షేత్రంలోనే తేల్చుకుంటామని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గూడూరులోని టిడిపి కార్యాలయంలో ఆయన బుధవారం విలేఖరులతో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీరనయం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని ఆరోపించారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులతో కక్ష సాధిస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసు పెడుతున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో ఆరు లక్షల కోట్ల అవినీతి జరిగిందని వైసీపీ నేతలంతా విమర్శలు చేస్తున్నారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా ఒక్క అవినీతిని కూడా నిరూపించలేకపోయారని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నెలకు రూ.149కే ఇంటికి ఇంటర్నెట్, ఫోన్, టీవీ ఛానళ్ల సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకపోయినా కేవలం రాజకీయ కక్షతోనే వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబుకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్‌రెడ్డి, గూడూరు పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, మాజీ కౌన్సిలర్ వాటంబేటి శివకుమార్, నాయకులు చంద్రమౌళి, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బట్టేపాటి కృష్ణయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య, యువత వేముల సునీల్, గుండాల్ సందీప్, అల్లం వెంకట సాయి, స్థానికులు పాల్గొన్నారు.

# అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేయండి

## - అవినీతిపై జరిగిన సదస్సులో వక్తలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** అవినీతి రహితంగా పారదర్శకంగా పని చేస్తూ సమాజంలో రైల్వే పేరు ప్రతిష్టలను పెంపొందిస్తూ రైల్వే అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు


అవినీతిపై రైల్వే నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న అదనపు డిఆర్‌ఎం సూర్యనారాయణ

పేర్కొన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో రైల్వే పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో రైల్వేలో అవినీతిపై ప్రత్యేక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైల్వేలోని వివిధ కీలక విభాగాల్లో అవినీతికి ఆస్కారం ఉన్న అంశలను గుర్తించి వాటిపై సమీక్షజంచి ఎప్పటికప్పుడు తగు నిర్ణయాలను, కఠిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ జోనల్ ఉన్నతాధికారులు స్థానిక సంబంధిత ఉన్నతాధికారులను కోరారు. అవినీతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పబ్లిక్ ఇంట్రెస్ట్ డిస్కోజర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇన్ఫార్మర్ తీర్మానం ప్రకారం కేంద్ర ప్రభుత్వంలోని ఏ ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడిన సమాచారం ఇచ్చిన ప్రధాత వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. క్రయ విక్రయాలు, సుపరిపాలనా వ్యవస్థ వ్యవహారాల్లో పారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయ పడ్డారు. అంతకు ముందు స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు డిఆర్‌ఎం కార్యాలయం నుంచి డివిజనల్ రైల్వే ఆసుపత్రి వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్, అదనపు డిఆర్‌ఎం సూర్యనారాయణ, విజిలెన్స్ అధికారుల బృందం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక రైల్వే డిటిటిసిలో జరిగిన కార్యాలయంలో భారీ స్థాయిలో పాల్గొన్న లోకో రన్నింగ్ విభాగం సిబ్బందికి అవినీతి రహితంగా పని చేయాలని విజిలెన్స్ అధికారుల బృందం ఇ.శాంతారాం యస్.ఆర్.షెల్కా, శ్రీనివాసరావు బృందం హితవు పలికింది. కార్యాక్రమాల్లో సమన్వయకర్తగా నిర్వహించిన సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డిఎఫ్‌ఎం కుందా ప్రదీప్‌బాబు, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు అక్కిరెడ్డి, సంజీవ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, మనోజ్, శ్రావణ్‌కుమార్, తేజ్‌దీప్, టి.మురళీకృష్ణ, మంగాచార్యులు, శీతల్ బన్సల్, డిటిటిసి ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, వివిధ విభాగాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# జాంధాని చేనేత చీరల తయారీని


## పరిశీలించిన కేంద్ర బృందం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, యు.కొత్తపల్లి , అక్టోబర్ 11, ప్రభాతవార్త :** జాతీయ, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సాధించిన, ప్రముఖ పేరెన్నికగన్న జాంధాని చేనేత చీరల తయారీని ఇన్వెస్ట్ ఇండియా టీం సభ్యులు రాబిన్ చరియన్, నమిరా బుధవారం పరిశీలించారు. మండలంలో ఉప్పాడ, గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో జందాని తయారీ కళా నైపుణ్యాన్ని పరిశీలించారు. ఉప్పాడ వీవర్స్ కాలనీలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. వీటి తయారీలో ఇబ్బందులను ప్రభుత్వం నుంచి అందుతునన సహాయ సహకారాలు అడిగి తెల్సుకున్నారు. చేనేత జౌళి శాఖ ఏడి పెద్దిరాజు, విజయవాడ వీవర్స్ సర్వీసు సెంటర్ ఎడి హిమజా కుమార్‌లు మాటాడుతూ కేంద్రప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకంలో భాగంగా పెర్నికగన్న ఉత్పత్తులను ఢిల్లీ నుంచి వచ్చిన బృంద సభ్యులు పరిశీలిస్తారన్నారు.

# శివయ్యకు రాజులిచ్చినవి 24వేల ఎకరాలు, మిగిలినవి 4 ఎకరాలే

## వెలుగుచూసిన ముక్కంటీశుని ఆస్తుల భద్రత డొల్లతనం

**ప్రభాతవార్త-శ్రీకాళహస్తి** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని పరిపాలన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతాల్ని పరిపాలించిన రాజులు శ్రీకాళహస్తిలో 24వేల ఎకరాల భూముల్ని అందించారు.అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరితో నేడు కేవలం 4వేల ఎకరాలు మాత్రమే మిగిలింది. ఆ భూములకు కూడా దేవస్థానం రెవెన్యూ నుంచి పట్టాలు పొందిన దాఖలాలు లేదు.ఆలయాధికారులకు రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా రాబడి లెక్కలే తప్ప భోళాశంకరుని ఆస్తుల్ని కాపాడాలనే తపన లేదు.1994లో ధర్మకర్తల మండలికి చెందిన పిఆర్‌మోహన్ తమిళనాడులోని వెల్లూరుకు వెళ్ళి రికార్డులు తెచ్చి దేవస్థానం అధికారులకు అప్పగించినా పట్టించుకోలేదు. దాంతో కైలాసగిరి,శ్రీకాళహస్తి పట్టణంలోని ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోయాయి. శ్రీకాళహస్తీశ్వరునికి ఈ ప్రాంతాల్ని పరిపాలించిన రాజులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కుమారస్వామి తిప్ప దుర్గాంబకొండ,నాగుల గుంట, కైలాసగిరి పర్వత పంక్తుల్లో భూముల్ని కేటాయించారు. కైలాసగిరుల్లో 24వేల ఎకరాల్ని కేటాయించినట్లు రాజులు వీలునామా రాసారు.అయితే దానిని భద్ర పరచాల్సిన అధికారులు పట్టించుకోలేదు. 1994లో రాహుకేతుదోష నివారణ పూజలు వచ్చే వరకు ఆలయానికి భూములపై వచ్చే లీజు సొత్తులతోనే గడిచేది. రాహుకేతుదోష నివారణ పూజలు కైలాసనాధునికి కనక వర్షం కురిపిస్తుంది. అయితే కైలాసగిరుల్లోని భూములకు రెక్కలొచ్చాయి.దేవస్థానం పట్టించుకోకపోవటంతో కొండమిట్ట కైలాసగిరి కాలనీలు వెలిసాయి. 2004 నుంచి పనస కోన వరకు ఉన్న భూముల్ని సాక్షాత్తు ప్రభుత్వమే రాజీవ్‌నగర్ పేరుతో వేల పట్టాలు దేవస్థానం భూములను ధారాదత్తం చేశారు.1996లో శాసనసభలో ఈ భూములకు సంబంధించిన అంశం చర్చకు రాగా రెవెన్యూ అధికారులు పరుగులు తీశారు. తూతూ మంత్రంగా సర్వే జరిపి 5200 ఎకరాలున్నాయని అసెంబ్లీకి నివేదికలిచ్చారు. అయితే ఈ భూముల్ని కూడా అప్పగించలేదు. చివరకు ఇఒ శ్రీరామచంద్రమూర్తి హయాంలో సమగ్ర సర్వేను ప్రత్యేకంగా 9 మంది సర్వేయర్లను నియమించుకొని జరిపారు. ఈ నేపథ్యంలో అంతా పోనూ కేవలం 4200 ఎకరాలు మిగిలి ఉందంటూ తేల్చారు. ఈ భూములకు అయినా దేవస్థానం దరఖాస్తు చేసి అధికారికంగా పట్టా తీసుకున్నారా? అని పరిశీలిస్తే అదీ లేదు. ఇలా ఉండటంతో దశల వారిగా రెవెన్యూ శాఖ ప్రభుత్వ వత్తిడికి లొంగి ధారాదత్తం చేస్తున్నారు. నేడు కొండమిట్ట,కైలాసగిరికాలనీ రాజీవ్‌నగర్‌లో అత్యధిక భాగం దేవస్థానంకు సంబంధించినదే.కానీ పట్టించుకునే దిక్కులేదు. అయితే కైలాసగిరి ఆస్తుల్ని కాపాడుటకు ఇఒ డి.బ్రమరాంబ ఈ మార్గాన్ని ఏర్పాటు చేశారు. పలు మార్లు పరిశీలించారు. ఇక్కడ ఫెన్సింగ్ వేయటానికి ప్రతిపాదనలు కూడా రూపొందించి పంపారు. కానీ ఆచరణకు నోచుకోలేదు. దేవుని బాటను కూడా కొందరు అక్రమించుకుంటున్నారంటే ఆశ్చర్యమే మరి. ఇలా కైలాసగిరుల్లో సుమారు 20వేల ఎకరాలు రాజులు అధికారం కల్పించింది అధికారికంగా దేవస్థానం రెవెన్యూశాఖకు దరఖాస్తు చేసుకోకపోవటంతో కోల్పోవాల్సి వచ్చింది. తెలుగుదేశం హయాంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా 5సార్లు గెలిచి పలుమార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన గోపాలకృష్ణారెడ్డి దేవస్థానం అక్రమిత భూములకు నష్టపరిహారం చెల్లించి పట్టాలు ఇప్పించాలనే హామీ ప్రకటనలకే పరిమితమైంది.ఎన్నో సార్లు ప్రభుత్వం వద్ద ప్రతిపాదించారు కానీ ఆయన ప్రతిపాదన ఫలించలేదు. ప్రతి ఎన్నికల్లోనూ అక్కడి ప్రజలకు హామీ ఇవ్వటం తప్ప సాధించలేకపోయారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద ఆక్రమణ దారులకు మార్కెట్‌రేట్‌కు అప్పగించాలనే ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రయత్నానికి అమరణ దీక్షలు కూడా సాగాయి కానీ ప్రయోజనం లేదు. శ్రీకాళహస్తీశ్వరునికి రాష్ట్ర వ్యాప్తంగా భూములున్నాయి. అయితే వాటి ఆలనా పాలనా లేకుండా పర్యవేక్షణ కరువై అన్యాక్రాంతమయ్యాయి, కృష్ణాజిల్లా గుడివాడకు సమీపంలోని వలివర్తుపాడు వద్ద 42 ఎకరాల భూములుండేది అయితే దానిని లీజుకు తీసుకున్న రాజకీయ పలుకుబడి కల్గిన నాయకులు కొంత తీసుకొని అప్పగించగా ప్రభుత్వం నిరుపేదలకంటూ కొంత భూముల్ని ఎన్‌టిఆర్ హయాంలో స్వాధీనం చేసుకొని నష్టపరిహారం చెల్లించారు. అది మొక్కుబడి పరిహారం.



ప్రస్తుతం కేవలం 12.32 ఎకరాల భూములు మాత్రమే ఉన్నాయి.వాటిని కూడా గతంలో ఇక్కడ పని చేసిన ఇఒ డి.బ్రమరాంబ రక్షణ కల్పించారు. ప్రకాశం జిల్లాలో గల సుమారు పది ఎకరాల భూముల్ని లీజుకు తీసుకున్న వారు తమకే విక్రయించాలని డిమాండ్ చేస్తున్నారు. నెల్లూరుజిల్లాలోని ఉగ్గుమూడిలో కూడా భూములున్నాయి వాటిని లీజుకు ఇచ్చారు. సుమారు వంద ఎకరాలకువ చ్చే లీజులు పరిశీలిస్తే కేవలం రూ.8 నుంచి 9లక్షలు మాత్రమే. ఇలా రికార్డుల్లో భూముల్ని కాపాడలేకపోయారు. లీజుకు ఇచ్చిన భూముల నుంచి తగిన ఆదాయాలు రాక మొక్కుబడిగా ఆదాయాలతో సాగుతుంది.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల ఇళ్లు గృహప్రవేశానికి శ్రీకారం

## - సామర్లకోట నుండి సిఎం జగన్ ప్రారంభం

## - సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులు సొంత ఇంటి కల సాకారం చేసే బృహత ర కార్యక్రమాన్ని గురువారం కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పురపాలక సంఘం ఈటీసీ జగనన్న కాలనీలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. నవరత్నాలు పెద్దలందరికి ఇళ్ళు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల పైన గృహాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సామూహిక గృహప్రవేశ కార్య క్రమానికి ఈనెల 12న గురువారం సీఎం



సామర్లకోట పర్యటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర హౌసింగ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశిల రఘురామ్, హౌసింగ్ జేఎండి శివప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ .సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు జగనన్నకు చెబుదాం శిబిరం ఏర్పాటు, హెలిప్యాడ్, ఈటీసీ, జగనన్న కాలనీ, సభా వేదిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా రాష్ట్ర డిఐజీ అశోక్ కుమార్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది పర్య వేక్షణలో జిల్లా ఎస్పి ఎస్. సతీష్‌కుమార్ ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి సంబంధించిన ట్రైల్ రన్‌ను హెలిప్యాడ్ నుంచి ఈటీవీ జగనన్న కాలనీలో గృహ సముదాయాలు ప్రారంభం, ఫోటో స్టాల్స్ సందర్శన, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహావిష్కరణ అనంతరం సభా వేదికకు, అక్కడ నుంచి హెలిప్యాడ్ వరకు కాన్వాయ్‌ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పి పి.శ్రీనివాసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జే. నరసింహ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ఎ.రమణారెడ్డి, కాకినాడ,పెద్దాపురం ఆర్డీఓలు ఎన్‌వివి సత్యనారాయణ, జే.సీతా రామా రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పాత్రికేయుల పిల్లలకు విద్యాలయాల్లో 50శాతం ఫీజు రాయితీ

## ఎన్టీఆర్ విజయవాడ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** పాత్రికేయుల పిల్లలకు కచ్చితంగా విద్యాలయాల్లో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఎన్టీఆర్ విజయవాడ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు స్పష్టం చేసారు.ఈ విషయమై ప్రతి పాఠశాలకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు.ఇందుకు సంబంధించినన డీఈవోకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.ఇవి ప్రభుత్వ ఆదేశాలని వివరించారు.విజయవాడ ప్రెస్‌క్లబు ్బలో బుధవారం మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.క్లబ్బు ప్రెసిడెంట్ కంచల జజయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఢిల్లీరావు మాట్లాడుతూ హెల్త్‌కార్డుల విషయంలో జర్నలిస్టులకు కొంత సందిగ్ధత ఉందన్నారు.వీటిని అమలు చేసేందుకు కొన్ని ఆస్పత్రులు సహకరించడంలేదనే అంశం తన దృష్టికి జర్నలిస్టులు తీసుకుని వచ్చారన్నారు.త్వరలో హెత్త్‌కార్డులు పూర్తి స్థాయిలో అమలయ్యేలా ఆ గ్యాప్‌ను అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారిస్తాం లని వాగ్దానం చేయాలన్నారు.జగనన్న ఇళ్ళ పట్టాలకు సంబ ంధించి అర్జీ పెట్టుకుంటే వర్తింపచేస్తామన్నారు.లేదంటే కొంత రుసుము పెట్టుకుంటే ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. సంక్షేమ పథకాలు అమలులో అవినీతి తగ్గిందన్నారు.ఈ నెల 15 నుంచి 23 వరకకు దసరా ఉత్సవాలు జరుగుతాయన్నారు.ఈ ఏడాది దసరా రోజున తెప్పోత్సవం నిర్వహిస్తామని,గత ఏడాది వరదల వలన నిర్వహించలేకపోయామన్నారు. మూలా నక్షత్రం రోజు భక్తులకు సజావుగా దర్శనం అయ్యేలా పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జర్నలిస్టులకు సాధారణంగా ఎదురయ్యే సమస్యలను,ఎంతో కాలం నుంచి పెండింగ్‌లో ఇళ్ళ స్థలాల కేటాయింపు.ఆరోగ్యంశాలు తదితరాలపై జయరాజు తన అధ్యక్షోపన్యాసంలోనే వివరించారు.సమకాలీన సామాజిక అంశాలు,పాత్రికేయులపై దాడు ఇతరంశాలపై ఏపీయుడ్లబ్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్,విజయవాడ నగర ఏపీయుడ్లబ్యుజె అధ్యక్షుడు చావా రవి.గౌరవాధ్యక్షులు ఎస్కేబాబు,ప్రెస్‌క్లబ్బు కార్యదర్శి దాసరి నాగరాజు,ప్రెస్ క్లబ్బు కార్యదర్శి వసంత్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోవూరుపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## లారీ కంకర మిషన్‌ని ఢీకొని ఇద్దరు మృతి

**బిట్రగుంట(నెల్లూరు), అక్టోబరు 11 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బోగోలు మండలం కోవూరుపల్లి జాతీయ రహదారి కడనూతల చెరువు వద్ద బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పాదచారులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. చెన్నై నుండి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్రమత్తులో కడనూతల చెరువు వద్ద కంకర మిక్సింగ్ లారీని ఢీకొనడంతో చెరువు వద్ద సేద తీరుతున్న ఇద్దరు పాదాచారులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పశ్చిమగోదావరి జిల్లా కొలను మండలం నిడమర్రు గ్రామానికి చెందిన వాత్సవాయి సుబ్బరాజు(60), రామానాయుడు(60)గా పోలీసులు గుర్తించారు. వీరివురు ఈ నెల 6వ తేదిన వారి స్వగ్రామం నుండి తిరుమలలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని కాలినడకన నడిచి దర్శనం చేసుకునేందుకు బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువుగా వుండటంతో కడనూతల చెరువు చెట్టు కింద వీరు సేద తీరారు. వారి పక్కనే కంకర మిక్సింగ్ లారీ వుండటంతో చెన్నై నుండి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ తొలుత డివైడర్‌ని ఢీకొని ఆ తర్వాత వెనుక వైపు నుండి కంకర మిక్సింగ్ లారీని ఢీకొట్టడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. కావలి డీఎస్పీ వెంకట రమణ, రూరల్ సిఐ రాజేష్‌లు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు.


# భాగ్యనగరంలో ట్రేడ్ సెంటర్ ఏర్పాటుకు బిడ్‌ల ఆహ్వానం

## రాయదుర్గంలో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణానికి ఆర్‌ఎఫ్‌పి

**హైదరాబాదు న్యూస్ నెట్‌వర్క్ :** భాగ్యనగరి సిగలో మరో అధునాతన ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కెసిఆర్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలోని పేరిలింగంపల్లె మండలం రాయదుర్గం వద్ద 5 నక్షత్రాల హోటల్ నిర్మాణంతోపాటు ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు బిడ్‌లను ఆహ్వానించారు. తెలంగాణ పరిశ్రమలశాఖ మౌళిక సదుపాయాల సంస్థ ఈ మేరకు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్(ఆర్‌ఎఫ్‌పి) బుధవారం జారీ చేసింది. ట్రేడ్ సెంటర్ నిర్మాణం, ఫైవ్‌స్టార్ లగ్జరి హోటల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రముఖ డెవలపర్స్‌ను ఆహ్వానించింది. ట్రేడ్ సెంటర్, ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణంలో అనుభవం ఉన్న సంస్థలను ఆహ్వానించింది. ఈనెల 26న దీనికి సంబంధించిన ప్రీ బిడ్ సమావేశం జరుగుతుంది. నవంబరు 13 బిడ్‌లను సమర్పించేందుకు ఆఖరి గడువుగా నిర్ణయిస్తూ తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ బిడ్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేస్తే దేశంలోనే మొదటిగా రికార్డుకెక్కనుంది.

# ఆదిత్య ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలకు రసస్వాదు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ (క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ) విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన రసస్వాదు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలు అవార్డులు గెలుపొందినట్లు వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లిల సతీష్‌రెడ్డి తెలిపారు. మెరుగైన విద్యా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యను అందిసు ్తన్న న్యాక్ (ఎ. ఎ-ప్లస్, ఎ-ప్లస్ ప్లస్) గురి ్తంపు పొందిన విద్యా సంస్థలు, నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ ఎన్‌ఐఆర్‌ఎఫ్‌లో ర్యాంకులు సాధించిన విద్యా సంస్థల ప్రతినిధులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డులు అందజేసినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపాల్ సెక్రటరీ జె. శ్యామలరావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి, ఐఐఐటీ శ్రీ సిటీ చిత్తూర్ చైర్మన్ ఎం.బాల సుబ్రహ్మణ్యం, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహనరావు పాలొ ్గన్న ఈ కార ్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి సారధ్యంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల (న్యాక్ – ఎ-ప్లస్ ప్లస్ ) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి , డీన్ డాక్టర్ జి.సురేష్, ఆదిత్య ఫార్మసీ కళాశాల (న్యాక్-ఎ) ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సతీష్‌కుమార్, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల (న్యాక్ -ఎ) ప్రొ బి. వైదేహి అవార్డులు అందుకున్నారు.



ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలకు చెందిన కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వ రసస్వాద ఎడు ్యకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు.



శనివారం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో, లక్నోలో గోడదూకి వెళ్తున్న సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్

## ఎసిబి కోర్టులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఎసిబి కోర్టులో ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది.బుధవారం ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై ఏసీబీ కోర్టులో సిఐడి తరపు న్యాయ వాది వివేకానంద సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు, ఎందరిని అరెస్ట్ చేసారనే విషయాలను ఎసిబి కోర్టు న్యాయ మూర్తికి వివరించారు. చంద్రబాబును కోర్టుకు తీసు కుని రావాలని వాదించారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు కోర్టు తెలియపరిచి వుందన్నారు. చంద్రబాబు తరపు న్యాయవాదులు ప్రతివాదనలకు సిద్ధమయ్యారు. కాలిడేటా పిటిషన్‌పై తమ వాద నలు వినాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో పిటి వారెంట్‌పై వాదనలు కొనసాగించేందుకు ఎసిబి కోర్టు సమ్మతించింది. తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు వాయిదా వేసింది.వాదనల అనం తరం ఎసిబి కోర్టు తన నిర్ణయం వెల్లడించే అవకాశం ఉంది. ఇక హైకోర్టు ఆదేశాలతో ఇన్నర్‌రింగ్‌రోడ్డు స్కామ్ కేసులో పీటీ వారెంట్‌పై ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఈ కేసులో చంద్ర బాబు తరపు న్యాయవాదులు లైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను ఎసిబి కోర్టులో దాఖలు చేసారు.కోర్టు ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు దర్యాప్తు అధికారి మార్పు వెనుక రాజకీయ కుట్ర

### టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో తప్పుడు మార్గాల్లో చంద్రబాబునూ, మరొకరినో ఇరికించాలన్న దురు ద్దేశ్యంతోనే జగన్ సర్కార్ దర్యాప్తు అధికారిని మార్పించినట్లు స్పష్టమవుతోందని మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ చెప్తడం, ఆయన లోని నటనాకౌశలానికి మచ్చుతునక అని అన్నారు. జగన్‌కు తెలిసింది అరాచకం, దోపిడీ, విధ్వంసమే అని నరేంద్ర దుయ్యబట్టారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. శాంతిభద్రతల వ్యవహారాలు, వాటిని పర్యవేక్షించే విభాగాలు, విచారణా సంస్థలు అన్నీ సిఎం ఆధీనంలోనే ఉంటాయని అందరికీ తెలుసు అని అనానరు. టిడిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపే సంస్థలు, అధికారులు అందరూ సిఎం కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని ప్రజలకుబాగా తెలుసు అని అన్నారు. సిఎం, ప్రభుత్వం మోపే అన్ని అభియోగాలు, అబాండా లకు టిడిపి ఎప్పటికప్పుడు వాస్తవాలను అన్ని రూపాల్లో ఇప్పటికే ప్రజల ముందు ఉంచింద న్నారు. అవేవీ ఈ సిఎంకి, ప్రభుత్వానికి కన్పించవు అని అన్నారు.

కేవలం చంద్రబాబు జైలులో ఉండాలి. తాము ఆనందించాలన్నదే వారి లక్ష్యం అన్నారు. చంద్ర బాబు అరెస్టుపై ఆయన జైల్లో ఉండటంపై మంత్రులు అంబటి, అమర్నాథ్, మరి కొందరు వ్యాఖ్యలు వారి అహంకారానికి అజ్ఞానానికి నిదర్శన మని అన్నారు. నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడే మంత్రులకు ప్రజలేతగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు.. చంద్రబాబునాయుడు భద్రత, జైలులోని పరిస్థితులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేయటం మంత్రులకు హాస్యంగా కన్పిస్తోందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ రాజకీయ కుట్రలు, వాటిలోపావులుగా మారిన అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, తప్పుచేసినవారిని కఠినంగా శిక్షిస్తుందని అన్నారు.



బుధవారం సిఎం జగన్‌ను కలుసుకున్న టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి,మోటివేటర్ నైనా జైశ్వాల్

# సిఎం జగన్‌తో నైనా జైశ్వాల్ భేటీ

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి,మోటివేటర్ నైనా జైశ్వాల్ సిఎం జగన్‌ను తన కుటుంబ సభ్యు లతో కలిసి బుధవారం ఆయన క్యాంపు కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. చిన్నతనంలోనే టేబుల్ టెన్నిస్‌లో ప్రపంచ గుర్తింపు పొందడమే కాకుండా, మంచిమోటివేటర్‌గా, విద్యావేత్తగా ఎదిగినందుకు నైనా జైశ్వాల్‌ను సిఎం జగన్ అభినందించారు. నైనాహైదారాబాదీ అయిన ప్పటికి ఏపి ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుంద న్నారు. క్రీడాకారులందరికీ స్ఫూర్తిదాయకంగా ఆమె మరింతగా రాణించాలని సిఎం జగన్ ఆకాంక్షను వ్యక్తంచేసారు. సిఎం జగన్ క్రీడారంగానికి, విద్యా రంగానికి అందిస్తున్న సహకారం నచ్చి,ఆయనను కలుసుకోవాలనే ఆసక్తితో వచ్చానని నైనా జైశ్వాల్ సిఎం జగన్‌కు తెలిపారు. మిమ్మల్ని చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని నైనా సీఎం జగన్‌తో అన్నారు.ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,నైనా తల్లి దండ్రులు భాగ్యలక్ష్మి, అశ్వని కుమార్, సోదరుడు అగస్త్యలు సీఎం జగన్‌ను కలుసుకున్నారు.

# అందీ అందని జీతాలు, పెన్షన్లు!

≫ కోవాలన్నారు. 13 లక్షల పైచిలుకు ఉద్యోగుల్లో నిలిర్లక్ష్యం నిండినవారు కేవలం లక్షన్నర మందేనని, జగన్ గ్రహించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని పక్కనపెట్టి, ఎన్నికలకు వెళ్తే తనకు తిరుగుండని జగన్ అనుకోవటం మూర్ఖ త్వమే అవుతుందన్నారు. మాజీ సిఎం అరెస్టు విషయం తనకు తెలియదని చెప్పేస్థితిలో జగన్ ఉన్నారంటే ఆయన సిఎంస్థానంలో కొనసాగటానికి ముమ్మాటికీ అనర్హుడే అని అనానరు. ప్రధాన ప్రతిపక్ష నేత అరెస్టు విషయం తనకు తెలియదని చెబుతూ, వెకిలినవ్వులు నవ్వుతూ, ఖూనీకోరు లను, దోపిడీదారులను సిఎం పెంచిపోషిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా 3 నెలలే సమయం ఉందన్నారు. 2024 ఫిబ్రవరిలో ఎన్నికలకు వెళ్తా నంటున్నారని, అదే నిజమైతే, ఉద్యోగులకు ఇవ్వా ల్సిన బకాయిలు ఎపుడు చెల్లిస్తారో, సిపిఎస్ వ్యవ హారాన్ని ఎలా పరిష్కరిస్తారో సమాధానం చెప్పాల న్నారు. పాలన ముగింపు దశలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో సున్నం పెట్టుకుంటే , జగన్‌రెడ్డికి జరిగే నష్టం ఊహకు అందదు అని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబాలు అగ్నిపర్వతంలోని లావాలా ఈ ప్రభుత్వాన్ని , సిఎంను కచ్చితంగా దహిస్తారని అన్నారు.

## 'సుప్రీం'లో వాయిదా

≫ కేసులో తాము నేరాభియోగం చేస్తున్న చంద్రబాబుపై సిబిఐ విచారణ జరిగితేనే వాస్తవాలు వెల్లడి చూస్తాయని ఆళ్ల న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనల అనంతరంఈ కేసును తరువాతనే విచారిస్తామని, విచారణ తేది తరువాత వెల్లడిస్తాని సుప్రీం కోర్టు తెలిపింది.

# చిన్నారుల పోషకాహారంలోనూ సిఎం కక్కుర్తి

### టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ పాఠశాల్లోని చిన్నారులకు అందించే పోషకాహారం విషయంలోకూడ జగన్‌రెడ్డి కక్కుర్తికి పాల్పడతున్నారని టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధి కర విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆరోపించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని వైఎస్సార్ పురుగుల పోషణగా మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. రాష్ట్రంలో ఉన్న 55 వేలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు 25 లక్షలమంది ఉంటే,, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వమే నాణ్యమైన ఆరోగ్యకరైన పౌష్టికా హారం అందించాలని అన్నారు. కానీ వాస్తవంలో జరిగేది అందుకు పూర్తిభిన్నంగా ఉందన్నారు. చిత్తూరు జిల్లా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఖర్జూరాలో పాము కళేబరాలు బయట పడటం ఈ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శన మని అన్నారు.

మంత్రి ఉషశ్రీ చరణ్ తక్షణమే ఖర్జూర ప్యాకెట్లలో పాముకళేబరం వచ్చిన ఘట నపై శాఖాపరమైన విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# బాబే సూత్రధారి

≫ఒక్క ఆధారం చూపించలేకపోయారన్నారు. రూ.3,300 ప్రాజెక్టు అని క్యాబినేట్ ఆమోదం పొంది జీవోలతో మొత్తం మార్చేశారన్నారు. అసలు రూ.3వేల కోట్లు ప్రాజెక్టు వస్తే రూల్స్ ప్రకారం ఎందుకు వ్యవహరించలేదన్నారు.ఫైనాన్స్ విభాగం కుడా ఇందులో తప్పులు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదన్నారు.ఈ ప్రాజెక్టు మొత్తం కుట్రపూరితంగా జరిగిందనేందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయన్నారు.

ఈ కేసులో అన్ని విధాలుగా చంద్రబాబు నిందితుడ న్నారు..ఆయన సచ్ఛీలుడని, తప్పుగా కేసులో నిందితుడిగా ఇరికించామంటూ తెలుగుదేశం నాయ కులు ప్రయత్నిస్తున్నారన్నారు. వారు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

# లోకేష్‌కు 50 ప్రశ్నలు

≫ఏ-14గా లోకేష్ ఉన్నారు. ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమాచారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి,అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సిఐడి అభియోగిస్తుంది. నిన్నటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సిఐడి అధికారులకు నారా లోకేష్ నుంచి బదులు తెలుసు కునే ప్రయత్నం చేసారు.పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌ల ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్ రోడ్డు ఆలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్లు చెబుతున్నారు. లింగమనేని రమేష్‌తో ఉన్న సంబంధాలు, మంగళ గిరి, తాడేపల్లి, తుళ్లూరు పరిసరాల్లో భూములు ఎందుకు కొనుగోలు చేసారని సిఐడి ప్రశ్నించింది. నారా లోకేష్ నుంచి ఆశించిన రీతిలో సహకారం లేకపోవడంతో సిఐడి ఆయనను విచారణ రావాలని నోటీసులు ఇచ్చింది.ఈ రోజు విచారణలోను లోకేష్ సిఐడి ప్రశ్నలకు లోకేష్ పూర్తిస్థాయిలో స్పందించ లేదంటున్నారు.

విచారణ అనంతరం లోకేష్ మీడియాతో మాట్లా డుతూ తాను టిడిపి జాతీయ కార్యదర్శి హోదాలో పార్టీపనులపై బీజీగా ఉంటానని చెప్పినా వినకుండా సిఐడి తనను రెండు రోజులు విచారించిందన్నారు. సమయం వృధాతప్ప వాళ్లు సాధించేదిమీ లేద న్నారు. అనంతరం ఆయన విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు బయలు దేరారు.

## 'మేరా యువ భారత్'

≫ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించను న్నారు. కేబినెట్ భేటీలో కొన్ని ఖనిజాలకు సంబంధించిన రాయల్టీ రేట్లను నిర్ణయించారు. లిథియం, నియోబియం ఖనిజాలకు 3 శాతం. అరుదుగా లభించే ఖనిజాలకు 1 శాతం చొప్పున రాయల్టీ విధించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 299362
2nd Prize Rs.7000/- 08074
3rd Prize Rs.3500/-
02359 03270 20840 44813 50878
51473 52450 59165 85722 90010
4th Prize Rs.200/-
0279 3186 3518 3568 3773 4703 5240
6401 8105 8191
5th Prize Rs.100/-
1442 2131 3284 3306 6151 6765 7944
7962 9491 9495
6th Prize Rs.50/-
0040 1602 3555 4529 5694 7756 8932
0151 1697 3581 4682 5797 7826 8944
0184 1774 3621 4718 5892 7969 8984
0196 1903 3727 4738 5900 7976 8985
0322 1912 3782 4841 6123 8268 9212
0372 1942 3802 5016 6429 8330 9337
0419 1992 3806 5078 6538 8347 9442
0519 2007 3909 5152 6815 8504 9514
0634 2215 3989 5213 7049 8525 9569
0850 2216 4052 5407 7136 8543 9925
0854 2496 4225 5463 7201 8552
0990 2514 4320 5536 7294 8674
1222 2739 4358 5548 7330 8725
1286 2769 4458 5605 7344 8896
1580 2842 4517 5666 7416 8931

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 934844
2nd Prize Rs.7000/- 53187
3rd Prize Rs.3500/-
00495 08960 21803 27218 32997
33370 63347 91109 94877 98821
4th Prize Rs.200/-
0528 2201 2667 2785 3615 4560 4591
7563 9065 9625
5th Prize Rs.100/-
0230 4241 4777 5049 5568 6027 7753
7809 7821 9287
6th Prize Rs.50/-
0183 1320 2930 3897 5518 7273 8533
0239 1448 2945 4016 5584 7299 8676
0278 1734 3019 4166 6090 7548 8788
0375 1939 3078 4274 6179 7631 9056
0410 1986 3149 4351 6182 7665 9140
0437 2013 3233 4378 6456 7767 9210
0521 2097 3363 4497 6517 7856 9493
0583 2353 3394 4546 6780 7910 9802
0718 2420 3416 4600 6819 8052 9811
0825 2459 3425 4707 6839 8084 9983
0939 2484 3506 4845 6997 8160
0960 2538 3544 5103 7039 8314
0999 2590 3563 5379 7211 8342
1058 2658 3612 5448 7248 8460
1220 2847 3730 5517 7253 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 311583
2nd Prize Rs.7000/- 05300
3rd Prize Rs.3500/-
11331 25883 42814 44616 56162
60579 60894 66276 84840 87253
4th Prize Rs.200/-
1138 1625 3250 3342 4456 5520 6342
8438 8471 8906
5th Prize Rs.100/-
3713 5125 5816 5878 6085 7095 7616
7933 8773 9099
6th Prize Rs.50/-
0298 2165 3131 4358 5765 7630 8990
0427 2256 3254 4424 5903 7667 9003
0465 2323 3257 4508 5908 7715 9018
0657 2363 3325 4607 6052 7780 9346
0742 2377 3386 4610 6166 7842 9513
0918 2428 3464 5030 6191 7955 9519
1057 2522 3516 5090 6405 8036 9732
1187 2555 3550 5149 6591 8159 9792
1470 2605 3722 5320 6934 8371 9924
1639 2700 3937 5393 7190 8380 9994
1799 2917 4002 5414 7201 8468
1932 2941 4009 5429 7307 8497
2087 2981 4068 5500 7466 8526
2088 3067 4183 5558 7564 8750
2155 3093 4224 5661 7609 8889

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 942627
2nd Prize Rs.7000/- 73031
3rd Prize Rs.3500/-
16801 18982 28978 33095 53830
58267 61514 66451 77737 92364
4th Prize Rs.200/-
0441 1329 1707 3426 6528 6656 7472
7702 9205 9648
5th Prize Rs.100/-
0115 2773 2991 3697 4322 7478 7991
8241 9226 9944
6th Prize Rs.50/-
0149 1937 3255 4677 6336 8091 9010
0280 2196 3326 4772 6522 8200 9160
0327 2316 3512 4923 6566 8211 9251
0598 2603 3517 5026 6595 8269 9343
0753 2610 3522 5073 6602 8423 9612
0865 2720 3826 5216 6766 8447 9738
1044 2727 3833 5464 6774 8499 9784
1249 2816 4016 5591 6790 8525 9948
1264 2823 4086 5807 6812 8569 9971
1380 2857 4183 5814 6947 8585 9981
1465 2877 4227 5954 7391 8733
1610 2984 4327 6016 7614 8762
1679 2994 4351 6076 7747 8919
1809 3030 4525 6179 7779 8939
1860 3161 4668 6218 7802 8984

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 649705
2nd Prize Rs.7000/- 80992
3rd Prize Rs.3500/-
22364 28783 29017 41995 49490
67743 77312 77549 87981 96425
4th Prize Rs.200/-
0393 0505 4919 6593 7192 7494 7713
8195 8254 9605
5th Prize Rs.100/-
0237 0655 0872 1805 1882 2864 3835
6360 7034 9200
6th Prize Rs.50/-
0006 1265 3093 4445 5783 7459 8743
0067 1409 3131 4541 6112 7632 9167
0070 1473 3531 4843 6197 7807 9283
0307 1483 3740 4874 6211 7931 9411
0403 1499 3833 4890 6303 7960 9473
0611 1753 3952 4977 6356 7980 9474
0773 1831 4008 5017 6523 8182 9513
0860 1912 4084 5043 6609 8388 9764
0864 1991 4090 5045 7114 8453 9920
0910 2098 4096 5092 7159 8477 9932
1067 2342 4114 5354 7173 8541
1200 2616 4127 5456 7194 8567
1230 2875 4207 5523 7199 8594
1244 3021 4264 5709 7264 8665
1247 3075 4375 5769 7269 8724

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494638
2nd Prize Rs.7000/- 06778
3rd Prize Rs.3500/-
16966 25909 33119 33811 43606
49068 64224 71896 71996 84504
4th Prize Rs.200/-
0909 1255 3731 4153 5196 5681 6050
6281 7201 8111
5th Prize Rs.100/-
2325 3947 4017 5867 6320 6779 6858
7597 9145 9350
6th Prize Rs.50/-
0141 1279 2582 4125 5949 7702 9092
0152 1467 3037 4163 6392 7740 9100
0155 1516 3055 4181 6451 7777 9155
0170 1640 3103 4305 6494 7827 9399
0216 1828 3397 4345 6531 7946 9502
0263 1831 3398 4500 6670 8039 9595
0305 2035 3728 4537 6700 8101 9761
0393 2104 3733 4774 7007 8287 9839
0843 2123 3747 4832 7009 8414 9935
0855 2209 3804 4979 7021 8668 9938
0943 2218 3875 5129 7123 8764
1145 2332 3908 5482 7171 8815
1203 2337 3921 5591 7291 8827
1241 2512 4045 5620 7331 8933
1272 2565 4102 5819 7493 9083

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 895921
2nd Prize Rs.7000/- 07176
3rd Prize Rs.3500/-
20277 36960 52367 53300 63270
68896 70801 78454 79503 85953
4th Prize Rs.200/-
1540 2023 5546 5617 5657 5817 6058
6202 7402 8213
5th Prize Rs.100/-
0595 0902 6154 6250 6508 6816 6971
7752 9901 9950
6th Prize Rs.50/-
0116 2032 3561 4410 6604 8298 9363
0234 2105 3614 4835 6624 8303 9378
0321 2138 3634 4999 6691 8547 9416
0340 2201 3715 5151 6809 8584 9485
0521 2308 3737 5417 6842 8591 9549
0714 2408 3746 5481 6957 8597 9555
0723 2413 3764 5565 6969 8634 9591
0779 2480 3840 5594 7025 8644 9614
1020 2803 3849 5672 7523 8651 9723
1077 2831 3870 5710 7693 8739 9888
1224 3234 3972 5751 7903 8773
1467 3353 4260 6168 7915 8950
1625 3502 4304 6295 7917 8999
1690 3517 4348 6322 7930 9144
1730 3532 4380 6423 8103 9222

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494848
2nd Prize Rs.7000/- 17408
3rd Prize Rs.3500/-
00245 05203 27350 36412 36832
38603 43194 73472 84575 86328
4th Prize Rs.200/-
1574 2009 3121 3533 3990 4094 5696
7161 7687 8036
5th Prize Rs.100/-
0878 1124 1670 3184 5227 5597 5785
6785 8555 8842
6th Prize Rs.50/-
0047 1859 3220 4635 6118 7978 8946
0107 1886 3341 4722 6165 8005 9079
0117 1952 3424 4812 6211 8008 9109
0141 1966 3438 4823 6335 8028 9253
0361 2012 3477 5154 6521 8029 9401
0484 2106 3645 5259 6611 8042 9626
0500 2190 3769 5349 6856 8280 9629
0601 2252 3770 5355 6939 8435 9831
0626 2741 3920 5370 7270 8483 9882
0770 2745 3923 5394 7362 8568 9902
0984 2790 4026 5770 7491 8606
1016 2859 4205 5771 7517 8709
1273 2940 4341 5917 7625 8851
1534 2966 4403 5979 7836 8853
1714 3001 4620 6022 7847 8861

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 925371
2nd Prize Rs.7000/- 42528
3rd Prize Rs.3500/-
04592 07561 13405 16885 35277
71348 76139 90480 97842 98561
4th Prize Rs.200/-
0379 1227 2608 3696 5044 5180 7331
8288 8666 8914
5th Prize Rs.100/-
2555 5943 6082 6446 6680 6977 7067
8325 8465 9766
6th Prize Rs.50/-
0132 2569 3344 4890 6467 7532 9001
0246 2622 3379 4926 6496 7551 9081
0288 2632 3408 5004 6582 7588 9226
1177 2730 3522 5296 6606 7767 9316
1207 2811 3587 5346 6615 7877 9564
1544 2866 3632 5350 6662 8151 9690
1715 2870 3676 5488 6705 8155 9789
1745 3014 4027 5554 6805 8177 9823
1820 3042 4212 5565 6819 8197 9824
1881 3094 4246 5649 6983 8672 9992
1921 3106 4359 5656 7014 8690
2174 3205 4495 5704 7266 8787
2249 3247 4704 5748 7372 8815
2342 3313 4751 5764 7377 8861
2510 3315 4809 6281 7400 8969

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 945142
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
17035 32391 35060 42142 50248
64397 65867 68061 71754 90840
4th Prize Rs.200/-
1505 1764 1868 2477 2779 3294 4311
5222 7111 9083
5th Prize Rs.100/-
0425 1423 1469 2537 3832 4986 5239
5570 6202 9051
6th Prize Rs.50/-
0160 1448 3442 5042 5997 7672 9481
0174 1504 3765 5129 6003 7726 9553
0213 1560 3863 5134 6030 7937 9563
0510 1728 3880 5194 6412 8263 9657
0532 2004 4003 5325 6581 8329 9681
0548 2086 4223 5430 6708 8332 9764
0731 2177 4402 5440 6739 8592 9820
0918 2196 4445 5478 6817 8640 9930
1033 2478 4521 5510 6942 8729 9983
1072 2920 4625 5526 6950 8762 9990
1101 3039 4638 5597 7227 8807
1155 3104 4676 5834 7349 8812
1160 3108 4683 5881 7470 8845
1301 3119 4789 5903 7522 8882
1337 3436 4871 5954 7644 9250

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:11/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 449545
2nd Prize Rs.7000/- 73342
3rd Prize Rs.3500/-
16292 16498 38918 49902 51854
62488 73969 84627 84784 95222
4th Prize Rs.200/-
0017 3684 4093 4279 4355 5504 6622
6745 7025 7214
5th Prize Rs.100/-
0192 1243 3140 3397 4798 6362 6710
6722 8293 8611
6th Prize Rs.50/-
0003 1507 2850 3928 5774 7905 9278
0031 1608 3005 3950 5898 7999 9335
0086 1743 3123 3998 6170 8038 9597
0230 1759 3187 4191 6278 8063 9612
0328 1822 3230 4224 6398 8169 9741
0515 1828 3244 4374 6534 8372 9778
0528 1930 3329 4392 6828 8534 9813
0545 1954 3344 4402 7078 8562 9818
0592 2035 3355 4672 7111 8739 9836
0606 2216 3381 4674 7232 8740 9891
0707 2268 3486 4694 7467 8851
0789 2468 3553 4737 7725 8861
0823 2497 3707 5371 7745 8927
1090 2762 3773 5439 7786 9113
1290 2847 3786 5583 7790 9147

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 315432
2nd Prize Rs.7000/- 59156
3rd Prize Rs.3500/-
15138 26657 37764 48661 59576
61664 72377 83164 94469 94882
4th Prize Rs.200/-
2074 2163 2840 3017 3390 3540 4874
6392 8628 9581
5th Prize Rs.100/-
1354 2099 3548 4229 5294 5621 6298
7697 8328 8630
6th Prize Rs.50/-
0188 2244 3247 4731 6599 8378 9494
0190 2294 3276 4855 6697 8389 9587
0244 2330 3513 4997 6721 8550 9665
0245 2376 3541 5021 6762 8596 9681
0289 2429 3545 5108 6975 8613 9775
0336 2509 3663 5256 7079 8660 9798
0510 2589 3673 5328 7321 8677 9811
0535 2757 3835 5544 7579 8682 9875
0637 2866 4217 5636 7583 8751 9932
0872 2892 4330 5817 7586 8996 9984
1213 2980 4343 5870 7649 9160
1356 3008 4355 6053 7681 9175
1517 3022 4429 6346 7758 9188
1772 3120 4625 6406 8087 9229
1817 3240 4657 6586 8353 9231

# 15కు 'ఇ-క్రాపింగ్' పూర్తి

≫ గర్భిణీలకు,బాలింతలకచు మూడు కేజీల పోషక బియ్యం ప్యాకెట్లును ఇంటికే రేషన్ పథకం కింద పంపిణీ చేస్తున్నామన్నారు. రాయలసీమ జిల్లాల్లో రేషన్ పంపిణీలో బియ్యంతో పాటు రాగులు,జొన్నలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే రాగులు, జొన్నలు పంపిణీ చేస్తామన్నారు.వచ్చే తరుణంలో 50లక్షల ధాన్యం సేకరిస్తామన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకు యంత్ర పరిక రాలు, టార్పాలిన్లు, మూడువిడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసా_మన్నారు..రైతులు పండించే పంట లకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కె టింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాల న్నారు..గోదాములకు, శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు,ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదు పాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈకేంద్రాల్లో నాణ్యమైన విత్త నాలు, పురుగుమందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కె టింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరులపై సమగ్ర సమాచారం లభి స్తుందన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబం ధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.

ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సాఆర్ రైతు భరోసా కేంద్రం లోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్,గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వ గానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాల న్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమా చారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియ జేసేలా సదు పాయం కల్పించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.

ఈ ఏడాది ఆర్బీకెల ద్వారా 2023-24లో 10.5 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇవ్వాలని పెట్టుకున్నట్లు తెలిపారు.పొలంబడి కార్యక్రమాల ద్వారా వరి,వేరుశనగలో 15శాతం,పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయని అధికారులు సమావేశంలో వివరించారు. 26 రైతు ఉత్పదాక సంస్థలకు, గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు సర్టిఫికేట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పత్తిలో 16శాతం, మొక్కజొన్నలో 15శాతం, వేరు శనగలో 12శాతం, వరితో 9శాతం దిగుబడులు పెరిగామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండ లానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జాతీయ స్థాయిలో మన వ్యవసాయ రంగ సంస్కరణలకు మంచి గుర్తింపు లభించిందని స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధానాలను అభినందించిం దన్నారు.ఈ అంశాలను సిఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు.వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ రంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436 కోట్లు కేటాయించారు. రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు.రైతుల ఉత్పత్తు లలో స్థానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సిఎం జగన్ అన్నారు. మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాల న్నారు.

ౖంతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకు రావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొం దించాలని సిఎం జగన్ సూచించారు,ఆర్బీకేల పరిధిలో కిసాన్ డ్రోనుల వినియోగానికి గాను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తాడేపల్లిలోని డీఆర్‌ఓజీఓ ఆర్టీపీవో కేంద్రాల్లో 422మందికి కిసాన్‌డ్రోనులపై శిక్షణ ఇచ్చామ న్నారు. మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, కారు మూరి నాగేశ్వరరావు,డాక్టర్ సిదిరి అప్పలరాజు, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ సి.హరికిరణ్, ఉద్యానశాఖ కమీషనర్ శ్రీధర్, విత్త నాభివృద్ధి సంస్థ ఎండి డాక్టర్ శేఖర్‌బాబు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ విజయసునీత ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
త్రయోదశి రా.7.53
పుబ్బ ఉ.11.36, వ.రా.7.34-9.20,
దు.ఉ.9.56-10.43,
2) మ.2.39-3.26
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శత్రువర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. పనులు పూర్తి.

**వృషభం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి.

**మిథునం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం :** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూల పడతాయి. వస్తులాభం.

**కన్య :** రక్త సంబంధీకుల వలన సహాయం లభిస్తుంది. స్థిరాస్తుల వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి.

**తుల :** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు సూచిస్తున్నాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం :** గతంలో మీరిచ్చిన ఋణాలు వసూలు అవుతాయి. నిష్కారణ భయం వేధిస్తుంది.

**ధనుస్సు :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం :** ఆర్థిక పరిస్థితి అనుకూలం. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**కుంభం :** చెల్లించవలసిన డబ్బుకై వత్తిడి అధికమవుతుంది. నూతన విద్యావకాశాలు.

**మీనం :** మధ్యవర్తిగా ఉండి మాట్లాడేదానికన్నా మాట్లాడక పోవటం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రోహిత్ సెన్సేషనల్ సెంచరీ




## టీం ఇండియా వరుసగా రెండోవిజయం

### అఫ్ఘానిస్థాన్‌పై 8వికెట్ల తేడాతో గెలుపు

ఢిల్లీ: వన్డేవరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. బుధవారం ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 15ఓవర్లు మిగిలి ఉండగానే 8వికెట్ల తేడాతో గెలుపొందింది. 273 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారతజట్టు ..35ఓవర్లలోనే 2వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ (84బంతుల్లో 131 రన్స్) అద్భుతమైన సెంచరీ నమోదు చేసి సచిన్‌రికార్డు బ్రేక్ చేశాడు. ఇషాన్ కిషన్ 47బంతుల్లో 47పరుగులు చేసి హాఫ్ సెంచరీ చేరువగా వచ్చిఔట్ అయ్యాడు. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లి (55),శ్రేయస్సు అయ్యర్ (25), కూడా స్కోర్ బోర్డును పరిగెత్తించారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్‌ఖాన్ వికెట్లు తీశాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్గానిస్తాన్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 272 చేసింది. రెహ్మానుల్లా గుర్బాజ్ (21), ఇబ్రహీం జాద్రాన్ (22), రహమత్ షా (16), తక్కువ స్కోర్‌కే పెవిలియన్ చేరినా ..కెప్టెన్ హస్మతుల్లా షాహిదీ (80: 80బంతుల్లో 8ఫోర్లు ,1సిక్స్ ), మిడిల్ అర్డర్ బ్యాటర్ అజ్మతుల్లా ఓమర్జాయ్ (62: 69బంతుల్లో 2ఫోర్లు ,4సిక్స్‌లు )కీలక ఇన్నింగ్స్ ఆడి స్కోరుబోర్డునుపరిగెత్తించారు. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్‌కు 121 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. మహ్మద్ నబీ (19), రషీద్‌ఖాన్ (16), ముజీబుర్ రెహ్మాన్ (10), నవీనుల్ హక్ (9), పరుగుల చేశారు. భారత్ బౌలర్లలో బుమ్రా 4వికెట్లు పడగొట్టగా ..హార్థిక్ పాండ్యా 2, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్‌లలో వికెట్ దక్కించుకున్నారు.

**14న పాకిస్థాన్‌తో మ్యాచ్ ..**

కాగా వరల్డ్‌కప్‌లో తన తొలి మ్యాచ్‌ను అసీస్‌తో ఆడిన భారత్ ఆమ్యాచ్‌లో గెలిచిన సంగతి తెలిసిందే. ఆఫ్గాన్‌తోమ్యాచ్ తర్వాత భారత్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈనెల 14న అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఈరసవత్తర పోరుకు వేదిక కానుంది.





## క్రీడాకుసుమాలు జ్యోతిరేఖ, కోనేరు హంపికి

# ఘనస్వాగతం

**గన్నవరం:** ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించచిన జ్యోతిసురేఖ, స్వదేశానికి చేరుకున్నారు. కోనేరు హంపితో కలిసి బుధవారం గన్నవరం విమానాశ్రయానికి ఆమె చేరుకున్నారు. ఈసందర్భంగా వారికి అభిమానులు వారికి ఘన స్వాగతం పలికారు. చైనాలోని హౌంగ్‌జౌలో జరిగిని ఆసియా క్రీడల్లో అర్చరీలో ఒకేసారి మూడు స్వర్ణాలు సాధించడం గర్వంగా ఉందని జ్యోతిసురేఖ తెలిపారు. చెస్‌లో రజతం సాధించడం ఆనందంగా ఉందని కోనేరు హంపి పేర్కొన్నారు. ఆసియా క్రీడలు రెగ్యూలర్‌గా జరిగేవి కావని ..2006,2010 తర్వాత ఈఏడాదే జరిగాయని వెల్లడించారు.



# బాడ్మింటన్ ప్రోస్ మెంటర్‌గా సైనా నెహ్వాల్




**హైదరాబాద్:** దక్షిణభారత దేశంలో ప్రీమియర్ బాడ్మింటన్ కోచింగ్ అకాడమీ ,బ్యాడ్మింటన్ ప్రోస్ ఇప్పుడు బ్యాడ్మింటన్ లెజెండ్ సైనా నెహ్వాల్‌ను మెంటర్‌గా ఎంచుకున్నట్లు వెల్లడిచింది. ఈమేరరకు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అకాడమీ సిఈఓ థామస్ కప్పర్, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ విజయ్‌లాన్సీతోపాటు అర్జున అవార్డు గ్రహీత ఒలింపియన్ అనూప్ శ్రీధర్‌తో కలిసి ప్రకటించారు.

ఈ సందర్భంగా సైనా నెహ్వాల్ మాట్లాడుతూ నాకు చాలా అందించిన బ్యాడ్మిటన్ క్రీడకు తిరిగి ఇవ్వాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాని బ్యాడ్మింటన్ పట్ల లోతైన అవగాహన ,ఒకే తరహా అభిరుచులు కలిగిన ,అత్యున్నత వృత్తిపరమైన ప్రమాణాలు నిలబెట్టడానికి కట్టుబడిన వ్యక్తులతో పనిచేయాలని కోరుకున్నాని ఆవకావశం తనుకు ఇప్పుడు లభించిందన్నారు. కాగా మెంటర్‌గా సైనా వర్థమాన బ్యాడ్మింటన్ క్రీడాకారుల ప్రతిభను పెంపొందించడానికి, వారి శ్రేష్ఠతవైపు నడిపించడానికి తమ విజ్ఞానం, నైపుణ్యం, అనుభవం అదించనున్నారు. ఈఅకాడమీలు దక్షిణ భారతదేశంలో హైదరాబాద్,బెంగళూరుతోపాటు ముంబై వంటి ప్రముఖ ప్రదేశాల్లో ఉన్నాయి.

# వాణిజ్యం

## స్విస్ బ్యాంకుల నుంచి భారత్‌కు కొత్త లిస్ట్


**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గతంలో స్విస్ బ్యాంకులు పన్ను ఎగవేతదారులకు స్వర్గధామంగా ఉండేవి. పలువురు బడా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు తమ సంపదను అక్కడికి తరలించి పన్నుపోటు నుంచి తప్పించుకునే వారు. అయితే వారి అకౌంట్స్ వివరాలను ఇండియాతో పంచుకోవడానికి స్విట్జర్లాండ్ ప్రభుత్వం అంగీకరించడంతో పరిస్థితి పూర్తిగా మారి పోయింది. తాజాగా కొత్త లిస్ట్ భారత్ చేతికి వచ్చింది. స్విస్ బ్యాంకుల్లో నగదు దాచుకున్న భారతీయుల ఖాతా వివరాల కొత్త లిస్ట్ అందినట్లు కేంద్రం తెలిపింది. అయితే దీనిపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్మన్ నితిన్ గుప్తా స్పందించారు. ఆ వివరాలను ఆదాయపు పన్ను శాఖ విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. ఏవైనా ఎగవేత, నల్లధనంకు సంబంధించిన మూలాలు దొరికితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




'వార్షిక ఆటోమేటిక్ ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజీలో భాగంగా స్విస్ బ్యాంకులోని భారతీయ పౌరుల, సంస్థల బ్యాంకు ఖాతాల సమాచారం అందింది. స్విట్జర్లాండ్ దాదాపు 36 లక్షల ఆర్థిక ఖాతాల వివరాలను 104 దేశాలతో పంచుకుంది' అని నితిన్ గుప్తా తెలిపారు. తొలిసారిగా 2019లో భారత్‌తో ఈ సమాచార మార్పిడి జరిగ్గా ఇది ఐదోసారి. 'నేను రెండేళ్లకు పైగా స్విస్ రాయబారిగా ఉన్నాను. నల్లధనం గురించి దాదాపు ఎటువంటి సమాచారం వినలేదు. స్విట్జర్లాండ్, భారత్ మధ్య బ్యాంకింగ్ సమాచార మార్పిడి గురించి 2018లో ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. తద్వారా నల్లధనం సమస్య పరిష్కరించబడింది' అనిస్విస్‌రాయబారి తెలిపారు.

## ఆరేళ్ల కనిష్టానికి నిరుద్యోగిత రేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్‌లో జులై 2022 -జూన్ 2023 మధ్యకాలంలో 15యేళ్ళు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తుల నిరుద్యోగిత రేటు ఆరేళ్ల కనిష్ట స్థాయిలో 3.2 శాతంగా నమోదయ్యింది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 వార్షిక నివేదిక ఈ విషయాన్ని తెలిపింది. ఎన్ఎస్ఎస్ఒ విడుదల చేసిన ఆరవ సర్వే నివేదిక ఇది. సర్వేకు ముందు 365 రోజుల కాలాన్ని 'నిరుద్యోగ రేటు'కు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని నివేదిక వివరించింది. నివేదికలో ముఖ్యాంశాలు చూస్తే



ఒక్క గ్రామీణ ప్రాంతాన్ని తీసుకుంటే, 2017-18లో 5.3 శాతం ఉన్న నిరుద్యోగితా రేటు 2022-23లో 2.4శాతానికి దిగివచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఈ రేటు 7.7 శాతం నుంచి 5.4 శాతానికి తగ్గింది. పురుషుల విషయంలో ఇదే కాలంలో నిరుద్యోగితా రేటు 6.1 శాతం నుంచి 3.3 శాతానికి దిగివస్తే, మహిళల విషయంలో 5.6 శాతం నుంచి 2.9శాతానికి తగ్గింది.

## పారిశ్రామిక రుణాల్లో మందగమనం

**ముంబై, అక్టోబరు 11:** బ్యాంకులు ఎక్కువగా కార్పొరేట్ రుణాల ద్వారానే అధికంగా లాభాలు సంపాదిస్తుంటాయి. అయితే గత కొంతకాలంగా బ్యాంకు రుణాల సరళి మారుతోంది. కొన్నేళ్ల నుంచి ఇండస్ట్రీయల్ రంగానికి అధికంగా రుణాలు ఇస్తున్న బ్యాంకులు, ప్రసుత్తం వాటి వాటా తగ్గిస్తున్నాయి. అందుకు బదులుగా వ్యక్తిగత రుణాలు ఇవ్వడంతో మొగ్గుచూపుతున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అయితే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ నివేదిక ప్రకారం, బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో దాదాపు 32.1శాతం వ్యక్తిగత రుణాలు, సర్వీస్‌సెక్టార్‌కు 28.4 శాతం, ఇండస్ట్రీ రంగానికి 26.2 శాతం, 13.3 శాతం వ్యవసాయ రంగానికి ఇస్తున్నట్లు వెల్లడించింది. హౌసింగ్, వెహికిల్, క్రెడిట్ కార్డు రుణాలు తగ్గిపోయాయి. గత పదేళ్లలో ఇండస్ట్రీ రంగానికి వచ్చే రుణాలు 46శాతం నుంచి 26శాతం మేర క్షీణించాయి. అదే వ్యక్తిగత రుణాలు మాత్రం 18 శాతం నుంచి 32 శాతానికి పెరిగాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, ఇతర హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల సంఖ్య పెరగడంతో అవి సర్వీస్ రంగంలో ఉన్న కంపెనీలకు ఎక్కువగా రుణాలు కల్పిస్తున్నాయి. ఇండస్ట్రీయల్ రంగానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం తగ్గించడంతో కార్పొరేట్‌కంపెనీలు ఇతరప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నాయి. అయితే కంపెనీలు రుణ సమీకరణతో పాటు సంస్థ ఆర్థికవృద్ధిపై దృష్టిసారిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## వివో మొబైల్స్‌కు ఇడి షాక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అక్రమాస్తులు,మనీలాండరింగ్ వంటి తీవ్ర ఆర్థిక నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభిస్తోంది. ముఖ్యంగా చైనాతో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేపథ్యంలో చైనా దేశానికి సంబంధం ఉన్న ఏ సంస్థనూ వదలడం లేదు. మనీలాండరింగ్ ఆరోపణలపై చైనాకు చెందిన తయారీదారు వివో మొబైల్స్‌పై విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వివో ఇండియాకు చెందిన నలుగురు ఎగ్జిక్యూటివ్స్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. వారిలో ఒక చైనా సిటిజన్ కూడా ఉన్నారు. లావా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు హరి ఓం రాయ్ కూడా ఇడి చర్యల్లో భాగంగా అరెస్టు అయ్యారు. అయితే ఆయన ప్రమేయంపై వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.




గ్రాండ్ ప్రాస్పెక్ట్ ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్స్ (జిపిఐసిపిఎల్) సహా ఇండియాలోని వివో మొబైల్స్‌కు చెందిన 23 అనుబంధ కంపెనీలపై గతేడాది దాడులు నిర్వహించిన అనంతరం ఇప్పుడు అరెస్టులకు ఈడీ అధికారులు తెర తీశారు. జిపిఐసిపిఎల్ మోసం మరియు నేరపూరిత కుట్రకు పాల్పడిందని ఆరోపిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేసిన ఫిర్యాదు మేరకు గతేడాది ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదైంది. అక్రమంగా చైనాకు నిధులు బదిలీ చేయడమే లక్ష్యంగా పలు కంపెనీలను విలీనం చేశారని ఇడి ఆరోపించింది. వివో మొబైల్స్ అమ్మకాల ఆదాయంలో దాదాపు సగం 1.25 లక్షల కోట్లను చైనాకు తరలించి, ఇండియాలో పన్నులు ఎగవేసినట్లు భావిస్తున్నారు.

## అశోక్ లేలాండ్ నుంచి 'ఈకామెట్ స్టార్ 1915' ట్రక్కు


**చెన్నై, అక్టోబరు 11:** ప్రముఖ వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ 'ఇంటర్మీడియేట్ కమర్షియల్ వెహికల్' విభాగంలో మరో కొత్త ట్రక్కును విడుదల చేసింది. 'ఈకామెట్ స్టార్ 1915' పేరిట వస్తున్న ఈ ట్రక్కు 'గ్రాస్ వెహికల్ వెయిట్' 18.49 టన్నులు. ఈ సెగ్మెంట్‌లో అత్యుత్తమ పేలోడ్ సామర్థ్యాన్ని అందించే ట్రక్కు ఇదేనని కంపెనీ తెలిపింది. మొత్తం నాలుగు లోడింగ్ కాన్ఫిగరేషన్లలో ఇది అందుబాటులో ఉంది. సుదూర ప్రయాణాలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ట్రక్కు ధరను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ఈకామెట్ సిరీస్‌లో ఇప్పటికే అశోక్ లేలాండ్ 1615, 1815, 1815ప్లస్ ట్రక్కులను విడుదల చేసింది.



తాజాగా విడుదల చేసిన ఈకామెట్ స్టార్ 1915ను ఇ-కామర్స్, పార్శిల్ డెలివరీ, తాజా ఉత్పత్తుల రవాణా, వాహన విడిభాగాలు, ఎఫ్ఎంసిజి వంటి వస్తువులను సరఫరా చేసేందుకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిసింది. 110కెడబ్ల్యూ హెచ్4 ఇంజిన్‌తో దీన్ని తీసుకొస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి సంజీవ్ కుమార్ తెలిపారు. 350 లీటర్లు, 185 లీటర్ల ట్యాంక్ కెపాసిటీతో ఈ ట్రక్కు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఇంధన సామర్థ్యం, వేగవంతమైన 'టర్న్ ఎరౌండ్ టైమ్', మన్నికైన టైర్లు, నిర్వహణ ఖర్చుల తగ్గింపు విషయంలో ఈ ట్రక్కు పరిశ్రమలోనే అత్యుత్తమైనదన్నారు.

## పిఎల్ఐ స్కీముతో రూ.2,419కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం కింద టెల్కోలు రూ.2,419 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తద్వారా 17,753 మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. ఇది దేశీయ టెలికం పరిశ్రమ చరిత్రలో కీలక మైలురాయిని తెలిపారు. అమెరికాకు చెందిన టెలిట్ సింటెరియోన్ కోసం దేశీయ సంస్థ వివిడిఎన్ 4జి, 5జి కనెక్టివిటీ మాడ్యూల్స్, డేటా కార్డులు తయారు చేయడానికి సంబంధించిన ప్రొడక్షన్ లైన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వివరించారు. సంక్లిష్టమైన మెషిన్లను నిర్వహించడంలో అమ్మాయిలకు కూడా శిక్షణ లభిస్తుండడమనేది మేకిన్ ఇండియా లక్ష్య విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పిఎల్ఐ స్కీమ్ కింద ఎంపికైన కంపెనీల్లో వివిడిఎన్ కూడా ఒకటి. 2022 అక్టోబరులో ఈ పథకం కోసం కేంద్రం 42 కంపెనీలను షార్ట్‌లిస్ట్ చేసింది.



ఆయా సంస్థలు రూ.4,115 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 44 వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. మేకిన్ ఇండియా నినాదాన్ని విమర్శిస్తున్న వారు టెలికం, ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ సాధిస్తున్న సామర్థ్యాల గురించి తెలుసుకునేందుకు వివిడిఎన్ ప్లాంట్లను సందర్శించాలంటూ ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు వైష్ణవ్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. నేడు భారత్‌లో తయారు చేస్తున్న టెలికం పరికరాలు అమెరికా, యూరప్, జపాన్ మొదలైన ప్రాంతాలకు ఎగుమతవుతున్నాయన్నారు. అత్యంత నాణ్యమైనవిగా భారతీయ ఉత్పత్తులు ఆయా దేశాల ఆమోదయోగ్యత పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ విషయంలో భారత్‌లో అదనంగా ఎంత విలువ జతవుతున్నది ప్రశ్నార్థకమేనంటూ రాజన్ కొన్నాళ్ల క్రితం సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో వైష్ణవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఇజ్రాయెల్ యుద్ధ భయాలనే మంగళవారమే వీడిన సూచీలు బుధవారం ఆ ధోరణిని కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 393.69 పాయింట్లు పెరిగి 66,473.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.50 పాయింట్లు పెరిగి 19,811.35 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌యుఎల్, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, టిసిఎస్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 2050 నాటికి భారత్ వృద్ధి 30 లక్షల కోట్ల డాలర్లు !

**ముంబై, అక్టోబరు 11:** దేశంలో మెరుగైన వినియోగం, ఎగుమతుల ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 30 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చైర్మన్, మాజీ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అతాను చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ఈ యేడాది భారత వృద్ధిని దాదాపు 6.3 శాతంగానూ, ద్రవ్యోల్బణం 6 శాతంగా అంచనా వేసిన నేపథ్యంలో నామమాత్రపు జిడిపి 10-12 శాతం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ధోరణిలో వృద్ధి వేగం కొనసాగితే, 2045-50 నాటికి సుమారు రూ.17.50 లక్షల తలసరి ఆదాయంతో భారత్ 30 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారగలదని బుధవారం జరిగిన కెపిఎంజి కార్యక్రమంలో చక్రవర్తి చెప్పారు. ఇటీవలే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సంస్థ ప్రపంచ వృద్ధిని 3 శాతానికి తగ్గించినప్పటికీ, భారత జిడిపిని 0.2 శాతం పెంచి 6.3శాతానికి చేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిణామాలు ఉన్నప్పటికీ దేశీయంగా బలమైన సేవా రంగ కార్యకలాపాలు భారత వృద్ధికి మద్దతిస్తున్నాయని అతాను చక్రవర్తి పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14